సంపుటము–XVI
సమావేశము–IX
నంబరు. 5

వెల : రూ. 12-00
25 మార్చి, 2017
శనివారము
(శక సంవత్సరము,
1938
ఫాల్గుణ- 28)

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక
## OFFICIAL REPORT

విషయ సూచిక


| క్రమ సంఖ్య | విషయం | పేజీ నం. |
|---|---|---|
| 1. | సభ ప్రారంభం (ఉ. గం. 9.00లకు) | 01-01 |
| 2. | వాగ్రూప ప్రశ్నలు-సమాధానాలు | 01-43 |
| 3. | ఆర్థిక పద్దుల ప్రతిపాదనలు (Demands for Grants)<br>a) REVENUE, STAMPS & REGISTRATION<br>b) BC WELFARE AND EMPOWERMENT, HANDLOOMS AND EXCISE<br>c) LABOUR AND EMPLOYMENT<br>d) TRANSPORT, ROADS AND BUILDINGS<br>e) HOME, DISASTER MANAGEMENT | 43-44 |
| 4. | ప్రభుత్వ బిల్లు (ఎనర్జీ యూనివర్సిటీ బిల్లు 2017)ప్రవేశపెట్టుట | 44-45 |
| 5. | జీరో అవర్ (శూన్య గంట) | 45-52 |
| 6. | ప్రభుత్వ బిల్లులు ప్రవేశపెట్టుట | 53-53 |
| 7. | ఆర్థిక పద్దులపై చర్చ (Discussion on Demands) | 54-83 |
| 8. | సభ వాయిదా (మధ్యాహ్నం గం. 3.21 ని.లకు) | 83-83 |

**<u>అనుబంధం :</u>**

| | | |
|---|---|---|
| కోత ప్రతిపాదనలు సభకు సమర్పణ (118 to 142) | | 85-90 |


J. No. 33/17

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | డా. కోడెల శివప్రసాదరావు |
| ఉప సభాపతి | : | శ్రీ మండలి బుద్ధప్రసాద్ |
| కార్యదర్శి(ఇంచార్జ్) | : | శ్రీ కె.సత్యనారాయణ రావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎం. విజయరాజు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి.వి.సుబ్బారెడ్డి<br>శ్రీ కె.రాజకుమార్<br>శ్రీమతి ఆర్.వనితారాణి<br>శ్రీ పి.నరసింహ<br>శ్రీ బి.కమలాకర్<br>శ్రీమతి డా.వై.కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె.వెంకటేశ్వరరావు<br>శ్రీ డి.జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి.ప్రభాకర్‌రావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ శ్రీనివాస్ అల్లాడి |

---

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## శనివారం, 25వ తేది మార్చి 2017

**(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు)**

**MR SPEAKER:** Question Hour, Question No.3108 Minister for Panchayat Raj.

(ఈ సమయాన 'మిర్చి రైతుల సమస్యలపై చర్చించాలి, అన్ని పంటలకు బోనస్ ఇవ్వాలి, ధరల స్థిరీకరణ చేయాలి, నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులను అరికట్టాలి' అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు నినాదాలు చేస్తూ వెల్‌లోకి, పోడియంలోకి వచ్చారు)

**మిస్టర్ స్పీకర్ :** ముందు క్వశ్చర్ అవర్ కానీయండి.

(ఈ సందర్భంలో 'రైతుల సమస్యలను చర్చించాలి సార్' అని పోడియంలోనున్న ప్రతిపక్ష సభ్యులు శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి గారు గట్టిగా అన్నారు)

మీరు ఒప్పుకున్నదే కదా శ్రీకాంత్ రెడ్డి గారూ.. క్వశ్చర్ అవర్ కానిద్దామన్నారు కదా! Let us complete the question hour first. దయచేసి కోఆపరేట్ చేయండి. దీని తరువాత డ్రౌట్ ఉందండి, దానిపై మాట్లాడుదురు. దయచేసి కూర్చోండి. Yes, Minister garu.

**ప్రశ్న నెం.3108 (101)**

**సర్వశ్రీ**

**కదిరి బాబూరావు,**

**దామచర్ల జనార్థన రావు,**

**జి.వి.ఎస్.ఆర్. ఆంజనేయులు - ఎమ్మెల్యేలు.**

గౌరవనీయులైన పంచాయతీరాజ్ మరియు ఎస్.ఆర్.ఇ.జి.ఎస్ శాఖ మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలో జిల్లా వారీ ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ (మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం) యొక్క అమలు పరిస్థితిని వివరించండి.

ఆ) గత మూడు సంవత్సరాలలో చేసిన పనుల సంఖ్యతోపాటు ఖర్చు చేసిన మొత్తం ఎంత?

ఇ) సదరు పథకం క్రింద జీవనోపాధి కల్పించబడిన వ్యక్తుల సంఖ్య ఎంత?

**గౌరవనీయులైన పంచాయతీరాజ్ మరియు ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ శాఖ మంత్రిగారు**

**(శ్రీ సి.హెచ్.అయ్యన్నపాత్రుడు) గారి సమాధానం:**

అ) 2016-17 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్రంలో ఉపాధి కోరే 63,93,689 మందికి వేతన ఉపాధి కల్పించడమయింది. 5,17,294 కుటుంబాల వారు 100 రోజుల వేతన ఉపాధిని పూర్తి చేశారు. 1954.99 లక్షల పని దినాలను కల్పించడమయింది. జిల్లావారీ వివరాలు అనుబంధంగా సభా సమక్షంలో ఉంచడమయింది.

ఆ) గత మూడు సంవత్సరాలలో ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ క్రింద చేసిన పనుల వివరాలు:

| సంవత్సరం | పనుల సంఖ్య | మొత్తం (లక్షలలో) |
|---|---|---|
| 2016-17 | 12,37,392 | 4,98,575.84 |
| 2015-16 | 8,32,111 | 4,40,814.91 |
| 2014-15 | 6,61,573 | 2,96,660.73 |

ఇ) ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ పథకం ఏర్పాటయినప్పటి నుండి 1,15,90,149 మందికి (ఉపాధి కోరేవారికి) జీవనోపాధి కల్పించడమైనది.

**అనుబంధం**

ప్రశ్న నెం.3108 లోని (ఎ) ఖండానికి 2016-17 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఎం.జి.ఎన్.ఆర్. ఇ.జి.ఎస్ అమలు జిల్లా వారీ వివరాలను క్రింది పట్టికలో చూపడమైనది.

| వరుస సంఖ్య | జిల్లా పేరు | కల్పించిన వేతన ఉపాధి | | మొత్తం వ్యయం (రూ. లక్షలలో) | పని దినాలు (లక్షలలో) | 100 పని దినాలు పూర్తిచేసిన కుటుంబాల సంఖ్య |
|---|---|---|---|---|---|---|
| | | కుటుంబాల సంఖ్య | కార్మికుల సంఖ్య | | | |
| 1 | అనంతపురము | 279211 | 489253 | 49362.45 | 177.75 | 66427 |
| 2 | చిత్తూరు | 230148 | 363370 | 34648.45 | 127.31 | 46707 |
| 3 | తూర్పు గోదావరి | 379590 | 566724 | 43774.16 | 160.13 | 22588 |
| 4 | గుంటూరు | 314442 | 504592 | 25519.37 | 83.16 | 6709 |
| 5 | కడప | 210710 | 334611 | 31031.17 | 120.49 | 36795 |
| 6 | కృష్ణ | 223528 | 372549 | 20052.48 | 76.09 | 7702 |
| 7 | కర్నూలు | 299884 | 547918 | 40229.6 | 153.71 | 37448 |
| 8 | ప్రకాశం | 386914 | 649236 | 49099.49 | 190.63 | 48262 |
| 9 | ఎస్.పి.ఎస్. నెల్లూరు | 229073 | 364197 | 30098.65 | 117.01 | 37803 |
| 10 | శ్రీకాకుళం | 356864 | 559755 | 39247.89 | 183.82 | 39879 |
| 11 | విశాఖపట్నం | 323931 | 572754 | 50468.38 | 215.94 | 86567 |
| 12 | విజయనగరం | 357161 | 600226 | 47970.8 | 221.2 | 54770 |
| 13 | పశ్చిమ గోదావరి | 294593 | 468504 | 33269.67 | 127.74 | 25637 |
| 14 | రాష్ట్ర స్థాయిలో | 0 | 0 | 3804.14 | 0 | 0 |
| | మొత్తం | 3886049 | 6393689 | 498576.7 | 1954.99 | 517294 |

(సభ గందరగోళ పరిస్థితిలో మంత్రి గారి సమాధానం సాగింది)

**మిస్టర్ స్పీకర్ :** రోజా సమయం వృధా అవుతోంది. Important Questions ఉన్నాయి. మీరు అనుకున్నది డ్రౌట్‌లో మాట్లాడండి. దయచేసి కూర్చోండి.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

**మిస్టర్ స్పీకర్ :** కదిరి బాబూ రావు గారూ...

(ఈ సమయాన అధికారపక్ష సభ్యులు శ్రీ గొల్లపల్లి సూర్యారావు గారు తాను మాట్లాడడానికి మైక్ ఇవ్వాలని గౌరవ సభాపతి గారిని కోరారు)

**శ్రీ గొల్లపల్లి సూర్యారావు (రాజోలు (ఎస్సీ)):** స్పీకర్ సార్. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం రాష్ట్రంలో ఇవాళ గ్రామీణ ప్రాంతాలలో, NREGS పథకం ద్వారా వచ్చే నిధులతో గ్రామాల్ని ఈరోజు అభ్యున్నతి పథంలో నడిపించుకోవడానికి, దీర్ఘకాలంగా అనేక సంవత్సరాల నుంచి ఉన్నటువంటి అనేక సమస్యల్ని, ముఖ్యంగా రహదారులు, గ్రామాల్లో ఉన్నటువంటి అనేక చిన్న, చిన్న సమస్యలను పరిష్కరించుకోవడానికి ఈ పథకం ఒక గొప్ప కల్పవృక్షంలా పనిచేస్తుంది. ఇది చాలా మంచి పథకం అధ్యక్షా.

('రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవాలి', 'చెరకు, పసుపు, మిర్చి రైతులను ఆదుకోవాలి', 'రైతులు గిట్టుబాటు ధర లేకుండా ఇబ్బంది పడుతున్నారు', 'కందులకు గిట్టుబాటు ధర ఇవ్వాలి', 'కరవు తాండవిస్తుంది, రైతులను ఆదుకోవాలి', 'కరవుపై మీరు ఇనిషియేట్ చేశారు, వాళ్లు జరగనివ్వలేదు', 'అన్ని పంటలు పండించే రైతులను ఆదుకోవాలి', 'ధరలు పెరుగుతున్నాయి, మిర్చి రైతులను ఆదుకోవాలి' అని వెల్ మరియు పోడియంలోనున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు పదే పదే చెబుతూ సభకు అంతరాయం కల్గించసాగారు)

వేలకోట్ల రూపాయల్ని మనం ఒక సంవత్సరానికి వినియోగించుకోవడమే కాకుండా దాని ఫలితాల్ని మనం చూస్తున్నాం. ఇవాళ ఏ గ్రామంలోకి వెళ్ళినా మూడువందల అరవై రోజులు ఏదో ఒక రకమైన అభివృద్ధి కార్యక్రమాలను ఈ నిధుల ద్వారా అమలు చేస్తూ, ప్రజల మన్ననలు పొందుతున్న ప్రభుత్వంగా, మరీముఖ్యంగా ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధుల ద్వారా 'చంద్రన్న బాట' అనే కార్యక్రమం ద్వారా ఈవాళ గ్రామాల్లో రోడ్లు నిర్మించుకున్నాం.

('నిన్న 2½ గంటల సేపు మమ్ములను తిట్టించారు' అని వెల్‌లోనున్న ప్రతిపక్ష సభ్యులు శ్రీమతి విశ్వాసరాయి కళావతి గారు అన్నారు)

గ్రామాల్లో పుంతల రోడ్లు నిర్మించుకున్నాం.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

గ్రామాల్లో నీటి లభ్యత కోసం ఉన్న చిన్న కార్యక్రమాలను అనేకం చేసుకుంటున్నాం. మా తూర్పుగోదావరి జిల్లాలో ఒకేఒక్క సంవత్సరంలో 420 కిలోమీటర్ల రోడ్లు వేసుకున్నాం.

(సభ గందరగోళ పరిస్థితిలో శ్రీ గొల్లపల్లి సూర్యారావు గారి ప్రసంగం సాగింది)

ఇది, బహుశా మా తూర్పుగోదావరి జిల్లా పరిపాలనా వ్యవస్థలో, పరిపాలనా కాలంలో 420 కిలోమీటర్ల రోడ్డును వేసుకున్నటువంటి ఒక గొప్ప కార్యక్రమం చంద్రన్న బాట ద్వారా, ఎన్‌ఆర్‌ఇజిఎస్ నిధుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఆ క్రెడిట్‌ను మేము తెచ్చుకోగలిగాం. ముఖ్యంగా 2016-17 సంవత్సరంలో సుమారు 2 వేల కోట్ల రూపాయలను

ఇవాళ ఈ రాష్ట్ర ప్రభుత్వం వెచ్చించింది. ఇదేవిధంగా ప్రభుత్వం దృష్టికి నేను తీసుకువస్తున్నాను, కొన్ని గ్రామాల్లో అతి పురాతనమైన చెరువులున్నాయి. ప్రతీ సంవత్సరం గ్రామాల్లో ఉన్న ప్రజలు స్వచ్ఛందంగా వేసవి కాలంలో ఆ చెరువులను శుభ్రం చేసుకోవడం, తద్వారా ఆ నీటిని వినియోగించుకునే సాంప్రదాయం ఇంకా ఈవాల్టికీ ఉన్నాయి. నేను మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను, ఇప్పటికే కొన్ని నిధులు ఇస్తున్నారు. ఆ నిధులు సరిపోవడం లేదు. ఇంకా నిధులు తెచ్చి ఆ నిధులను కాస్త పెంచి, ఆ చెరువుల పూడిక తీయడం గానీ, చెరువుల చుట్టూ ఏదైనా రివిట్మెంటులు కట్టడం గానీ, మరలా చెరువు గట్టు మీద walking track లాగా కొన్ని కార్యక్రమాలు చేపట్టి, మరి గ్రామాల్లో అతి దీర్ఘకాలిక సమస్యగా ఉన్న ఈ చెరువులను తిరిగి పునర్నిమించుకోవడం కోసం, అధ్యక్షా, మా కోనసీమ ప్రాంతం డెల్టా ప్రాంతం.

(అంతరాయం కొనసాగింపు)

ఆ ప్రాంతంలో మాకు కొన్ని మీడియం చెరువులకు మాత్రమే ఇస్తామంటున్నారు. డెల్టా ప్రాంతాలు మీడియం ఇరిగేషన్ కిందకు రావు. తమరికి కూడా తెలుసు. అంచేత, ప్రత్యేకంగా ఈ డెల్టా ప్రాంతాల్లో ఉన్న మరమ్మత్తుల కోసం గానీ, చెరువుల చుట్టూ కరకట్టలు కట్టుకోవడం గానీ, లేదా చెరువు గట్టు మీద ఉదయం కాలమునే ఆ గ్రామంలోనున్న మహిళలు గానీ, వృద్ధులు గానీ, యువకులు గానీ మార్నింగ్ వాక్ చేసుకోవడానికి అనువుగా ట్రాకులు నిర్మించుకోవడానికి ఈ నిధుల్ని దానికోసం కూడా ఖర్చు చేసుకునే సౌలభ్యం కల్పించాలని నేను మంత్రిగారి ద్వారా కోరుతున్నాను. అదేవిధంగా link roads ఉన్నాయి. పొలాలకు వెళ్ళే రోడ్లు అలాగే ఉన్నాయి, కొన్నిచోట్ల గ్రామాలు, గ్రామాల్ని కలిపే రోడ్లు అలానే ఉన్నాయి.

(ఈ సందర్భంలో ఓ... ఓ... అని వెల్లోనున్న ప్రతిపక్ష సభ్యులు శ్రీ పోలుబోయిన అనిల్ కుమార్ గారు అరిచారు)

వీటికి కూడా ప్రత్యేకంగా ఈ నిధుల ద్వారా, 'చంద్రన్న బాట' ద్వారా ఈవేళ గ్రామీణ సమస్యలు అనేక సంవత్సరాల నుంచి ఉన్నటువంటి ఈ రోడ్ల నిర్మాణ సమస్యలు ఇవేళ ఏమైతే ఉన్నాయో, ఈ రెండున్నర సంవత్సరాలనుంచే మనం ఇవన్నీ చేపట్టాం. గ్రామాల్లో ఒక పండగ వాతావరణం ఉంది అధ్యక్షా. మూడు వందల అరవై రోజులూ రోడ్లు నిర్మాణంతో ఉన్న గ్రామ ప్రజలు ఎంతో ఆనందాన్ని, సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. నేను చెప్పిన చెరువుల మరమ్మత్తు కోసం గానీ, లింకు రోడ్ల విషయం గానీ, ఇంకా ఇతరత్రా ఏదైనా కూడా, కొన్ని చోట్ల పాఠశాలలున్నాయి, ఆ పాఠశాలల్లో ఉన్నటువంటి ఆ ఖాళీ ప్రదేశాల్లో అవసరమైతే కాస్త మెరకు వేసుకోవడానికి, ఇలాంటి అనేక కార్యక్రమాలున్నాయి. అదేవిధంగా పూర్వకాలం, చాలా సంవత్సరాల క్రితం కొన్ని హౌస్ సైట్స్ ఇచ్చాం.

('రైతుల సమస్యలపై చర్చించాలి' 'రైతు వ్యతిరేక ప్రభుత్వం నశించాలి' అని వెల్‌లో, పోడియంలోనున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు నినాదాలు చేస్తూ, చప్పట్లు కొడుతూ సభకు అంతరాయం కల్గించసాగారు)

ఈ హౌస్ సైట్స్‌ని లెవలింగ్ చేసుకునే అవకాశం కూడా కాస్త వెసులుబాటు కల్పించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**మిస్టర్ స్పీకర్ :** రాజగోపాల్ గారూ..

(ఈ సందర్భంలో 'రైతు వ్యతిరేక ప్రభుత్వం..నశించాలి' అని వెల్‌లో, పోడియంలోనున్న వైఎస్సార్ పార్టీ సభ్యులు పదే పదే గట్టిగా నినాదాలు చేస్తూ, చప్పట్లు కొడుతూ సభకు అంతరాయం చేయసాగారు)

**శ్రీ శ్రీరాం రాజగోపాల్ (జగ్గయ్యపేట) :** ధన్యవాదాలు అధ్యక్షా. ఈరోజు ప్రతిపక్ష సభ్యుల తీరును రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు. బడ్జెట్ సమావేశాలు జరుగుతుంటే, ఏదో మంచి నిర్ణయాలు తీసుకుంటారు, ప్రతిపక్షం మంచి సలహాలు ఇస్తారకుంటే ఇలా చేయడం చాలా దారుణం.

(అంతరాయం కొనసాగింపు)

మహాత్మాగాంధి ఉపాధి హామి కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నిధులలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా అభివృద్ధి చేస్తుంటే ప్రతపక్షం సరైన సలహాలు, సూచనలు ఇవ్వకపోవడం చాలా బాధాకరం. ఉపాధి హామి నిజంగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పనులు..

(మైక్ కట్ చేయబడింది)

**MR.SPEAKER:** The House is adjourned for 10 minutes.

(The House then adjourned at 9.08 a.m.)

**ఉ.9.20**

( The House re-assembled at 9.27 a.m. with the Hon'ble Speaker in the Chair)

MR.SPEAKER:Question No.3108

(సార్, రైతులకు గిట్టుబాటు ధర గురించి... ఎలా ఇస్తారు సార్ అని వైకాపా సభ్యులు శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి అన్నారు)

Srikanth Reddy garu I said, దీని తరువాత 344లో కరవు ఉంది. దాంట్లో మీరు అడగవచ్చు ఇది కూడా. Now the first question continues. Yes, supplementaries, Sri Ram Rajgopal.

**శ్రీ శ్రీరాం రాజగోపాల్:** ధన్యవాదాలు అధ్యక్షా, ఉపాధి హామి నిధులను ఏదైతే రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు మనం పేదరికం నిర్మూలించడానికి కానీ, అదేవిధంగా పంటపొలాల్లో పంట సంజీవిని తవ్వుకోవడానికి కానీ, చంద్రన్న బాట ద్వారా సిమెంటురోడ్డు ఏర్పాటు చేసుకోవడానికి ఇస్తున్నారు. అదేవిధంగా ప్రభుత్వాన్ని కోరేది, అటు కేంద్రప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వం కూడా ఎంతో prestigious గా స్వచ్ఛ భారత్, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ తీసుకున్నాం. ప్రతీ గ్రామంలో పరిశీలిస్తున్నాం. ప్రతీ గ్రామానికి వెళ్లినపుడు దిబ్బలతో స్వాగతం చెబుతాయి. దానికి ముఖ్యకారణం గ్రామ పంచాయితీలో సరిగ్గా నిధులు లేకపోవడం వలన అటు sanitation work కి వాడులేకపోతున్నారు. మేము మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరేది ఉపాధి హామి పనులని స్వచ్ఛ భారత్‌కి అంటే గ్రామ పంచాయితీలో ఉన్నటువంటి sanitation work కి అనుసంధానం చేస్తే, మనం అనుకున్నటువంటి పేదలకు ఉపాధి దొరుకుతుంది. గ్రామ పంచాయితీలు sanitation చెయ్యవచ్చు, ఆరోగ్యం కాపాడుకోవచ్చు. ఏదైతే కేంద్రప్రభుత్వం తీసుకున్న స్వచ్ఛ భారత్, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధించవచ్చు కాబట్టి ఈ విధంగా ఉపాధి హామి నిధులను sanitation కి అనుసంధానం చెయ్యాలని చెప్పి మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**మిస్టర్ స్పీకర్:** కదిరి బాబురావు గారు.

**శ్రీ కదిరి బాబురావు (కనిగిరి) :** అధ్యక్షా, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం అనేది ఆంధ్రప్రదేశ్ పాలిట ఒక వరంగా మారింది. ఎందుకంటే ఈ పథకం కింద కేంద్రం ఇస్తున్న నిధుల్ని చంద్రబాబునాయుడిగారి ప్రభుత్వం పూర్తి స్థాయిలో వినియోగం చేసుకుంటోంది.

**9.30AM**

వేల కోట్ల రూపాయల నిధులతో రాష్ట్రంలో వివిధ అభివృద్ధి పథకాలు చేపట్టడంతోపాటు అటు పనులు లేక అల్లాడుతున్న పేదలకు జీవనోపాధిగా మారిందంటే ఒకే పథకంలో విస్తృత ప్రయోజనాలు సాధించుకోవడం అన్న మాట. అలాగే ఇతర రాష్ట్రాల మాదిరిగా కాకుండా, కొన్ని పథకాలు ఉపాధి హామీలో నూతనించడం ద్వారా నిధులను సంపూర్ణంగా ఈ చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం వినియోగించుకుంటుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పంటసంజీవని గానీ అదేవిధంగా నీరు–చెట్టు గానీ, ఫాం పాండ్స్ గానీ, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ గానీ అదేవిధంగా చంద్రన్న బాట అనేటటువంటి పథకాలన్ని ఉపాధిహామీతో అనుసంధానించి ఇతర రాష్ట్రాలకు ఈ పథకం ద్వారా చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం ఆదర్శంగా నిలుస్తుంది. Already జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గత ఏడాది నాలుగు వేల కోట్ల రూపాయలకు పైగా నిధులు వచ్చాయి. రాష్ట్రప్రభుత్వం ఈ నిధుల్ని 100శాతం సద్వినియోగం చేసుకోవడమే గాకుండా ఈసంవత్సరం కూడా ఇంకా పెద్ద మొత్తంలో నిధులు వస్తాయని అంచనా వెస్తున్నారు.

**మిస్టర్ స్పీకర్:** ఓకే.

**శ్రీ కదిరి బాబురావు:** అధ్యక్షా, ఈ నిధులతో చేపట్టబోయే కార్యక్రమాలు ప్రణాళికలు already కూడా రూపొందిస్తున్నారు. పంట సంజీవని పేరుతో 6లక్షల 5వేల కుంటల నిర్మాణాలను చేపట్టాలని నిర్ణయించారు.

అదేవిధంగా ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 13జిల్లాలో ఉన్న 13వేల పంచాయతీల్లో ఈ పథకం కింద 4వేల 119కిలోమీటర్లకు పైబడి రోడ్లు కూడా నిర్మించడం జరిగింది . గత ఏడాది ...

**మిస్టర్ స్పీకర్ :** మీరు క్వశ్చన్ వేయండి.

**శ్రీ కదిరి బాబురావు:** అధ్యక్షా,ఈ ఉపాధి హామీ పథకం కింద ఇటువంటి కార్యక్రమాలే కాకుండా ఏవైనా కొత్త కార్యక్రమాలు గానీ కొత్త పథకాలు గానీ అమలు చేసే పరిస్థితి ఏమైనా ఉందా అని మీ ద్వారా మంత్రిగారిని నేను అడుగుతున్నాను. అదేవిధంగా గత మూడు సంవత్సరాల్లో చేపట్టిన పనుల సంఖ్య ఎంతనేది కూడా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

**మిస్టర్ స్పీకర్ :** ఓకే.. right ..

**శ్రీ కదిరి బాబురావు:** అధ్యక్షా, దీనికి ఇప్పుడు ఖర్చు చేసిన నిధులు కాకుండా ఇంకా ఏమైనా డబ్బులు వచ్చే పరిస్థితి ఉందా అని మీ ద్వారా అడుగుతున్నాను.

**మిస్టర్ స్పీకర్:** విశ్వేశ్వరరెడ్డిగారు.

**శ్రీ వై.విశ్వేశ్వరరెడ్డి (ఉరవకొండ):** అధ్యక్షా, స్వతంత్ర్య భారతదేశ చరిత్రలోనే ఒక విప్లవాత్మకమైనటువంటి చట్టం ఇది. దీనివల్ల కోట్లాదిమంది కూలీల కడుపు నిండింది. వాళ్ల కళ్లల్లో ఆనందం చూశాం. ఈ రాష్ట్రంలో కూడా మన్మోహన్‌సింగ్ గారు, రాజశేఖరరెడ్డిగారి ఆధ్వర్యంలో మా జిల్లాలోనే ప్రారంభించారు. ఈరోజు ఆ జిల్లానుంచే లక్షల మంది వలసలు పోతున్నారు. నిన్నటి రోజు చాలా పెద్ద ధర్నా జరిగింది. అనంతపురంకిసంబంధించి రైతులు వచ్చి ఇక్కడ ధర్నా చేశారు సర్. కూలీలతోపాటు మొత్తం జర్నలిస్టులంతా కేరళకు వెళ్లి పరిశీలించారు. కేరళలో కూడా ఆ ప్రభుత్వం వలసలు వచ్చినటువంటి వాళ్లకి గుర్తింపు కార్డులు ఇస్తామని, వసతి కల్పిస్తామని చెప్పి, అదేవిధంగా వాళ్లందరికీ కూడా నెలకు 25 కేజీల బియ్యం, 7 కేజీల గోధుమలు ఇస్తామని చెప్పి కూడా ప్రకటించింది. కానీ మన రాష్ట్రంలో మాత్రం మెరుగైన జీవితం కోసం వలసలు పోతున్నారని చెబుతున్నారు. ఒక్క అనంతపురం జిల్లాలోనే మూడు లక్షలకు పైగా వలసలు పోయారు. ఇది గొప్ప చట్టం అయితే దీనిని ఈరోజు ఒక పనికి ఆహార పథకంగా మార్చేశారు. పనుల ఎంపిక విషయంలో కూడా ఈరోజు నిబంధన.. సర్ సర్ ఒక చిన్న విషయం. పనుల ఎంపిక విషయంలో కూడా నిబంధనలు పాటించడం లేదు. గ్రామసభలు, అదేవిధంగా గ్రామంలో కూలికి వెళ్లేవాళ్లు, వాళ్లంతా నిర్ణయించాల్సిన పనులను ఏకపక్షంగా నిర్ణయిస్తున్నారు. కూలీలకు ఆ పనులు చేయడం చేతకావడం లేదు.(బెల్) లక్షల మంది వలసలు పోతున్నారు.

ఇది ఒక్క విషయమే సర్. ఈరోజు కలెక్టరుగారు చెప్పారని చెప్పి మెరుగైన పనులకోసం.. సర్, నేను ఒక్కటే ప్రభుత్వాన్ని అడుగదలచుకున్నాను. వీళ్లందర్నీ కేరళ ప్రభుత్వం గుర్తిస్తే మన ప్రభుత్వానికి అవమానంగా లేదా సర్? సర్, ఇంకొక ప్రశ్న. నిజంగా మేము అంటున్నాం. మురికి కాలువలు ఊడ్చేవాళ్లు, బస్టాండులో పడుకున్నటివంటి

వాళ్లు నివాసం చేసుకున్నటివంటి వాళ్లు, అదేవిధంగా ఎక్కడబడితే అక్కడ దారుణమైన జీవితాన్ని అనుభవిస్తున్నారని చెప్పి పత్రికలన్నీ రాశాయి సర్. మొత్తం మీడియా అంతా వెళ్లింది. అత్యంత అవమానకరమైనది. ఇది చాలా దుర్భరమైనటివంటిది. దీనిపైన ప్రభుత్వం మెరుగైన జీవితం కోసమని చెప్పడం సరైంది కాదు. కలెక్టరుగారు నివేదిక ఇచ్చారని చెబుతున్నారు.

**మిస్టర్ స్పీకర్ః** మినిష్టరు గారు.

**శ్రీ వై.విశ్వేశ్వరరెడ్డిః** అధ్యక్షా, చివరిగా ఒక్క నిమిషం సర్. నేను అనేదేమంటే, కలెక్టరుగారిని ఎట్లా పంపుతారు? మేము లక్ష రూపాయలు జీతం ఎక్కువ ఇస్తాం సర్, ఆయన మురికి కాలువలను ఊడుస్తారా సర్ లేకపోతే ఆయన బస్టాండులో పడుకుంటారా సర్, గవర్నమెంట్‌కు సంబంధించిన మంత్రులు, వీళ్లంతా ఇట్లా మాట్లాడొచ్చనా సర్? ఇది అవమానకరమైనది కాదు సర్ అమానుషమైనది.

**మిస్టర్ స్పీకర్ః** మినిష్టరు గారు.

**శ్రీ సిహెచ్ అయ్యన్నపాత్రుడు (నర్సీపట్నం) ః** అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు సూర్యారావుగారు, రాజ్‌గోపాల్‌గారు, శ్రీరామ తాతయ్యగారు, కదిరి బాబురావుగారు అలాగే విశ్వేశ్వరరెడ్డిగారు కొన్ని సూచనలు చేయడం జరిగింది. ఈ మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2006 అనంతపురం జిల్లాలో ప్రారంభించడం జరిగింది. ఇది చాలా మంచి స్కీమ్ మీకు కూడా తెలుసు. మనం చాలా సార్లు చర్చించాం. దీని ద్వారా కూలీలకు ఉపాధి కల్పిస్తూ అదేమాదిరిగా గ్రామీణ ప్రాంతాల్లో ఆస్తులు క్రియేట్ చేయాలన్నదే మన ముఖ్యమంత్రిగారి ఆలోచన. ఇప్పుడు కూడా ప్రతీరోజు ఈ వేసవికాలంలో పనిదినాలు 13లక్షల మంది ఈ పథకం ద్వారా ఉపాధి లభిస్తోంది. వీరికి కూడా ఇంతకుముందు లాగా పేమెంట్‌లో అవకతవకలు జరగకుండా డైరెక్టుగా ఆన్‌లైన్‌లోనే వారి అకౌంట్‌కు వెళ్లేటట్టు సెంట్రల్ గవర్నమెంట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఆవిధంగా ఎక్కడా కూడా అవకతవకలు లేకుండా చేస్తున్నాం.

గత ప్రభుత్వాల్లో పని ప్రారంభించారు. గతప్రభుత్వాలు ఏమి చేశారంటే ఈ మట్టి అక్కడ ఆ మట్టి ఇక్కడ వేసి ఈకార్యక్రమాన్ని పూర్తి చేశారు. అయితే మా ఆలోచన ఏమిటంటే, కూలీపనితోపాటు, ఆస్తులు క్రియేట్ చేయాలి. ఆస్తులంటే గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేయలనే ఆలోచనతోటి మేము ముందుకి వెళుతున్నాం. భారతదేశంలో 29రాష్ట్రాలుంటే అన్ని రాష్ట్రాలకంటే మెరుగైన కార్యక్రమాలు చేస్తున్న రాష్ట్రం ఆంధ్రరాష్ట్రమని మేము చెప్పినది కాదు (అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు) ప్రధాన మంత్రిగారు చెప్పిన మాట.

గత సంవత్సరం మన రాష్ట్రానికి కూడా పంచాయతీరాజ్ విషయంలోగానీ, గ్రామీణ ప్రాంతాల విషయంలోగానీ మన రాష్ట్రానికి ప్రధానమంత్రి చేతుల మీద నుంచి తీసుకున్న అవార్డును గుర్తుకు చేస్తున్నాను. అదేవిధంగా చూస్తే, మూడు లక్షల ఫాం పాండ్స్ టార్గెట్‌లో రాష్ట్రం చేసినది ఏమంటే మన ఆంధ్రరాష్ట్రం అధ్యక్షా, దీనికి ఎంతో

ఉపయోగపడుతున్నది ఫాం పాండ్స్. ఒకేసంవత్సరంలో మూడు లక్షల ఫాం పాండ్స్ చేశాం. ఈఫాం పాండ్స్ వలన ఉపయోగాలు కూడా గౌరవ సభ్యులకు తెలుసు. అనంతపురం జిల్లాలోనే ఎక్కువ తీశారు. ఈ ఫాం పాండ్స్ వలన భూగర్భ జలాలు పెంచుకునే అవకాశాలు కూడా మనకు ఉంటాయి కాబట్టి ఇది మంచి స్కీమ్. ఈ స్కీమ్‌ను మనం అమలు చేయవలసిన అవసరం ఉంది.

అదేవిధంగా రెండు లక్షల మరుగుదొడ్లను మన రాష్ట్రంలో నిర్మాణం చేశాం. మీకు కూడా ఆ విషయం తెలుసు. ఇది జాతీయస్థాయిలోనే మనరాష్ట్రం ప్రథమ స్థానంలో ఉంది. ఒకే సంవత్సరంలో రెండు లక్షల టాయిలెట్స్ ఉపాధి హామీ పథకం కింద నిర్మాణం చేయడం జరిగింది. జాతీయ స్థాయిలో చూస్తే భారతదేశం అన్ని రాష్ట్రాలు కంటే మన రాష్ట్రం ప్రథమస్థానం రావడం జరిగిందని మనవి చేస్తున్నాను.

అదేవిధంగా వర్మి కంపోస్ట్. ఈగ్రామాల్లో ఉన్న చెత్తనంతా కూడా కంపోస్ట్‌ల ద్వారా వర్మికంపోస్ట్ తయారు చేసి రైతులకు ఎరువు తయారు చేయాలనే ఉద్దేశంతో ఇప్పటికి ఆ కార్యక్రమం తీసుకోవడం జరిగింది. ఇది కూడా భారతదేశంలో మన రాష్ట్రం నెం.1 స్థానంలో ఉందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా 7వేల కిలీమిటర్లు రోడ్డు తీసుకొని మనటార్గెట్ అయితే భారతదేశంలో, కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి ఇచ్చిన టార్గెట్ 7వందల కిలోమిటర్ల రొడ్డులో రెవిన్యూ ప్లాంటేషన్ వేయాలని ఒక టార్గెట్ ఇచ్చారు.వాళ్లు 7వందల కిలోమిటర్ల టార్గెట్ ఇస్తే, గత సంవత్సరం మన రాష్ట్రంలో 7130కిలోమిటర్లు మనం రెవిన్యూ ప్లాంటేషన్ వేసిన సగటు కూడా గౌరవ సభ్యులు గమనించవలసిన అవసరం ఉందని చెబుతున్నాను.

అదేవిధంగా, కేంద్రప్రభుత్వం 92శాతం కూలీలకు సకాలంలో చెల్లింపులు జరగడం ద్వారా జాతీయ స్థాయిలో మనం ప్రథమస్థానంలో ఉన్నాం. 91శాతం నిధులు డైరెక్టుగా మనం ఇన్‌టైమ్‌లో ఇచ్చామని చెప్పి, వాళ్లు క్యాలిక్యులేట్ చేస్తే భారతదేశంలో ప్రథమస్థానంలో ఉన్న రాష్ట్రం ఆంధ్రరాష్ట్రమని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

జాతీయ స్థాయిలో మెటిరియల్ కంపోనెంట్ వినియోగించడంలో మన రాష్ట్రం ప్రథమస్థానంలో ఉందనే విషయాన్ని తమరి ద్వారా మనవిచేస్తున్నాను. అదేవిధంగా 16లక్షలు 49వేల 765పనులను జియో ట్యాగింగ్ చేస్తున్నాం. జియో ట్యాగింగ్ ఏ రాష్ట్రంలో కూడా జరగడం లేదు. ప్రతీ పనిని కూడా జియో ట్యాగింగ్ చేస్తున్నాం. దాంట్లో కూడా జాతీయ స్థాయిలో మన రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉన్నదని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

దేశంలో ఎక్కడా లేని విధంగా గత మూడు సంవత్సరాలలో 10,000కిలోమిటర్ల సిసిరొడ్డు వేశాం. గత సంవత్సరం 4600కిలోమిటర్లు గ్రామీణ ప్రాంతాల్లో... (బెల్) గ్రామాల్లో ఆరోజు చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆరోజు జన్మభూమి కార్యక్రమాల్లో సిమెంట్ రోడ్లు వేశాం.

**09.40 a.m.**

**శ్రీ సి.హెచ్.అయ్యన్నపాత్రుడు (నర్సీపట్నం):** మీకు తెలుసు. ఆరోజున చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జన్మభూమి కార్యక్రమం క్రింద గ్రామాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణం జరిగింది. ఆ

తరువాత పది సంవత్సరాల పాటు రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ హయాంలో మళ్లీ సిమెంట్ రోడ్ల నిర్మాణం ఎక్కడ జరగలేదు. ఎక్కడ కూడా సిమెంట్ రోడ్ల నిర్మాణం జరిగిన దాఖలాలను మనం చూడలేదు. మళ్లీ ఇప్పుడు కొత్తగా ఉపాధి హామీ పథకంలో 14th Finance Commission లో ఉపాధి హామీ పథకం నందలి మెటీరియల్ కాంపొనెంట్ కలిపి ఇవాళ మళ్లీ గ్రామాల్లో సి.సి.రోడ్ల నిర్మాణం జరుగుతోంది. ఆ విషయం మీ అందరికి తెలుసు. మీ మీ నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో సి.సి.రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. గత సంవత్సరం 4,600 కిలోమీటర్ల దూరం సిమెంట్ రోడ్ల నిర్మాణం గ్రామాల్లో జరిగింది. ఈ సంవత్సరంలో 5,000 కిలోమీటర్ల మేరకు సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని గౌరవ ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకుని సత్వరమే పనులు జరిగేలా ఆదేశాలను శాఖ ద్వారా సంబంధిత అధికారులకు ఇవ్వడం జరిగింది. ఈరోజున 5,150 కిలోమీటర్లు మేరకు రాష్ట్రంలోని పదమూడు జిల్లాల్లోని గ్రామాల్లో సి.సి.రోడ్ల నిర్మాణం జరిగిందనే విషయాన్ని కూడా ఈ సందర్భంగా సభ ద్వారా మీ అందరికి మనవి చేస్తున్నాను.

(ఆ సమయంలో ట్రెజరీ బెంచ్ వైపు సభ్యులు సభలో బల్లలు చరిచారు)

ఇవాళ ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి కేంద్రం ఇచ్చిన నిధుల్లో ఎక్కువ శాతం నిధుల్ని ఖర్చు చేసిన రాష్ట్రాల్లో దేశంలోనే మన రాష్ట్రం నాల్గవ స్థానంలో ఉంది. మనకంటే ముందు ఉన్న రాష్ట్రాల్లో పశ్చిమ బెంగాల్, తమిళనాడు మరియు రాజస్థాన్ రాష్ట్రాలు. ఈ రాష్ట్రాలు చాలా పెద్ద రాష్ట్రాలు. మన రాష్ట్రం కేవలం పదమూడు జిల్లాలతో ఏర్పడిన రాష్ట్రం. కాబట్టి చాలా చిన్న రాష్ట్రం. ఆ రాష్ట్రాలతో పోల్చుకుంటే మన రాష్ట్రం కూడా ప్రథమ రాష్ట్రంలోనే ఉన్నట్టుగా భావించాల్సిన అవసరముందనే విషయాన్ని గౌరవ సభ్యులకు మీ ద్వారా తెలియజేస్తున్నాను.

ఈ ఆర్థిక సంవత్సరంలో జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద మహిళలకు పని దినాలను ఎక్కువగా కల్పించిన రాష్ట్రాల్లో దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రం నాల్గవ రాష్ట్రంగా ఉంది. ప్రథమ మూడు స్థానాల్లో ఇతర రాష్ట్రాలు ఉన్నాయి. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారానే మన రాష్ట్రంలో జరుగుతున్న కార్యక్రమాలను విజయవంతం చేయడం వల్లే మన రాష్ట్రం ఆ స్థాయికి చేరిందనే విషయాన్ని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, గౌరవ సభ్యులు కొందరు మాట్లాడుతున్నారు. ఉపాధి హామీ పథకం క్రింద ఉన్న డబ్బులు తీసుకువెళ్లి, కూలీలకు చెల్లించవల్సిన డబ్బులు తీసుకువెళ్లి ఇతర కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తోందనే విధంగా కొందరు సభ్యులు మాట్లాడుతున్నారు. కానీ, అది వాస్తవం కాదు. ఆ విషయాన్ని ముందుగా గౌరవ సభ్యులు తెలుసుకోవాలి. అవగాహన లేకుండా కొంత మంది సభ్యులు మాట్లాడుతున్నారు. ముందు సబ్జెక్ట్ గురించి తెలుసుకోవల్సినటువంటి అవసరముంది. ఇవాళ ఒకవైపు రోజుకు రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద 13 లక్షల మందికి రోజు కూలీ సొమ్ము ఇస్తూనే మరో వైపున మెటీరియల్ కాంపొనెంట్‌కు ప్రభుత్వం నిధులను ఖర్చు చేయడం జరుగుతోంది. మెటీరియల్ కాంపొనెంట్‌ను కూడా 14th Finance Commission నిధులతో conversation చేస్తున్నాం. అదే కాకుండా ఎం.పి. గ్రాంట్స్‌ను కూడా conversation చేస్తున్నాం. మరో విధంగా బ్యాక్‌వర్డ్ జిల్లా

ఫండ్స్ నుంచి కొంత భాగం conversation చేస్తున్నాం. అలాగే ఎవరైనా డోనర్స్ ముందుకు వచ్చి 50% ఫండ్స్ మేమిస్తామంటే, ఆ మొత్తాన్ని ఉపాధి హామీ పథకం క్రిందకు లింకప్ చేసి అవసరమైన చోట్ల గ్రామాల్లో రోడ్లు వేసే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందనే విషయాన్ని తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, మీకు తెలుసు. ఉపాధి హామీ పథకం క్రింద గ్రామాల్లో ఫార్మ్ పాండ్స్ (పంట కుంటలు) త్రవ్వే కార్యక్రమాన్ని మరియు వ్యక్తిగత మరుగుదొడ్లు, వర్మి కంపోస్ట్ మరియు సిమెంట్ రోడ్ల నిర్మాణానికి ఎక్కువగా ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోంది. ఈ మాసాంతానికి అంటే మార్చి 2017 చివరినాటికి గ్రామాల్లో 80% వరకు సిమెంట్ రోడ్ల నిర్మాణాన్ని పూర్తిచేయాలని ప్రభుత్వం భావిస్తోంది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో మిగతా 20% సిమెంట్ రోడ్ల నిర్మాణాన్ని పూర్తిచేసి మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో కూడా సిమెంట్ రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ఉంది.

(ఆ సమయంలో ట్రెజరీ బెంచ్ వైపు సభ్యులు సభలో బల్లలు చరిచారు)

అంతేగాకుండా కొత్తగా ఈ ఆర్థిక సంవత్సరానికి గ్రామాల్లో కొత్తగా 5,000 కిలోమీటర్ల మేరకు సిమెంట్ రోడ్లను వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాబోయే ఆర్థిక సంవత్సరంలో ఒక టార్గెట్‌ను ప్రభ్వుం పెట్టుకుంది.

అధ్యక్షా, ఒక వైపున గ్రామాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణం జరుగుతోంది కానీ, మరోవైపున గ్రామాల్లో డ్రైనేజ్ సిస్టమ్‌ను కూడా బాగుచేయవల్సిన అవసరముంది. ఈ సంవత్సరంలో సివరేజ్ డ్రైనేజ్ సిస్టమ్‌ను కూడా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఓపెన్ డ్రైనేజ్ సిస్టమ్ కాకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టమ్‌కు ప్రయారిటీ ఇవ్వాలని ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే పశ్చిమ గోదావరి జిల్లాలో ఆ స్కీమ్‌ను మొదలు పెట్టాం. ఆ స్కీమ్ సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. గౌరవ సభ్యులు ఎవరైనా ముందుకు వస్తే గ్రామాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టమ్‌ను ప్రభుత్వం ప్రోత్సహించడం కోసమే ఆ స్కీమ్‌ను ప్రభుత్వం అమలుచేస్తోంది. ఉదాహరణకు ఎవరైనా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టమ్ ఏర్పాటు కొరకు ముందుకు వచ్చినట్లైతే అందు నిమిత్తం రూ.1.00 లక్ష ఖర్చు అయితే, అందులో 70% సొమ్మును ఉపాధి హామీ పథకం నుంచి మిగతా 30% సొమ్ము 14th Finance Commission నుంచి నిధులను సేకరించి ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుంది. ప్రభుత్వం ఆ స్కీమ్‌ను ప్రోత్సహించడం కోసమే ఏర్పాటై ఉంది. ఆ స్కీమ్‌ను అందరూ సద్వినియోగం చేసుకున్నట్లైతే గ్రామాలు అందంగా ఉండటమే గాకుండా శుభ్రంగా కనిపిస్తాయి. అదే విధంగా గ్రామాల్లో ఏ జబ్బులు ప్రభలకుండా ఉంటాయి. కాబట్టి ఈ అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టమ్‌ను గౌరవ సభ్యులందరూ ప్రోత్సహించవల్సిన అవసరముందనే విషయాన్ని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

**మిస్టర్ స్పీకర్**: ఓ.కె. జగన్మోహన్ రెడ్డి గారు..........

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల)**: అధ్యక్షా..........

**శ్రీ సి.హెచ్. అయ్యన్నపాత్రుడు**: అధ్యక్షా, మరి కొంత సమయం ఇవ్వండి. చాలా మంచి సబ్జెక్ట్ ఇది. అందరికి కూడా పనికి వచ్చే అంశం. దయచేసి మరో రెండు నిమిషాలు టైమ్ ఇవ్వండి.

**MR. SPEAKER:** O.K. This is Question Hour. Please......... దయచేసి కూర్చోండి జగన్మోహన్ రెడ్డి గారు......... Minister garu, please conclude......

**శ్రీ సి.హెచ్. అయ్యన్న పాత్రుడు**: అధ్యక్షా, రాష్ట్రంలో అన్ని అంగన్‌వాడీ భవనాల నిర్మాణం అసంపూర్తిగా నిర్మాణ దశలో నిలిచిపోయాయి. సత్వరమే వాటి నిర్మాణాన్ని పూర్తిచేయడం కోసం ఒక్కొ భవనానికి రూ. 5.00 లక్షలు ఇచ్చి జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు జరుగుతున్నాయి. అదే విధంగా పంట కుంటల నిర్మాణం గానీ, పంచాయతీ భవన నిర్మాణాన్ని కూడా పథకం క్రిందకు తీసుకువచ్చి నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతోంది. ఉదాహరణకు ఎమ్మార్వోకు సొంత భవనం ఉంది, ఆర్డీవోకు సొంత కార్యాలయ భవనం ఉండటమే గాకుండా మిగతా ప్రభుత్వ కార్యాలయాలకు సొంతంగా భవనాలున్నాయి. కానీ, పంచాయతీ ప్రెసిడెంట్‌కు మాత్రం సొంతంగా ఆఫీస్ భవనం లేదు. అంటే పంచాయతీ బిల్డింగ్ నిర్మాణం కూడా జరగాలి. అక్కడి నుంచే పరిపాలన జరగాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పంచాయతీ బిల్డింగ్ నిర్మాణానికి కూడా రూ. 15.00 లక్షలు ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. 14th Finance Commission నిధుల నుంచి రూ.1.50 లక్షలు, ఉపాధి హామీ పథకం నిధుల నుంచి రూ.13.50 లక్షలిచ్చి పంచాయతీ బిల్డింగ్ నిర్మాణానికి నిధులను వెచ్చించాలని ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంది. వచ్చే సంవత్సరంలో కూడా సుమారు 2500 పంచాయతీ బిల్డింగ్స్ నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ పథకాన్ని కూడా ప్రభుత్వం టేకప్ చేసింది. గ్రామాభివృద్ధిలో శ్మశానవాటికలు కూడా ఒక భాగమే. గ్రామాల్లో శ్మశానాల ఏర్పాటు గురించి గత ప్రభుత్వాలు పట్టించుకోలేదు. చివరి దశలో మనకందరికి కావల్సింది అదే. శ్మశానాలను కూడా బాగు చేయడం కోసం ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంది. ప్రతి శ్మశానవాటికను బాగుచేయడం కోసం ప్రభుత్వం రూ. 10.00 లక్షల ప్రభుత్వ నిధులను వెచ్చిస్తోంది. ఇప్పటికే గౌరవ సభాపతి గారి నియోజకవర్గంలో 150 శ్మశానవాటికలను బాగుచేయడం కోసం కొత్తగా ఏర్పాటు చేయడం కోసం ప్రభుత్వం నుంచి మంజూరును తీసుకోవడం జరిగింది. విశాఖపట్టణం జిల్లాలోని 150 శ్మశానాలను బాగుచేయడానికి ప్రభుత్వం మంజూరు ఇచ్చింది. ఇంకా ఎవరైనా ఎమ్మెల్యేలు గానీ, సర్పంచ్‌లు గానీ వారి ప్రాంతాల్లో శ్మశానాలను బాగుచేసుకోవడానికి నిధులు కావాలని ముందుకువస్తే ప్రభుత్వం ఒక్కొ శ్మశానవాటికకు రూ.10.00 లక్షల రూపాయలు కేటాయించడం జరుగుతోందనే విషయాన్ని గౌరవ సభ్యులకు మీద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఇన్ని కార్యక్రమాలను ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తుంటే, ప్రతిపక్షం తీరు అందుకు విరుద్ధంగా ఉంది. సెంట్రల్ గవర్నమెంట్ తరపున ఒక టీమ్ రాష్ట్రంలో పర్యటించి జాతీయ ఉపాధి పథకం క్రింద రాష్ట్రంలో చాలా కార్యక్రమాలను చక్కగా నిర్వహిస్తున్నారని ఒకవైపున ప్రభుత్వానికి కితాబు ఇస్తుంటే, మరో వైపున నీతి అయోగ్ చైర్మన్ గారు కూడా రాష్ట్రానికి వచ్చి కార్యక్రమాలను స్వయంగా చూసి బ్రహ్మాండంగా నిర్వహిస్తున్న తీరును

మెచ్చుకుంటుంటే, ప్రతిపక్షం మాత్రం అందుకు విరుద్ధంగా నడుస్తోంది. ఎలాగు ప్రతిపక్షనాయకుడికి ఆలోచన లేదు.

(ఆ సందర్భంలో ట్రెజరీ బెంచ్ వైపు సభ్యుల నుంచి సభలో "షేమ్" అనే మాట వినిపించింది)

కానీ, వాళ్ల సభ్యులకు కూడా ఆలోచన లేదు. (ఆ సమయంలో గౌరవ మంత్రి గారు తన చేతిలో ఉన్న కాగితాన్ని సభా స్థానం వైపుకు మరియు ప్రతిపక్షం వైపు చూపిస్తూ)

ఇది చూడండి. రాష్ట్ర వ్యాప్తంగా 13 వేల గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం క్రింద గానీ, మరో కార్యక్రమం క్రింద గానీ వినూత్న కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతుంటే, శ్రీ వై.వి.సుబ్బారెడ్డి, ఒంగోలు ఎం.పి. గారు మీ పార్టీ ఎం.పి. గారు ఉపాధి హామీ పనులు రాష్ట్రంలో జరగడంలేదని ఎట్లా వ్రాస్తాడండి?

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జాతీయ ఉపాధి హామీ పథకం అమలులో అన్యాయం జరుగుతోందని, ఈ డబ్బుతో సిమెంట్ రోడ్ల నిర్మాణాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది అని ఆయన వ్రాశాడు. అభివృద్ధి జరగడంలేదని మీ పార్టీ ఎం.పి. ఎట్లా లెటర్ వ్రాస్తాడండి? రాష్ట్రాభివృద్ధిని కోరుకున్న వాళ్లెవరైనా ఇలా లెటర్ వ్రాస్తారాండి ?

(ఆ సందర్భంలో ట్రెజరీ బెంచ్ వైపు సభ్యుల నుంచి సభలో "షేమ్, షేమ్" అనే మాటలు వినిపించాయి)

(ప్రతిపక్షనాయకుడి వైపు చూస్తూ) ఒకసారి మీ పార్టీ సభ్యుల నుంచి చెప్పమనండి. గ్రామాల అభివృద్ధి జరుగుతుందో, లేదో మీ వాళ్లనే చెప్పమనండి. ఈ లెటర్‌ను వై.వి.సుబ్బారెడ్డి గారు ఒక ఎం.పి.గా ఎలా వ్రాస్తాడండి. ఆంధ్ర రాష్ట్రంలో అన్యాయం జరుగుతోందని, ఉపాధి హామీ పథకంలో అన్యాయం జరుగుతోందని చెప్పి ఆయన లెటర్ వ్రాయడం శోచనీయం. గ్రామాల్లో ఆ పథకం క్రింద సిమెంట్ రోడ్ల నిర్మాణం జరుగుతోంది కాబట్టి అలా నిధులను వినియోగించకూడదని ఎలా మీ పార్టీ ఎం.పి. లెటర్ వ్రాస్తాడండి. ఎవ్వరైనా ప్రధాన నాయకుడు గానీ, తెలివితేటలున్న వాళ్లు లెటర్ వ్రాస్తారాండి? మీరు ఒకసారి ఆలోచన చేయాలి. రాష్ట్రానికి మేలు జరుగుతున్న కార్యక్రమాలను ప్రభుత్వం చేస్తున్నప్పుడు దయవుంచి మీరు రాజకీయాలను ప్రక్కనబెట్టి మీరందరూ ప్రభుత్వానికి సహకరించమని మీ ద్వారా గౌరవ ప్రతిపక్షపార్టీ నాయకుడిని మరియు వారి పార్టీ సభ్యులందరికి తెలియజేస్తున్నాను.

**మిస్టర్ స్పీకర్:** జగన్మోహన్ రెడ్డి గారు..........

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల):** అధ్యక్షా, N.R.E.G.S. పదం యొక్క meaning ఏమిటి? National Rural Employment Guarantee Scheme దాని అర్థం. N.R.E.G.S. Act ఏమని చెబుతుందంటే, యాక్ట్ లోని పేరా ఏమని చెబుతోందంటే '' 6.2 Wage and Material ratio''. N.R.E.G.S. Act ఇది. (ఆ సమయంలో తన చేతిలోని కాగితాలను సభా స్థానం వైపు చూపిస్తూ) "The ratio wage cost to material cost should be low less than minimum norm of 60:40 stipulated in the Act". అంటే, మెటీరియల్

కాంపొనెంట్‌కు లేబర్ కాంపొనెంట్‌కు ఈ రేషియో Wages to material cost 60:40 రేషియోలో ఉండాల్సి ఉంది. ఇది ఎందుకు పెట్టారంటే, మెటీరియల్ కాస్ట్ వీలైనంత తక్కువగా ఉంటే, లేబర్ కాంపొనెంట్ వీలైనంత ఎక్కువగా ఉంటే, లేబర్‌కు ఎంప్లాయిమెంట్ ఇవ్వొచ్చు. లేబర్‌కు దాని వల్ల డబ్బులు ఇవ్వొచ్చు. తద్వారా లేబర్ వలసలను ఆపవచ్చనేదే యాక్ట్ యొక్క ఉద్దేశం.

అధ్యక్షా, 2006-07 సంవత్సరానికి సంబంధించి N.R.E.G.S. క్రింద అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఫండ్స్‌ను ప్రొవైడ్ చేసింది. రాజశేఖరరెడ్డి గారి హయాంలో 97.50% ఫండ్స్‌ను లేబర్ కాంపొనెంట్‌కు ప్రొవైడ్ చేశారు. 97.50% N.R.E.G.S. funds లేబర్ కోసం ఆనాటి రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వం ప్రొవైడ్ చేయడం జరిగింది.

**MR. SPEAKER:** O.K., conclude please........

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి:** ఇవాళ వలసలతో కేరళ రాష్ట్రానికి మన రాష్ట్రం నుంచి లేబర్ పోవడం జరుగుతోంది. కర్ణాటక రాష్ట్రానికి పోతున్న పరిస్థితి దాపురించింది.

**MR. SPEAKER:** O.K. What do you want to say.... What do you want to say Jaganmohan Reddy garu.........

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి:** బెంగుళూరు, చెన్నైకి పేద ప్రజానీకం వలసలపై పోతోంది. కేరళ రాష్ట్రానికి పోతున్నారు. మనుషులు ఇక్కడ పనులు దొరక్కా ఇతర ప్రాంతాలకు వలసలపై పోతున్నారు. ఒక నిమిషం......

**MR. SPEAKER:** O.K. What do you want to say.... What do you want to say Jaganmohan Reddy garu......... please.....

**SRI Y.S. JAGANMOHAN REDDY:** That is what I want to say, Sir. అధ్యక్షా, ఇక్కడేమో అంగన్‌వాడీ బిల్డింగులకు కూడా ఈ N.R.E.G.S. funds ఇస్తున్నారు. పంచాయతీ బిల్డింగ్స్‌కు కూడా ఈ N.R.E.G.S. ఫండ్సే ఇస్తున్నారు. సిమెంట్ రోడ్లకు కూడా ఈ N.R.E.G.S. ఫండ్సే ఇస్తున్నారు. చివరకు శ్మశానాలకు కూడా ఈ N.R.E.G.S. ఫండ్సే ఇస్తూ పోతుంటే ఇక్కడ లేబర్ కాంపొనెంట్ క్రింద వాళ్లకు డబ్బులెక్కడ ప్రభుత్వం ఇస్తోంది? మీరు లేబర్ కాంపొనెంట్ క్రింద డబ్బులు పెట్టని కారణంగా ఇవాళ రాష్ట్రం నుంచి పనులు దొరకని కారణంగా ఇతర ప్రాంతాలకు వలసలపై వెళ్తున్న పరిస్థితి కనిపిస్తోంది. ఇంతకన్నా దారుణం మరేదేమైనా ఉంటుందా? ఈ ప్రభుత్వం చెబుతోంది. మెటీరియల్ కాంపొనెంట్ క్రింద మేం ఎక్కువగా డబ్బులు పెట్టాం కాబట్టే మాకు అవార్డులు వచ్చాయని చెప్పడమనేది ధర్మమేనా అని నేను అడుగుతున్నాను.

**మిస్టర్ స్పీకర్:** ఓ.కె. మినిస్టర్ గారు ...........

**శ్రీ సిహెచ్.అయ్యన్నపాత్రుడు:** అధ్యక్షా, జగన్మోహన్ రెడ్డి గారిని తమరి ద్వారా మరొకసారి రిక్వెస్ట్ చేస్తున్నాను. మీకు ఈ సబ్జెక్ట్ మీద అవగాహన లేదు.

(ఆ సమయంలో ట్రెజరీ బెంచ్ వైపు సభ్యులు బల్లలు చరిచారు)

ఒకసారి మాకు టైమ్ ఇస్తే, సపరేట్‌గా ప్రైవేట్ క్లాస్ పెట్టి వివరంగా చెప్పడానికి మేం సిద్ధంగా ఉన్నాం. దాంట్లో అభ్యంతరమేమి లేదు. కానీ, అన్ని తెలుసుకుని మాట్లాడండి.

అధ్యక్షా, జాతీయ ఉపాధి హామీ పథకంలో 60:40 రేషియో ఉంటుంది. 60% లేబర్ కాస్ట్ మనం ఇస్తున్నాం. ఇప్పటికి కూడా మనం ఇస్తున్నాం. 40% మెటీరియల్ కాంపొనెంట్ క్రింద నిధులను ప్రభుత్వం ఇవ్వడం జరుగుతోంది.

**ఉ.9.50**

ఒకసారి సమయమిస్తే ప్రైవేట్ క్లాసెస్ పెట్టి అయినా వారికి చెప్పడానికి మేం సిద్ధంగా ఉన్నాం. వారు ఈ పథకం అమలు గురించి తెలుసుకొని మాట్లాడితే బాగుంటుంది. ఉపాధి హామీ పథకంలో ఇంతకు ముందు మెటీరియల్ లేబర్ కాంపొనెంట్ 60:40 ఉండేది. 60శాతం లేబర్ కాంపొనెంట్ 40శాతం మెటీరియల్ కాంపొనెంట్ ఇస్తున్నాం. 40శాతం మెటీరియల్ కాస్ట్‌తో ఆస్తులు క్రియేట్ చేసే అవకాశముంది. అందుకు భారత ప్రభుత్వం కూడా తీర్మానించింది కాబట్టి దానిని కూడా వాడుకున్నాం. రెండోది, ప్రతిపక్షనాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో రాజశేఖరరెడ్డిగారి టైంలో చాలా డబ్బులు ఇచ్చామని చెబుతున్నారు. కానీ రూ.5000కోట్లు ఉపాధి హామీ నిధులు ఖర్చు చేయకపోవడంతో వెనక్కివెళ్లిన సంగతి కూడా గుర్తు చేసుకోండి. అపుడు ఆ నిధులను ఎందుకు ఖర్చుపెట్టలేదు? ఆరోజు రాష్ట్రంలో ఉపాధి అవసరమైన కూలీలు లేరా? రూ.5000కోట్లు రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం కింద ఖర్చు పెట్టకుండా వెనక్కి కేంద్ర ప్రభుత్వానికి వెళితే అది వారి చేతగానితనం కాదా? మంచి కార్యక్రమాలను ప్రభుత్వం చేస్తున్నపుడు ప్రోత్సహించండి. గ్రామాలలో సిమెంట్ రోడ్లు వేయడం, మురుగుకాలువలు నిర్మించడంవలన గ్రామాలు బాగుపడుతున్నాయి. ఇవాళ కూలీలు పనులులేక ఇతర రాష్ట్రాలకు వెళుతున్నారని చెబుతున్నారు. రాష్ట్రంలో ఉపాధి కల్పించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది కాబట్టి పనులు కావాల్సినవారిని రమ్మనండి. ఉపాధిలేక కూలీలు కేరళకు వెళ్తున్నారని చెబుతున్నారు. రోజాగారికి టీవీ కార్యక్రమాలుంటాయి కాబట్టి వారికి బయటి ప్రపంచం తెలియదు. ఎవరైనా కూలి పని కావలసినపుడు దరఖాస్తు చేసుకుంటే 24 గంటలలో పని కల్పించడానికి సిద్ధంగా ఉన్నాం. కేరళ, ఇతర రాష్ట్రాలకు వెళ్తున్నారంటే అక్కడ రోజుకు రూ.500 కూలీ వస్తుంది కాబట్టే వెళ్తున్నారు. ఉపాధిహామీ పథకం కింద కేవలం రూ.194 మాత్రమే మనం ఇస్తున్నాం. అంతకంటె ఎక్కువ కూలి వస్తే కూలీలు ఎక్కడికైనా వెళతారు. ఉపాధి హామీ పథకం కింద రోజుకు నాలుగైదు గంటలు పనిచేస్తే రూ.194 మాత్రమే కేంద్రప్రభుత్వం ఇస్తుంది. ఉపాధి కావాలన్న ప్రతి వ్యక్తికి సంవత్సరానికి 100రోజులు పని కల్పిస్తుంది. గతంలో రోజుకు రూ.150 మాత్రమే ఇస్తున్న కూలీని చంద్రబాబు నాయుడుగారి కోరిక మేరకు కేంద్ర ప్రభుత్వం రూ.194కు పెంచింది. అవన్నీ వారు ఆలోచించడంలేదు. ఈ కార్యక్రమం మంచి కార్యక్రమం. కాబట్టి దయచేసి దీనిని రాజకీయం చేయవద్దు. గ్రామాలలో సీసీ రోడ్లు, సైడ్ డ్రెయిన్లు నిర్మిస్తున్నాం. ఎన్నో సంవత్సరాల నుంచి గ్రామాలలో అభివృద్ధి పనులు జరగకపోవడంతో

ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి కాబట్టి అందరం కలిసి కృషిచేద్దాం. రాష్ట్రంలోని 13వేల గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేసే కార్యక్రమాలలో మీరు కూడా భాగస్వాములు కావాలని కోరుతున్నాను.

(ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి మాట్లాడేందుకు లేచి నిల్చున్నారు)

**MR.SPEAKER:** Jaganmohan Reddy garu, wait for a minute. దయచేసి వినండి. ఉపాధి హామీ పథకం గురించి నా దృష్టికి వచ్చిన కొన్ని విషయాలు చెప్పాల్సిన అవసరముంది. నేను కూడా బాగా ఇన్‌వాల్వ్ అయిన కార్యక్రమం. ప్రతి పేదవాడికి ఉపాధి కల్పించడానికి ఉపాధి హామీ పథకం వచ్చింది. ఉపాధి కల్పించడంతోబాటు ఆస్తులు సృష్టించడం కూడా ముఖ్యం. దానిలో ఎవరైనా గతంలో వంద రోజులు మాత్రమే ఉపాధి కల్పించేది. దానిని ఈరోజు 150రోజులకు పెంచారు. గతంలో మెటీరియల్ లేబర్ కాంపొనెంట్ 60:40, తరవాత 70:30 రేషియోలో ఉండగా కొన్నింటిలో అది 90:10 రేషియోలో ఉంది. గ్రామాలకు ఉపయోగపడే కార్యక్రమం కాబట్టి ఆహ్వానించదగ్గది. గతంలో ఉపాధి సంవత్సరానికి 100 రోజులు కల్పిస్తుండగా ప్రస్తుతం దానిని 150 రోజులకు పెంచారు. ఎంత డబ్బు ఖర్చు చేస్తే అంపత డబ్బు ఇవ్వడానికి నిధుల కొరత లేని కార్యక్రమం. I am not going into the political activity of the issue. గ్రామాలకు ఈ పథకం బాగా ఉపయోగపడుతుంది కాబట్టి ఉపయోగించుకోమని కోరుతున్నాను. నేను ఆ అంశంలోకి వెళ్లడంలేదు. నేను నా నియోజకవర్గంలో చేశాను. పేదవారికి ఉపాధితోబాటు ఆస్తులు సృష్టించడం జరిగింది కాబట్టి నేను నా అభిప్రాయం చెబుతున్నాను. జగన్మోహన్‌రెడ్డిగారూ.

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి** అధ్యక్షా, అన్నదాతలు రాష్ట్రంలో పనులు దొరక్క కేరళలో బిక్షాటన చేస్తున్నారు. అక్కడ ఎక్కువ డబ్బులు ఇస్తున్నారు కాబట్టి అక్కడికి వెళుతున్నారని మీరు అంటారు. కేరళలో బిక్షాటన చేస్తున్న రాష్ట్రంవారిని చూసి వారికి 25కేజీల బియ్యం అక్కడి ప్రభుత్వం ఇసున్నది. రాష్ట్రంలో పనులు దొరక్క ఇతర రాష్ట్రాలకు వలసలు పోతున్న పరిస్థితి. రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 97.5శాతం లేబర్ కాంపొనెంట్‌తో పనులు ఉండేవి. ఆ నిధులతో సిమెంట్ రోడ్లు వేయవద్దని, భవనాలు కట్టవద్దని అనడంలేదు. ఉపాధి హామీకి సంబంధించిన నిధులను ఉపాధి కల్పించేందుకు వెచ్చించేందుకు వినియోగిస్తే దానివలన వలసలు ఉండవు, ఉపాధి దొరుకుతుంది. ఆ విధంగా చేస్తే ఈ విధంగా అన్నదాతలు బిక్షాటన కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లవలసిన పరిస్థితి రాకుండా ఉంటుంది. ఇంత దారుణంగా రాష్ట్రంలో పరిస్థితి ఉన్నప్పుడు మీరు చేస్తున్నవి కరెక్ట్ అనుకుంటున్న తీరుకు నిరసన తెలుపుతూ మేం ఈ ప్రశ్న నుంచి వాకౌట్ చేస్తున్నాం.

(వైఎస్సార్‌సీపీ సభ్యులు సభనుంచి వాకౌట్ చేశారు)

**శ్రీ సిహెచ్.అయ్యన్నపాత్రుడు:** అధ్యక్షా, ఇంత మంచి కార్యక్రమం గురించి సభలో చర్చిస్తున్నపుడు జగన్మోహన్‌రెడ్డిగారు సభనుంచి వాకౌట్ చేయడం చాలా దారుణం, దురదృష్టకరం. వీరి నాన్నగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎంతో చేశామనంటున్నారు. రాజశేఖరరెడ్డిగారి హయాంలో ఉపాధి హామీ పథకాన్ని దోపిడీ చేశారన్న

విషయం అందరికీ తెలిసిన విషయమే. ప్రతి గ్రామంలో కూడా ఒకచోట తీసిన మట్టిన మరోచోట వేయడం లేదంటే ఆ మట్టిని ఇక్కడ వేయడం మాత్రమే జరిగింది. కానీ ప్రస్తుతం మేం ఆస్తులు క్రియేట్ చేస్తున్నాం. ఆ విధంగా కూలీలకు ఉపాధి దొరుకుతుంది. వారికి వెళ్లాల్సిన 60శాతం మొత్తం వారికి పోతుంది. ఎంత మందికి కూలీ పనులు కావాలన్నా చెరువులు తవ్వే, పొలం కుంటలు తవ్వే కార్యక్రమం ఉంది కాబట్టి అవి తీసుకోవచ్చు. ఏ కార్యక్రమానికైనా నిధులివ్వడానికి సిద్ధంగా ఉన్నాం. ఎస్ఎస్ఆర్ రేట్లు పెంచాం, మట్టి తవ్వకానికి కూడా ప్రస్తుతం రేట్లు పెంచాం. గతంలో మీటరు మట్టి తవ్వడానికి కొంత మొత్తం ఉంటే దానిని పెంచాం. వేసవికాలంలో భూమి గట్టిగా ఉంటుంది. కాబట్టి ఆ కాలంలో రేట్లు 30శాతానికి పెంచాం. వేసవికాలంలో షెల్టర్ ఇవ్వడంతోబాటు మజ్జిగ ప్యాకెటు, మంచినీరు ఇస్తున్నాం. వీటిని ఉపయోగించుకొని రాష్ట్రంలోని గ్రామాలలో చెరువులు బాగుచేసుకోవడం, గ్రామాలను అభివృద్ధి చేసుకోవడంతో అభివృద్ధివైపు నడిపిస్తుంటే, గ్రామాలలో అభివృద్ధి జరగకూడదని, జరిగితే చంద్రబాబు నాయుడుగారికి పేరు వస్తుందని... ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోలేమోనని భయం.... చంద్రబాబు నాయుడుగారు కూడా ఈ కార్యక్రమానికి చాలా ప్రాధాన్యతనిస్తున్నారు. విజయనగరం జిల్లాలో మెటీరియల్ కాంపొనెంట్ తక్కువ ఉంటే వెంటనే ముఖ్యమంత్రిగారు నిధులు ఖర్చుచేయాలని ఉత్తర్వులిచ్చారు. వెనుకబడిన 7 జిల్లాలతోబాటు మిగతా 6 జిల్లాలలో కూడా వెనుకబడిన ప్రాంతాలకు నిధులు లేకపోయినా ముఖ్యమంత్రిగారు రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తున్నారు. మంచి కార్యక్రమాల పట్ల ప్రతిపక్ష నాయకునికి అవగాహన లేదు. కాబట్టి వారు అవగాహన తెచ్చుకొని మాట్లాడితే బాగుంటుందని మీద్వారా తెలియజేస్తున్నాను.

**మిస్టర్ స్పీకర్.** ఇపుడు ప్రశ్న నెం.2958

**ప్రశ్న నెం.2958 (102)**

**సర్వశ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి, సి.జగ్గి రెడ్డి, వై.విశ్వేశ్వర రెడ్డి, ఎమ్మెల్యేలు.**

గౌరవనీయులైన జలవనరుల నిర్వహణ శాఖ మంత్రిగారు దయచేసి ఈకింద సమాచారం తెలియజేస్తారా;

అ) 2014 నుండి సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంకోసం భారత ప్రభుత్వం నుంచి అందిన నిధుల మొత్తం ఎంత;

ఆ) ఆ నిధులలో నుంచి ఖర్చు చేసిన వ్యయం వివరాలు ఏమిటి?

**గౌ.జలవనరుల నిర్వహణ శాఖ మంత్రి (శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు):**

అ) 2014 నుంచి 2016 డిసెంబర్ వరకు పోలవరం సాగునీటి ప్రాజెక్టుకోసం భారత ప్రభుత్వం నుంచి రూ.2,916.54 కోట్ల మొత్తం అందింది.

ఆ) 01-04-2014 నుంచి 28-02-2017వరకు పోలవరం సాగునీటి ప్రాజెక్టుపై ఖర్చుచేసిన మొత్తం వ్యయం రూ.3450.30కోట్లు. సంవత్సరం వారీ వ్యయం వివరాలు ఈకింది విధంగా ఉన్నాయి.

| వరుస సంఖ్య | సంవత్సరం | వ్యయం |
|---|---|---|
| 1 | 2014-15 | రూ. 439.48 కోట్లు |
| 2 | 2015-16 | రూ.1868.30కోట్లు |
| 3 | 2016-17 | రూ.1142.52కోట్లు |
| | మొత్తం | రూ.3450.30కోట్లు |

**శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి (రాయచోటి) :** అధ్యక్షా, మన రాష్ట్రానికి వరమైన ఈ ప్రాజెక్టు గురించి తప్పించి ఎక్కడో మూలన పడిన ఈ ప్రాజెక్టును తీసుకొచ్చి దానికి నిధులు కేటాయించడంతోబాటు దానిని ఏరకంగా అవసరమో ఆ రకంగా కేంద్ర ప్రభుత్వానికి తెలియజేసి పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని అనుమతులు తెచ్చిన ఘనత డా.రాజశేఖరరెడ్డిగారిది. కేవలం ప్రాజెక్టుకు అనుమతులు తేవడమే గాకుండా దానిని జాతీయ ప్రాజెక్టుగా చేయాలనే సంకల్పంతో 2009లో ప్రయత్నం చేస్తే పక్క రాష్ట్రాలలోని ముఖ్యమంత్రులను తీసుకెళ్లి జాతీయ ప్రాజెక్టు కాకుండా చేసిన అంశాన్ని అందరూ ఆలోచించాలి. ఇదే కాకుండా ఈరోజు పట్టిసీమ ద్వారా నీరిచ్చామని, సస్యశ్యామలం చేశామని అంటున్నారు. పట్టిసీమ కుడి, ఎడమ కాలువల తవ్వకం రాజశేఖరరెడ్డిగారి హయాంలోనే 90 శాతం పనులు పూర్తయిన మాట వాస్తవమో, కాదో ఒకసారి ఆలోచించాలి. అవే కాకుండా కుడి కాలువలో పూర్తి ప్రాజెక్టు కానీయకుండా హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకొన్నవారు ఎవరో చెప్పినట్లయితే వారి బండారం అంతా బయటపడుతుంది. ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయిలో నిధులు తెచ్చుకోలేని పరిస్థితి ప్రస్తుతం కనిపిస్తున్నది. రాజశేఖరరెడ్డిగారి హయాంనాటికి దాదాపు రూ.4000కోట్లు ఖర్చుపెట్టిన ఈ ప్రాజెక్టుకు ఈ మూడు సంవత్సరాల కాలంలో కేవలం రూ.3450కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు.

**10.00 am**

అధ్యక్షా, తమరి ద్వారా ఒక విన్నపం. ఈరోజు రాయలసీమకు నీళ్లివ్వాలనే సంకల్పంతో ఉన్నాము కాబట్టి నాగార్జునసాగర్ టెయిల్‌పాండ్ ప్రాజెక్టుకు మనం ఇక్కడ తీర్మానం చేశాం. ఆ తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వం గట్టిగా పట్టు బట్టి దానిని నేషనల్ ప్రాజెక్టుగా డిక్లేర్ చేయాలి. అదేవిధంగా హంద్రీనీవా ప్రాజెక్టును కూడా నేషనల్ ప్రాజెక్టుగా తీసు కుంటే మన రాష్ట్రానికి ఎంతో మేలు జరుగుతుంది. (మైకు కట్ చేయబడింది) పోలవరం నిధులను కూడా దుర్విని యోగం చేస్తున్నారు. కాంట్రాక్టర్లు ఇష్టమొచ్చినట్లు దోచుకుంటున్నారు.

**శ్రీ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ (కొవ్వూరు (ఎస్సీ)):** అధ్యక్షా, వాస్తవాలను వక్రీకరించి శ్రీకాంత రెడ్డి గారు, వాళ్ల నాయకుడి తండ్రి గారు (వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు) ఏదో చేశామని చెబుతున్నారు. వాస్తవంగా అంజయ్య గారి కాలం నుంచి దాని ప్రాశస్త్యం తెలియదు. అధ్యక్షా, వాళ్లకు జలమంటే భయం. హైడ్రోఫోబియాతో బాధపడుతున్న శాఖ అటుపక్కన కూర్చుంది. ఇరిగేషన్ గురించి, జలం గురించి మాట్లాడరు. పోలవరం గురించి మాట్లాడరు. (బెల్) అధ్యక్షా, ఈ సందర్భంగా నేను ఒకటే తెలియజేస్తున్నాను. నదుల అనుసంధానం చేయడం

ద్వారా లిమ్కా బుక్ ఆఫ్ రికార్డుల్లోకి ఎక్కిన పరిస్థితుల్లో గౌరవ ముఖ్యమంత్రి గారిని అభినందించాలని వారిని కూడా కోరుతున్నాను. చరిత్రలో నదుల అనుసంధానం ఈ దేశ చరిత్రలో నిలబడే అంశం. అవన్నీ మరచిపోయి శ్రీకాంత్ రెడ్డి గారు పంచెతోబాటు నీళ్లు వెళ్లిపోయాయని చెబుతున్నారు. పంచెలతో నీళ్లు వెళ్లవు. మట్టి పనులు చేసి.... వాళ్లను నేను ఒకటే అడుగుతున్నాను. (బెల్) వాళ్లకు కాంక్రీట్ పనుల గురించి తెలుసా? డయాఫ్రంవాల్ గురించి తెలుసా? పోలవరం గురించి ఏమి తెలుసని వాళ్లను అడుగుతున్నాను. వాళ్లెప్పుడైనా ఆ ప్రాంతాన్ని సందర్శించారా అని మీద్వారా వారిని అడుగుతున్నాను.

**శ్రీ చిర్ల జగ్గిరెడ్డి (కొత్తపేట):** అధ్యక్షా, ఈరోజు రాష్ట్రానికి పోలవరం ప్రాజెక్టు ఒక వరమని అందరం చెబుతున్నాం. ముఖ్యంగా నిధులు లేకపోయినా ముఖ్యమంత్రి గారు షటిల్ సర్వీసు కూడా చేస్తారు. (బెల్) నేనడుగుతున్నాను. రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 29.03.2004....

**మిస్టర్ స్పీకర్:** నో... దయచేసి వినండి. మీరు ఒక ప్రశ్న అడిగారు. ఆ ప్రశ్నకు సంబంధించి సప్లిమెంటరీ అడగండి.

**శ్రీ చిర్ల జగ్గిరెడ్డి:** పోలవరానికి నిధులు సాధించడంలో ఈ ప్రభుత్వం యొక్క వైఖరిని మేము ప్రశ్నిస్తున్నాం సార్. 2016 వరకు రూ.2916 కోట్లు వచ్చిందని మంత్రి గారు చెబుతున్నారు. రూ.3650 కోట్లు 2017 వరకు వచ్చాయని వాళ్లు చెబుతున్నారు. ఇంకా రూ.500 కోట్లు సాధించాల్సిన పరిస్థితి ఉంది. ముఖ్యంగా రాజశేఖర్ రెడ్డి గారు ఆరోజు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు(మైకు కట్ చేయబడింది) సార్, మాట్లడనీయండి.

**MR.SPEAKER:** No irrelevant comments please. Confine to your supplementary.

**శ్రీ చిర్ల జగ్గిరెడ్డి:** 2017-18 కేంద్ర బడ్జెట్‌లో ఒక్క రూపాయైనా ఈ ప్రభుత్వం సాధించిందా అని అడుగుతున్నాను. పోలవరం ప్రాజెక్టుకు నిధులు సాధించడంలో ఈ ప్రభుత్వం విఫలమైందా అని నేను అడుగుతున్నాను. (మైకు కట్ చేయబడింది)

**శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు (మైలవరం):** అధ్యక్షా, 2005 నుంచి 2014 వరకు 10 సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలనలో కేంద్ర ప్రభుత్వం నుండి పోలవరానికి వచ్చిన డబ్బులు రూ.562 కోట్లు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం కలిసి తీసుకువచ్చిన డబ్బులు రూ.2916 కోట్లు. అధ్యక్షా, తెలుగుగంగ గానీ, హంద్రీనీవా గానీ, గాలేరు నగరి గానీ, వెలిగొండ గానీ ఇవన్నీ ఫ్లడ్ బేస్డ్ ప్రాజెక్టులు. కేంద్ర జల సంఘం అనుమతులు ఉన్న వాటికి కేంద్రం నుంచి నిధులు వస్తాయి. గౌరవ సభ్యులు తెలుసుకోవాలి. బడ్జెట్‌లో డబ్బులు పెట్టలేదని చెబుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి కృషి వలన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారిని ఒప్పించి, ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ గారిని ఒప్పించి, కేంద్ర మంత్రి ఉమాభారతి గారు శ్రద్ధ పెట్టి నాబార్డును తీసుకురావడం వలన, నాబార్డు నుంచి నేరుగా ప్రాజెక్టు మీద రూ.3450 కోట్లు ఖర్చు పెట్టాం. బిల్లులు కూడా రూ.533 కోట్లు ఖర్చు పెట్టాం. మార్చి ఆఖరు వరకూ ల్యాండ్ ఎక్విజిషన్ గానీ, ఖర్చు పెట్టిన డబ్బులన్నీ కూడా ఎంతైతే అంత ఇవ్వడానికి నాబార్డు సిద్ధంగా ఉంది. కాబట్టి దయచేసి గౌరవ సభ్యులు కేంద్ర బడ్జెట్‌తో సంబంధం లేకుండా అధిక ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టులలో ఈ ప్రాజెక్టును, దేశంలో ఏవైతే 16 జాతీయ ప్రాజెక్టులు నడుస్తున్నాయో నిన్న సవివరంగా సభకు తెలియచేశాం. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ పెట్టి ముఖ్యమంత్రి గారు సోమవారాన్ని పోలవారంగా పెట్టుకుని ప్రతీ వారం రెవ్యూ చేసి ఎప్పటికప్పుడు కాంక్రీటు పనులు

త్వరితగతిన పూర్తి చేస్తున్నాం. L & T/Germany Company ఏదైతే ఉన్నాయో, గోదావరి గర్భంలో 200, 300 అడుగులు లోపలకు వెళ్లి అక్కడి నుంచి ప్లాస్టిక్ కాంక్రీటు పనులన్నీ చేసుకుంటూ వస్తున్నాం. కాంక్రీటు డ్యాముకు సంబంధించిన పనులు కూడా ఏప్రిల్, మే నెలల్లో మొదలు పెట్టబోతున్నాం. ఈ రెండున్నర సంవత్సరాల్లో 5 కోట్ల 51 లక్షల క్యూబిక్ మీటర్ల కొండరాయిని కొట్టి దాన్ని పక్కకు వేయడం జరిగింది. పోలవరం రైట్ కెనాల్‌లో గత 10 సంవత్సరాల్లో ఏవైతే కోర్టు కేసుల్లో ఇబ్బంది ఉండి పనులు ఆగిపోతే... మట్టి పనులు కాదు, తమ్మిలేరు aquidate గానీ, రామిలేరు aquidate గానీ ఆ కోర్టుకేసుల్లో మా గన్నవరం శాసనసభ్యుడు, మా దెందులూరు శాసనసభ్యుడు ప్రభాకరరావు, మా వంశీ, అక్కడ రైతు సోదరులు అందర్నీ పిలిచి ముఖ్యమంత్రి గారు నచ్చజెప్పి, వాళ్లు అడిగిన డబ్బు కూడా ఇచ్చి రైట్ కెనాల్ నిర్మాణం చేయడం వలన పట్టిసీమ లిమ్కా బుక్ ఆఫ్ రికార్డు లకి వెళ్లిందంటే గౌరవ ముఖ్యమంత్రి గారు ఏ విధంగా శ్రద్ధ పెట్టారో తెలుస్తున్నది. రైట్ కెనాల్ ద్వారా పట్టిసీమ, పోలవరం లెఫ్ట్ కెనాల్ ద్వారా పురుషోత్తంపట్నం లెఫ్ట్ 9 నెలల్లో పూర్తి చేయబోతున్నాం. పోలవరం ప్రాజెక్టుకి ఇవాళ చేసిన ఖర్చే కాకుండా, స్టేట్ బడ్జెట్‌లో కూడా దాదాపుగా ఆరేడు వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి పనులు త్వరిత గతిన అవ్వాలి, మరలా బిల్లులు కేంద్రం నుంచి వచ్చే లోపలే పనులు ఆపకూడదని రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ పెడుతోంది. 2018 కల్లా గ్రావిటీతో కాలవలో నీళ్లు పంపిస్తాం. 2019 కల్లా పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని మీద్వారా రాష్ట్ర ప్రజలకు తెలియచేస్తున్నాను.

**MR.SPEAKER:** Question No.2956(103) Minister for Backward Classes.

**ప్రశ్న నెం.2956**

**(103) సర్వశ్రీ బి.కె.పార్థసారథి, అనగాని సత్యప్రసాద్, రమణమూర్తి బగ్గు, ఎం.ఎల్.ఏ.లు,**

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) ప్రభుత్వం 2014, జూన్ 2 నాటికి గుర్తించిన ఫీజు రీయింబర్స్‌మెంటు బకాయిల పరిమాణం ఎంత, ఆ వివరాలు ఏమిటి;

ఆ) 2014 సంవత్సరం నుండి ఇప్పటి వరకు ఫీజు రీయింబర్స్‌మెంటు పథకం క్రింద ప్రభుత్వం చెల్లించిన మొత్తం వివరాలు ఏమిటి?

**<u>వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ కొల్లు రవీంద్ర):</u>**

అ) 2014, జూన్ 2 నాటికి రూ.1312.18 కోట్ల పరిమాణం గల ఫీజు రీయింబర్స్‌మెంటు బకాయిలను గుర్తించడమయింది.

ఆ) వెనుకబడిన తరగతుల మరియు ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులకు ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంటు క్రింద 2014-15 సంవత్సరంలో రూ.1331.39 కోట్ల మొత్తాన్ని చెల్లించడమయింది.

వెనుకబడిన తరగతుల మరియు ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులకు ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంటు క్రింద 2015-16 సంవత్సరంలో రూ.1480.60 కోట్ల మొత్తాన్ని చెల్లించడమయింది.

వెనుకబడి తరగతుల మరియు ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులకు ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంటు క్రింద 2016-17 సంవత్సరంలో రూ.2105.08 కోట్ల మొత్తాన్ని చెల్లించడమయింది.

**శ్రీ బి.కె.పార్థసారధి (పెనుకొండ) :** ధన్యవాదాలు అధ్యక్ష. 1983 లో నందమూరి తారక రామారావు గారు అధికారంలోకి వచ్చిన తరువాతనే బి.సి.లకు గౌరవం దక్కింది. ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, పాలనలో భాగస్వామ్యం చేయడమైతేనేమి, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ పెంచడం కూడా తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు కూడా ఈరోజు రూ.16,000 కోట్లు లోటు బడ్జెట్ ఉన్నా బి.సి.సబ్‌ప్లాన్‌కు రూ.10,000 కోట్లు ఇచ్చినటువంటి ఘనత చంద్రబాబు నాయుడు గారికి దక్కుతుంది. బి.సి.ఫెడరేషన్లకు కూడా నిధులు ఇచ్చి పటిష్టం చేయడం జరిగింది. ఆనాటి ప్రభుత్వాన్ని తీసుకున్నట్లైతే ఫెడరేషన్లు నామమాత్రంగా ఉండేవి. ఈనాడు ఫెడరేషన్లను పటిష్టం చేస్తూ, కార్పొరేషన్‌ను బలోపేతం చేయడం వలన బి.సి.లకు సంబంధించిన వ్యక్తులందరికీ లబ్ధి చేకూరుతున్నది. చేనేత రుణ మాఫీ గానీ, పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్పులు గానీ, ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంటు గానీ, బిసి హాస్టళ్లు గానీ, బిసి రెసిడెన్షియల్ స్కూళ్లు గానీ, విదేశీ విద్యలు గానీ, జాబ్‌మేళాలు గానీ, బి.సి.భవన్‌లు గానీ ఇవన్నీ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే చేయడం జరుగుతున్నది.

**10.10 am**

అదేవిధంగా ఈరోజు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలను తెలియజేస్తున్నాము. బీసీలు ఈరోజు విదేశీ విద్యను చదువుకోవాలంటే రూ.10లక్షలు ఇవ్వడం జరుగుతోంది అందుకు ధన్యవాదాలు. అదే విధంగా మెంబర్స్ సంఖ్యను కూడా ఇంకా పెంచాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. అదేవిధంగా పోస్ట్-మెట్రిక్ స్కాలర్‌షిప్పుల విషయంలో వచ్చే సంవత్సరం నుండి బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెడుతున్నామని చెబుతున్నారు దానికి చాలా సంతోషం. కానీ దానిని సక్రమమైన రీతిలో ప్రవేశ పెట్టాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా ఎన్‌టిఆర్ ఉన్నత విద్య – సివిల్ సర్వీసుల కోచింగ్ నిమిత్తం ఈ రోజు రూ.10వేలు ఇస్తున్నారు, దానిని ఇంకా కొంత పెంచాలని కోరుతున్నాను. ఏది ఏమైనా ఈరోజు ఇన్ని అవకాశాలను కల్పిస్తున్న గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

**శ్రీ పోలుబోయిన అనిల్ కుమార్ (నెల్లూరు నగరం):** ధన్యవాదాలు అధ్యక్షా. ఫీజు రియంబర్స్‌మెంటు మీద చెప్పడం జరిగింది. పోయినసారితో పోలిస్తే, ఏదైతే రూ.2398 కోట్లన చెప్పారో అక్కడ నుంచి చూస్తే దాని కన్నా ఈ సంవత్సరం ఇంకా తగ్గించడం జరిగింది. 25.01.2017 నాటికి రూ.650 కోట్లు ఇంకా బకాయిలు ఉన్నాయి. ఇదేకాకుండా ఇంజనీరింగ్ చదవాలంటే రూ.30 వేల కంటే ఎక్కువ ఇచ్చే పరిస్థితి లేదు. కానీ ఫీజు చూస్తే లక్ష రుపాయలు ఉంది. ఆ బ్యాలెన్స్ అరవైడెబ్బై వేలను కట్టాలంటే విద్యార్థులు గానీ వారి కుటుబాలు గానీ ఈరోజు అప్పులు చేసుకొని చదివే పరిస్థితి ఉంది. కానీ గతంలో రాజశేఖరరెడ్డి గారు ఫీజు రియంబర్స్‌మెంటు ఇచ్చినప్పుడు, పూర్తిగా ప్రతి ఒక్క రూపాయి, ఏది కూడా బకాయిలు లేకుండా పూర్తిగా ఇచ్చిన సంఘటనలు ఉన్నాయి. మనం చెప్పుకుంటున్నాం బీసీ అభివృద్ధి అంటే ఏదో కత్తెరలిచ్చాం, గొర్రెలనిచ్చామనికాదు, ఎడ్యుకేషన్ పరంగా అన్నీ

రకాలుగా వాళ్లు పైకి రావాలి. ఆ విధంగా మనం చూసుకోవాల్సిన అవసరం ఉంది. కాబట్టి పూర్తిగా బీసీ విద్యార్థులకు సంబంధించిన రూ.650 కోట్ల బకాయిలే కాదు, పూర్తిగా రూ.30 వేలు అనే స్లాబ్‌ని కూడా తీసివేసి, పూర్తిగా ఎంత ఫీజు అవుతుందో మొత్తం ప్రభుత్వమే భరించే విధంగా చూడాలి. అలాగే మన ఆంధ్ర ప్రాంతానికి చెందిన 12 వేల మంది బీసీ విద్యార్థులు తెలంగాణా ప్రాంతంలో చదువుతున్న వారికి ఇంకా ఫీజు బకాయిలను ఆ ప్రభుత్వం చెల్లించక ఇబ్బంది పడుతున్నారు. దానిని కూడా తమరు దృష్టిలోకి తీసుకొని పూర్తిగా చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ అనగాని సత్యప్రసాద్ (రేపల్లె) :** అధ్యక్షా ఈ రాష్ట్రంలో మొట్టమొదటిసారి బీసీల గురించి ఆలోచించే ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం. ఆరోజు అన్న ఎన్‌టి రామారావు గారైతే ఈరోజు చంద్రబాబు నాయుడు గారు. ఆరోజుల్లో తీసుకుంటే బీసీలకు రెసిడెన్షియల్ స్కూల్స్ కనీసం ఉండేవి కాదు. మరి బీసీలు ఉన్నత విద్యకు వెళ్లాలనే ఆలోచనతో, బీసీలకు స్కాలర్‌షిప్ అవకాశాన్ని కల్పించింది ఆవేళ చంద్రబాబు నాయుడి గారు తెలుగుదేశం ప్రభుత్వం. అయితే బీసీల గురించి చేయాల్సింది ఇంకా చాలా ఉంది. ఇవాళ బీసీలకు సంబంధించి హాస్టల్స్ స్థానంలో రెసిడెన్షియల్స్ స్కూల్స్ ప్రతి మండలానికి ఒకటి ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. అలాగే బీసీ విద్యార్థుల ఉన్నత చదువుల గురించి ఇప్పుడిచ్చిన స్కాలర్‌షిప్పునే కాకుండా ఇంకా పెంచాల్సిన అవసరం ఉందని తమరి ద్వారా గౌరవ మంత్రి గారికి తెలియజేస్తూ, బీసీ సంక్షేమానికి పెద్దపీట వేసే ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమని, బీసీల పక్షపాతి తెలుగుదేశం ప్రభుత్వమని, ఇంకా బీసీలు విద్యాపరంగా, ఆర్థికంగా ఎదగడానికి చర్యలు తీసుకోవాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ కొల్లు రవీంద్ర (మచిలీపట్నం) :** అధ్యక్షా గౌరవ సభ్యులు పార్థసారథి గారు, అనీల్ కుమార్ గారు, రమణమూర్తి గారు బీసీ విద్యార్థులకు చెలిస్తున్న ఫీజు రియంబర్స్‌మెంటు గురించి మాట్లాడినందుకు ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి గారు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నది ఏదైనా ఉన్నదంటే అది బలహీన వర్గాల కోసమే, బలహీన వర్గాల సంక్షేమం కోసం, వాళ్లను విద్యాపరంగా ముందుకు తీసుకెళ్లే దాని కోసం ఈ ఫీజు రియంబర్స్‌మెంటును చాలా పకడ్బందీగా అమలు చేస్తున్నాము. గత 10 సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వంలో ఫీజు రియంబర్స్‌మెంటు క్రింద ఖర్చు పెట్టింది రూ.6240 కోట్లు, అయితే తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాదాపు రూ.4916 కోట్లను బీసీ ఫీజు రియంబర్స్‌మెంటు కోసం ఖర్చు పెట్టిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిది. అదేకాకుండా వాళ్లు చెబుతున్నారు వైఎస్ రాజశేఖరరెడ్డి గారిదని, రాజశేఖరరెడ్డి గారు అధికారంలో ఉన్న ఆ రోజున రూ.2400 కోట్ల బకాయిలను పెట్టారు. ఈరోజు 2014వ సంవత్సరానికి వచ్చేటప్పటికే దాదాపు రూ.1300 కోట్లు బకాయిలు ఉంటే, ఆ బకాయిల మొత్తాన్ని తీర్చి, పూర్తిగా ఒక్క విద్యార్థికి కూడా బకాయిలు లేకుండా చేశాము. అంతేకాకుండా ఫీజు రియంబర్స్‌మెంటు చరిత్రలో రూ.2500 కోట్లను బడ్జెట్లో కేటాయించి ఖర్చు చేస్తున్న ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికి దక్కుతుంది. ఈ కార్యక్రమాలే కాకుండా ఎక్కువగా విద్యకు మొదటి

స్థానాన్ని ఇస్తున్నాము. పెద్దలు కోరినట్లుగా భవిష్యత్తులో అన్ని హాస్టల్స్‌ను రెసిడెన్షియల్ స్కూల్స్‌గా చేయడం కోసం కార్యక్రమాలను చేస్తున్నాం. అదే రకంగా మంచి ఫలితాలు కూడా వస్తున్నాయి. గౌరవ ముఖ్యమంత్రిగారు దానికే అధిక ప్రాధాన్యతనివ్వమన్నారు. ఇవే కాకుండా ఈరోజు కాంపిటేటివ్ ఎగ్జామ్స్ ప్రిపేర్ చేసే విషయంలో 13 స్టడీ సర్కిల్స్ ఉన్నాయి. ఆ 13 స్టడీ సర్కిల్స్‌ని కూడా పూర్తి స్థాయిలో నిర్వహిస్తూ, గ్రూపు– I, గ్రూపు– II, సివిల్స్, బ్యాంక్ పీఓస్ మరియు బ్యాంక్ క్లర్క్‌లుగా కొన్ని వేల మందికి శిక్షణనిస్తున్నాం. అలాగే విదేశాల్లో చదువుకునే దాని కోసం గౌరవ సభ్యులు పార్థసారథి గారు కోరినట్లు, ఈరోజు మేము వెయ్యి మందిని పంపించాలని టార్గెట్‌గా పెట్టుకున్నాం. ఇప్పటికే దాదాపు 412 మంది విద్యార్థులను విదేశాలకు పంపించడం జరిగింది. మరో 100 మంది విద్యార్థులను ఈ నెలాఖరు లోపు పంపించడానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని ఉన్నారు. వాళ్లను కూడా పంపించి మినిమమ్ ఒక 1000 మంది బీసీ విద్యార్థులకు విదేశాల్లో చదువుకునే అవకాశాన్ని కల్పించే కార్యక్రమాలను చేస్తున్నాం. అలాగే బీసీ భవనం గురించి చెప్పారు. ప్రతి జిల్లా హెడ్‌క్వార్టర్‌లో రూ.5 కోట్ల ఖర్చుతో బీసీ భవనాన్ని ఏర్పాటు చేస్తాం. అలాగే ఫీజులు, స్కాలర్‌షిప్పులు, ఫీజు రియంబర్స్‌మెంటు విషయంలో ఎక్కడా ఇబ్బంది లేకుండా చేస్తున్నాం. గౌరవ సభ్యులు మరొక విషయం అడిగారు. ఫీజు రియంబర్స్‌మెంటుగా రూ.35 వేలను చెల్లిస్తున్నారు, ఇంకా ఎక్కువ వారి కుటుంబాల వారు చెల్లిస్తున్నారని చెబుతున్నారు. ఎంసెట్‌లో 10 వేల ర్యాంక్ వచ్చిన విద్యార్థులకు ఏఐసిటిఇ వారు ఫిక్స్ చేసిన మొత్తం ఫీజును ప్రభుత్వం చెల్లిస్తుంది. అంతేకాకుండా, కార్పొరేట్ ఎడ్యుకేషన్ స్కీమ్ క్రింద ప్రభుత్వం చదివిస్తున్న విద్యార్థులకు కూడా మొత్తం ఫీజు రియంబర్స్‌మెంటుకు సంబంధించిన మొత్తం ప్రభుత్వమే భర్తిస్తుంది. అలాగే గవర్నమెంటు ఇన్స్టిట్యూషన్స్‌లో చదువుకున్న విద్యార్థులకు కూడా మొత్తం ఫీజును ప్రభుత్వమే కడుతుంది. ఈ విధంగా బలహీల వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం, విద్యాపరంగా బీసీలను ముందుకు తీసుకుపోయే ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమని, గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ నెం.2963 (104) మినిస్టర్ ఫర్ సోషల్ వెల్ఫేర్..**

(ఈ దశలో వైఎస్ఆర్‌సిపికి చెందిన సభ్యులు తమ నాయకుడికి మాట్లాడే అవకాశం ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరుతూ వెల్‌లోకి వచ్చారు.)

**ప్రశ్న నెం.2963 (104)**

**సర్వశ్రీ కె.శ్రీనివాసులు, కె.సంజీవయ్య, కె.జోగులు, కె.నారాయణస్వామి, ఎం.సునీల్ కుమార్, ఎమ్మెల్యేలు.**

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) 2016–17 లో సాంఘిక సంక్షేమ శాఖకు కేటాయించి, విడుదల చేసిన నిధుల మొత్తం ఎంత?

ఆ) 2014–15, 2015–16 ఆర్థిక సంవత్సరాలలో సాంఘిక సంక్షేమ శాఖకు కేటాయించిన నిధుల మొత్తం, విడుదల చేసిన నిధుల మొత్తం ఎంత?

ఇ) అందులో ఖర్చు చేసిన నిధుల మొత్తం ఎంత?

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ రావెల కిశోర్ బాబు)**

అ,అ మరియు ఇ) 2014-15, 2015-16, 2016-17 సంవత్సరాలలో సాంఘిక సంక్షేమ శాఖకు సంబంధించి నిధుల కేటాయింపు, విడుదల, వ్యయానికి సంబంధించిన సమాచారాన్ని ఈ క్రింద ఇవ్వడమైయింది.

i) 2014-15 ఆర్థిక సంవత్సరంలో రూ.3287.38 కోట్లను కేటాయించడమైంది. రూ.2531.09 కోట్లను విడుదల చేయడమైంది. రూ.2244.07 కోట్లను ఖర్చు చేయడమైంది.

ii) 2015-16 ఆర్థిక సంవత్సరంలో రూ.2696.58 కోట్ల మొత్తాన్ని కేటాయించడమైంది. రూ.2339.20 కోట్లను విడుదల చేయడమైంది. రూ.2129.13 కోట్లను ఖర్చు చేయడమైంది.

iii) 2016-17 ఆర్థిక సంవత్సరంలో రూ.3236.05 కోట్లను కేటాయించడమైంది. రూ.2688.69 కోట్లను విడుదల చేయడమైంది. ఇప్పటి వరకు రూ.1971.96 కోట్లను ఖర్చు చేయడమైంది.

ఈ భారతదేశంలో ఇవాళ ఎస్సీ ఎస్టీ సబ్-ప్లాన్ కానీ, ఎస్సీలకు అలాట్ చేసిన బడ్జెట్ గానీ, నూటికి నూరు శాతం ఖర్చు పెట్టడంలో భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొదటి స్థానంలో ఉంది. మా ప్రభుత్వం దళిత గిరిజనుల సంక్షేమానికి కట్టుబడిన ప్రభుత్వం. ఏవైతే బడ్జెట్ అలొకేషన్స్, Proportion to the population అలాట్ చేయడమే కాకుండా, చిత్తశుద్ధితో నూటికి నూరు శాతం ఖర్చు పెడుతూ, వారి అభ్యున్నతికి, వారి ప్రగతికి, వారి సంక్షేమానికి చిత్తశుద్ధితో పాటుపడుతున్నాము.

10.20 a.m.

**శ్రీ రావెల్ల కిశోర్‌బాబు (ప్రత్తిపాడు)**: ఇవాళ ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ గానీ, ఎస్సీ లకు కేటాయించిన బడ్జెట్ నిధులను గానీ నూటికి నూరు శాతం వారి సంక్షేమానికి ఖర్చు చేయడంలో భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉంది. మా ప్రభుత్వం దళిత, గిరిజనుల సంక్షేమానికి కట్టుబడినటువంటి ప్రభుత్వం.

(ఆ సమయంలో పోడియం దగ్గర ఉన్నప్రతిపక్షపార్టీ సభ్యులు మా ప్రతిపక్షనాయకుడికి ఫీజు రీఎంబర్స్‌మెంట్‌పై మాట్లాడే అవకాశం ఇవ్వండి సార్ అంటూ గౌరవ సభాపతిని నినాదాలు చేస్తూ కోరారు)

**MR. SPEAKER:** No........ Please go back to your seats.

**శ్రీ రావెల్ల కిశోర్‌బాబు**: ఏదైతే బడ్జెట్ కేటాయింపు ఉందో, proportion to population పద్ధతిన కేటాయించడమే గాకుండా చిత్తశుద్ధితో నూటికి నూరు శాతం ఖర్చుపెడుతూ, వారి యొక్క అభ్యున్నతికి, వారి యొక్క ప్రగతికి, సంక్షేమానికి మా ప్రభుత్వం చిత్తశుద్ధితో పాటుపడుతోంది.

(ఆ సమయంలో ప్రతిపక్షపార్టీ సభ్యులు పోడియం వద్దే నిల్చున్నారు)

**మిస్టర్ స్పీకర్:** కొరముట్ల శ్రీనివాసులు గారు........ సంజీవయ్య గారు........... కంభాల జోగులు గారు........... నారాయణ స్వామి గారు............ సునీల్ కుమార్ గారు..........

**MR. SPEAKER:** Question No. 3090 (105) Minister for Municipal Administration............

(ఆ సమయంలో పోడియం వద్ద ఉన్న శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి గారు సార్, ఫీజు రీఎంబర్స్‌మెంట్ పైన ప్రతిపక్షనాయకుడు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వండి. సార్, మైక్ ఇవ్వండి అని అన్నారు)

ముందు మీరు వెళ్లి కూర్చోండి . దయచేసి మీరు కూర్చోండి.

**ప్రశ్న నంబర్: 3090 (105)**

**సర్వశ్రీ వనమాడి వెంకటేశ్వరరావు,**

**వేగుళ్ల జోగేశ్వరరావు,**

**ఆలపాటి రాజేంద్రప్రసాద్,**

**శ్రీరామ్ రాజగోపాల్, ఎమ్మెల్యేలు.**

గౌరవనీయులైన పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో అమృత్ పథకం క్రింద ఎంపిక చేయబడిన పట్టణాల సంఖ్య ఎంత;

ఆ) అమృత్ పథకంలో భాగంగా పట్టణాలలో కల్పించనున్న సౌకర్యాల వివరాలు ఏమిటి?

**<u>గౌరవ పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ (శ్రీ పి. నారాయణ) మంత్రి గారి సమాధానం:</u>**

అ) రాష్ట్రంలో "అమృత్" పథకం క్రింద 32 యుఎల్‌బి లను ఎంపిక చేయడమైనది.

ఆ) అమృత్ పథకం ప్రకారం యుఎల్‌బిలలోని పౌరులకు కల్పించనున్న సౌకర్యాలు ఈక్రింది విధంగా ఉన్నాయి:

1. నీటి సరఫరా: అవసరమైన నీటి సరఫరా వ్యవస్థను సమకూర్చడం హౌస్ సర్వీస్ కనెక్షన్లను కల్పించడం.
2. సెవరేజ్ & సెప్టేజ్ నిర్వహణ: సెవరేజ్ నెట్ వర్క్ అందుబాటులో ఉన్నచోట హౌస్ సర్వీస్ కనెక్షన్లను, సెవరేజ్ నెట్‌వర్క్ అందుబాటులో లేనిచోట సెప్టేజ్ నిర్వహణ సదుపాయంతో మురుగునీటి శుద్ధి ప్లాంట్‌లను (ఎస్‌టిపిలు) కల్పించడమవుతుంది.
3. వరద నీటి పారుదల నెట్‌వర్క్.
4. పార్కులు & పచ్చిక మైదానాల అభివృద్ధి.

* **

(ఆ సమయంలో ప్రతిపక్షపార్టీ సభ్యులు పోడియం వద్ద నిల్చొని సభకు అంతరాయం కల్గించసాగారు)

**మిస్టర్ స్పీకర్:** దయచేసి కూర్చోండి.

**శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి(రాయచోటి):** (మైక్ లేకుండా పోడియం వద్ద నుంచి ) అధ్యక్షా, బి.సి. విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీఎంబర్స్‌మెంట్ గురించి మాట్లాడేందుకు ప్రతిపక్షనాయకుడికి మైక్ ఇవ్వండి సార్. .......

**MR. SPEAKER:** That Question is over. We are in next Question. ఇప్పుడు మనం next Question లో ఉన్నాం. Please, go back to your seats...........

(ఆ సమయంలో బి.సి.ల ద్రోహి..... చంద్రబాబు" అంటూ ప్రతిపక్షసభ్యులు పోడియం దగ్గర నిల్చొని నినాదాలు చేయసాగారు)

Yes, Vanamadi Venkateswara Rao garu............

(నినాదాల కొనసాగింపు)

**శ్రీ వనమాడి వెంకటేశ్వరరావు (కాకినాడ సిటి):** అధ్యక్షా, ఏదైతే ఈరోజున ప్రతి పేదవాడికి........

**మిస్టర్ స్పీకర్:** ప్లీజ్, ముందు వినండి. Listen, please.......

(ప్రతిపక్షపార్టీ సభ్యులు పోడియం వద్ద నిల్చొని ప్రతిపక్షనాయకుడికి మాట్లాడేందుకు మైక్ ఇవ్వండి అని అన్నారు)

దయచేసి వినండి. అపొజిషన్ లీడర్ ప్రతి క్వశ్చన్‌లో మాట్లాడాలంటే కుదరదండి. Please, listen. క్వశ్చన్ మీది కాదు. అయినా మీ సభ్యుల్లో ఒకరు మాట్లాడారు. అయినా కూడా మీలో ఒకరు మాట్లాడారు. తరువాత నెక్స్ట్ క్వశ్చన్‌కు వెళ్లాం. ఇదెక్కడి పద్ధతండి? ప్రతి ప్రశ్నలో మీరు మాట్లాడాలంటే కుదరదండి. నో, మీరు మాట్లాడారు కదా! No......... please............ Yes, Vanamadi Venkateswara Rao garu...........

(ప్రతిపక్షపార్టీ సభ్యుల నినాదాలు కొనసాగింపు సభకు అంతరాయం)

**శ్రీ వనమాడి వెంకటేశ్వరరావు:** అధ్యక్షా, అమృత్ పథకం ద్వారా ప్రతి పేదవాడికి మంచినీళ్లు అందించాలనే ఆలోచనతో ఏదైతే ప్రభుత్వం ప్రవేశపెట్టిందో ఈ పథకం చాలా అద్భుతమైనటువంటి పథకం.

బ్రదర్స్, మీరు కూడా ఇది వినాలి. పేదవాడి పథకం ఇది. పేదవాడికి మంచినీళ్లు ఇచ్చే పథకం. కాబట్టి మీరు కూడా ఇది వినాలి. ఈ పథకం కోసం మీ మీ నియోజకవర్గాల్లోని ప్రజానీకం ఎదురుచూస్తోంది. బ్రదర్ వినాలి. మీ మీ గ్రామాల్లో కూడా పేద ప్రజానీకం మంచినీటి కోసం ఆశతో ఎదురుచూస్తున్నారు. రూ.200/- లకు మంచినీటి కుళాయి కనెక్షన్ అమృత్ పథకం ద్వారా వస్తోంది. కేవలం రూ.200/- లకు మంచినీటిని ఇచ్చే పథకం ఇది. మీరు కూడా ఈ పథకాన్ని ఉపయోగించుకోవాలి.

(ప్రతిపక్షపార్టీ సభ్యుల నినాదాలు కొనసాగింపు సభకు అంతరాయం)

అధ్యక్షా, ఈరోజున అమృత్ పథకం ఏదైతే ఉందో, దీని ద్వారా ప్రతి పేదవాడికి రూ.200/-లకు ఇంటికి కుళాయి కనెక్షన్ ఇచ్చే విధంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టి అమలుపర్చడం జరుగుతోంది. అందు నిమిత్తం ఈ ప్రభుత్వాన్ని నేను అభినందిస్తున్నాను. అయితే, ఈరోజున మన కాకినాడ నగరాన్ని చూసుకున్నట్లైతే రూ.42.00 కోట్ల నిధులతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతోందని గౌరవ మంత్రి గారు చెప్పడం జరిగింది.

**MR. SPEAKER:** Please, go back to your seats........

**శ్రీ వనమాడి వెంకటేశ్వరరావు (కాకినాడ నగరం)**: అధ్యక్షా, అంటే రూ.42.00 కోట్లతో ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలుచేస్తోన్న ఈ అమృత్ పథకం సుమారు 113 కిలోమీటర్ల దూరం పైప్‌లైన్ వేసి, సుమారు 20 వేల మంది పేద కుటుంబాలకు కేవలం రూ.200/- లు చెల్లిస్తే మంచి నీళ్లు ఇచ్చే పథకం ఇది. ఈ పథకాన్ని ప్రవేశపెట్టి అమలుపరుస్తున్నందుకు గానూ ముందుగా ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఈరోజున చాలా సంతోషం కల్గుతోంది. అనేక ప్రాంతాలు తిరుగుతూ ప్రజలతో మమేకమైనప్పుడు చాలా సంతోషంతో ప్రజలు కనిపిస్తున్నారు. ప్రతి పేదవాడు కూలీపనికి వెళ్తుంటాడు. కూలీపనికి వెళ్లి పని ముగించుకుని ఇంటికి తిరిగివచ్చిన తరువాత తాగడానికి నీళ్లులేకుంటే చాలా ఇబ్బంది పడే పరిస్థితులను మనం చూశాం. అలాంటి పేదవాడికి ఈరోజున రూ. 200/- లకు కుళాయి కనెక్షన్‌ను ప్రభుత్వం ఇస్తున్నందుకు ప్రజలు చాలా సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారు. అయితే, ఈ సందర్భంగా గౌరవమంత్రి గారికి తెలియపర్చేదేమిటంటే, ఇవాళ ఏదైతే ఈ అమృత్ పథకం ద్వారా 20 వేల మందికి కుళాయి కనెక్షన్స్ పెరుగుతున్నాయో ముఖ్యంగా మా కాకినాడ నగరంలో చూసుకున్నట్లైతే గతంలో 36 వేల మంచినీటి కుళాయి కనెక్షన్స్ ఉండేవి. అయితే, మనకు ఇప్పుడు ఈ అమృత్ పథకం వల్ల కొత్తగా మరో 20 వేల మంచి నీటి కుళాయి కనెక్షన్స్ పెరిగాయి కాబట్టి అందుకు తగ్గట్టుగా స్టోరేజ్ ట్యాంక్స్‌ను మనం సమకూర్చుకోవల్సిన అవసరముంది. పెరుగుతున్న కుళాయి కనెక్షన్స్‌ను బట్టి స్టోరేజ్ ట్యాంక్స్‌ను మనం సమకూర్చుకోగల్గితేనే భవిష్యత్తులో ఈ పథకం ఉపయోగంలోకి వస్తుంది కాబట్టి దాని నిమిత్తం కూడా ల్యాండ్ అక్విజిషన్ చేసి స్టోరేజ్ ట్యాంక్స్ కట్టుకునే విధంగా ప్రభుత్వం ఆలోచన చేయాలని మీ ద్వారా గౌరవ మంత్రివర్యులకు విజ్ఞప్తి చేసున్నాను. అదే విధంగా ఈరోజున ఈ పథకం ఏ విధంగా ప్రవేశపెడుతున్నామో అందుకు తగ్గట్టుగా సత్వరమే టెండర్లు పిలిచి స్టోరేజ్ ట్యాంకుల ఏర్పాటు ప్రక్రియను పూర్తిచేయాలని నేను మీ ద్వారా గౌరవ మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

(ప్రతిపక్షపార్టీ సభ్యుల నినాదాలు కొనసాగింపు సభకు అంతరాయం)

**మిస్టర్ స్పీకర్**: దయచేసి మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. Yes, Gana Babu garu.........

**శ్రీ పి.జి.వి.ఆర్. నాయుడు** (గణబాబు) **(విశాఖపట్టణం వెస్ట్)**: అధ్యక్షా, చాలా మంచి స్కీమ్ అమృత్ పథకం అనేది. విశాఖపట్టణం నగరానికి కూడా ఆ పథకాన్ని ఇంక్లూడ్ చేసినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

**మిస్టర్ స్పీకర్:** దయచేసి మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. ఇదెక్కడి పద్ధతండి? No.......

**శ్రీ పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు):** అధ్యక్షా, ఈ పథకం క్రింద పనులకు గానూ రూ. 154.00 కోట్లతో టెండరు ప్రక్రియ జరుగుతోంది. గతంలో పిలిచిన టెండర్ల సందర్భంగా సరైన క్వాలిఫైడ్ కాంట్రాక్టర్ టెండర్ నందు పాల్గొననందున టెండర్ ప్రక్రియ క్యాన్సిల్ అయినట్టుగా ఉంది. త్వరలో టెండర్‌ను పిలిచి ఆ వర్క్‌ను మొదలుపెట్టాలి. ముఖ్యంగా పేదవాళ్లు కొండ వ్యాలి ప్రాంతంలో నివసిస్తున్నారు. ఇంటి కుళాయి కనెక్షన్ కావాలంటే రూ. 1,200/- ల నుంచి గతంలో వసూలు చేయడమనేది జరిగేది. కానీ, అమృత్ పథకం వచ్చిన తరువాత పేదవాడికి రూ. 200/- లకే మంచి నీటి కుళాయి కనెక్షన్ ఇచ్చే కార్యక్రమం కాబట్టి ప్రతి పేదవాడు అటువైపుకు విశాఖపట్టణంలో ఎదురుచూస్తున్నాడు. ముఖ్యంగా మంచినీటి కుళాయి కనెక్షన్స్ మాత్రమే గాకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టమ్ ఏర్పాటును కూడా ఈ అమృత్ స్కీమ్‌లో చేర్చినట్లైతే బాగుంటుంది. విశాఖపట్టణంలో ఆల్‌రెడి మూడు సివరేజ్ ప్లాంట్ల నిర్మాణం పూర్తి అయింది. అందులో రెండు ప్లాంట్లు ముఖ్యంగా 38 M.L.D. సామర్థ్యంలో ఉన్నటువంటి ఓల్డ్ టౌన్‌లో గానీ, ముడసరవలసలో గానీ ఉన్నటువంటి రెండు సివరేజ్ ప్లాంట్లను కూడా ఫంక్షన్‌లోకి తీసుకువచ్చాం. 194 M.L.D. సామర్థ్యంలో ఒక పెద్ద సివరేజ్ ప్లాంట్ నిర్మాణాన్ని నరవలో పూర్తిచేయడం జరిగింది. అది ట్రైల్‌రన్‌లో ఉంది. ఇప్పుడది ఫంక్షన్‌లోకి రావాలంటే హౌస్ కనెక్షన్స్ ఇంకా విశాఖపట్టణంలో ఇవ్వలేదు. హౌస్‌కనెక్షన్స్ కూడా ఇచ్చి ఈరోజున ఆ కార్యక్రమాన్ని నిర్వహించాలంటే అదనంగా మరల రూ. 300.00 కోట్లు అవసరమవుతాయి. గతంలో రూ.244.00 కోట్లతో దాని నిర్మాణాన్ని పూర్తి చేయడం జరిగింది. కానీ, ఆ ప్లాంట్ విశాఖపట్టణం నగరానికి చాలా అవసరం. ఈరోజున గౌరవ ముఖ్యమంత్రి గారు విశాఖ నగరాన్ని చాలా సుందర నగరంగా తీర్చిదిద్దుతున్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థలో ఈరోజున ఈ అమృత్ స్కీమ్‌ను ఆధారంగా తీసుకుని కోట్లాది రూపాయలు మనం శాంక్షన్ చేసుకునే అవకాశం ఉంది కాబట్టి ఆ ప్రాజెక్టు ప్రస్తుతం ఈ స్కీమ్‌లో ఇంక్లూడ్‌కాలేదు. గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. ఈరోజున హౌస్ కనెక్షన్స్ ఇచ్చేటటువంటి డి.పి.ఆర్.ను తయారుచేసుకుని త్వరలోనే ప్రభుత్వం అందు నిమిత్తం కూడా శాంక్షన్స్ ఇచ్చే విధంగా మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

(ప్రతిపక్షపార్టీ సభ్యుల నినాదాలు కొనసాగింపు సభకు అంతరాయం)

**మిస్టర్ స్పీకర్:** ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారు............

**శ్రీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ (తెనాలి):** అధ్యక్షా, ఇది ఒక మంచి ప్రాజెక్టు. అయితే, ఈ ప్రాజెక్టులో కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం లోకల్ బాడీస్ యొక్క భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టును, ఈ పథకాన్ని అమలుచేయడం జరుగుతోంది. మంత్రి గారిని మీ ద్వారా అడిగేదేమిటంటే, లోకల్‌బాడీస్ దగ్గర నిధులు లేకపోయినట్లైతే ఈ ప్రాజెక్టును అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత తీసుకుని ఈ పథకాన్ని అమలుచేసే విధానమేమైనా ఉందా అని మీ ద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

(ప్రతిపక్షపార్టీ సభ్యుల నినాదాలు కొనసాగింపు సభకు అంతరాయం)

**MR. SPEAKER:** It is not a proper way. This is not a proper way. Please, go back to your seats..........

**శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్:** అంతేకాకుండా ఈ అమృత్ పథకం క్రింద **2015-16** సంవత్సరంలో ఎన్ని నిధులు కేటాయించబడ్డాయి? అదే విధంగా **2016-17** సంవత్సరానికి ఈ అమృత్ పథకం క్రింద ఎంత మొత్తంలో నిధులు కేటాయించబడ్డాయి? తద్వారా ఎన్నిప్రాజెక్టులు చేపట్టబడ్డాయి? అదే విధంగా **2017-18** సంవత్సరానికి ఈ అమృత్ పథకానికి ఎన్ని నిధులు మంజూరు చేయబోతున్నారు? ఎన్ని ప్రాజెక్టులను చేపట్టబోతున్నారు? ఈ పథకం కేవలం ఒక మంచి నీటి కుళాయి కనెక్షన్స్‌కు మాత్రమే పరిమితమై ఉందా? మిగతా పథకాలకు కూడా పట్టణాలను సుందరీకరించడానికి గానూ మీరేదైనా సివరేజ్ సప్లై ట్యాంక్స్‌ను ఏర్పాటు చేసే నిమిత్తం కూడా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతను తీసుకుని లోకల్‌బాడీస్‌లో నిధులు లేకపోతే అందు నిమిత్తం ఏమైనా సహాయం చేసే విధానేమైనా మంత్రివర్యులు చేపడుతున్నారా అని నేను మీ ద్వారా అడుగుతున్నాను.

(ప్రతిపక్షపార్టీ సభ్యుల నినాదాలు కొనసాగింపు సభకు అంతరాయం)

**మిస్టర్ స్పీకర్:** మినిస్టర్ గారు........

**శ్రీ పి.నారాయణ:** అధ్యక్షా, ఈ అమృత్ స్కీమ్‌లో **2015-16** సంవత్సరానికి గానూ 61 వర్క్సును ప్రభుత్వం టేకప్ చేయడం జరిగింది. అందుకు గాను రూ. 804.46 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేయడం జరిగింది.

**10.30 am**

(అప్పటికే పోడియం ముందున్న ప్రతిపక్ష పార్టీ సభ్యులు "బీ.సీల ద్రోహి చంద్రబాబు" "బీ.సీల ద్రోహి చంద్రబాబు" అంటూ నినాదాలు చేయసాగారు.)

(పోడియం ముందున్న ప్రతిపక్షపార్టీ సభ్యులు తెలంగాణా శాసనసభలో చూడండి సార్ ప్రతిపక్షం మాట్లాడేందుకు ఎంత సమయం ఇస్తున్నారో అన్నారు. "బీ.సీల వ్యతిరేక ప్రభుత్వం నశించాలి", "బీ.సీల వ్యతిరేక ప్రభుత్వం నశించాలి" అంటూ నినాదాలు కొనసాగింపు)

(ఈ సందర్భంలో పోడియం ముందున్న ప్రతిపక్ష సభ్యులు శ్రీ కె.నారాయణ స్వామి నెల్లూరులో సైన్స్ పేపర్ లీక్ అయింది సార్ అన్నారు. పోడియం ముందున్న సభ్యులు నిరీక్షణ, నిరీక్షణ, అన్నారు.)

**మిస్టర్ స్పీకర్ :** మంత్రిగారూ..

శ్రీ పి. నారాయణ : అధ్యక్షా అమృత్ స్కీమ్‌లో 2015–16కు 61 పనులను చేపట్టాము. వాటి కాస్ట్ 804.46 కోట్లు అదేవిధంగా 2016–20 కి 127 పనులకు గాను 222.31కోట్లు బడ్జెట్ ఇవ్వడం జరిగింది. గౌరవ సభ్యులు అడిగినట్లు వెంకటేశ్వర రావు గారు అడిగారు సేవరేజ్ ట్యాంక్స్.. దానిని కచ్చితంగా పరిశీలిస్తాం.

(**"**షేం. షేం**"**.. **"**ఉయ్ వాంట్ జస్టిస్**"**, **"**ఉయ్ వాంట్ జస్టిస్**"** **"**బీ.సీల వ్యతిరేక ప్రభుత్వం నశించాలి**"**, **"**బీ.సీల వ్యతిరేక ప్రభుత్వం నశించాలి**"** అంటూ పోడియం ముందున్న ప్రతిపక్ష సభ్యులచే నినాదాలు కొనసాగింపు )

అదే విధంగా కన్నా బాబు గారు హౌస్ కనెక్షన్సను ఇవ్వమని అడిగారు అది కచ్చితంగా ఇస్తున్నాం. లోకల్ బాడీస్‌కు నిధులు లేకపోతే ఎలా చేస్తుందని గౌరవ సభ్యులు అడిగారు దానిని కచ్చితంగా ప్రభుత్వం పరిశీలిస్తుందని అమృత్ స్కీమ్‌ను పర్ఫెక్ట్‌గా అమలు చేస్తామని తమకు తెలియజేసుకుంటున్నాను.

**MR.SPEAKER:** Question No.3218 is postponed at the request of the Member.

Question No.3026 (107), Minister for Panchayat Raj.(As there was no response at that moment, Hon'ble the Speaker called the next question on the list) Question No.3076..

<u>ప్రశ్న నంబరు 3076 (108)</u>

**సభ్యులు**

**శ్రీ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి.**

**గౌరవనీయులైన పంచాయితీ రాజ్ మరియు గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి గారు దయ చేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః**

**ఎ** ) మాచర్ల నియోజకవర్గంలో తీవ్రమైన త్రాగునీటి ఎద్దడి ఉన్నదన్న విషయం వాస్తవమేనా ?

బి ) అయితే ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి ?

సి) రానున్న వేసవికాలంలో త్రాగునీటి ఎద్దడిని తీర్చడానికి ప్రభుత్వం ఏవైనా ప్రణాళికలు రూపొందించిందా, అయితే ఆ వివరాలు ఏమిటి ?

**<u>పంచాయితీరాజ్ మరియు గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి శ్రీ నిమ్మకాయల చినరాజప్ప గారి సమాధానం ః</u>**

**<u>ఎ</u>** ) ప్రస్తుతం మాచర్ల నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలు త్రాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నాయి.

బి ) **23-03-2017** తేది నాటికి ఆరు ( 6 )జనావాసాలకు 17 ట్యాంకర్ ట్రిప్‌లు (124 కె.ఎల్ ) తో త్రాగు నీటి సమస్యను ఎదుర్కొంటున్నాయి. ఒక జనావాసానికి త్రాగు నీటిని సరఫరా చేయడానికి 2 ప్రైవేటు బోర్‌వెల్స్‌ను అద్దెకు తీసుకోవడమయింది.

సి ) త్రాగునీటి కొరత ఉన్న ప్రాంతాలలో రానున్న వేసవిలో సమస్యను నివారించడానికి సమస్యాత్మక జనవాసాలను తగు విధంగా గుర్తిస్తూ ట్యాంకర్లతోనూ, ప్రైవేటు వనరులను అద్దెకు తీసుకోవడం, బోరుబావులను శుభ్రపరచడం/ లోతు చేయడం ద్వారానూ త్రాగునీటిని రవాణా చేయడం వంటి సత్వర చర్యలను చేపట్టడం కోసం రూ.192.87 లక్షల మొత్తానికి సంబంధించిన వేసవి ఆగంతుక కార్యాచరణ ప్రణాళికను రూపొందించడమయింది.

**మిస్టర్ స్పీకర్ :** పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గారూ.. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గారూ.. Question No.3026 Minister for I&PR & Information Technology& Culture on behalf of the Chief Minister.

<u>ప్రశ్న నంబరు 3026(107)</u>

సభ్యులు

**శ్రీ మోదుగుల వేణుగోపాల రెడ్డి , ఎమ్మెల్యే**

**గౌరవనీయులైన సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియజేస్తారా :**

ఎ) సినిమా/సాంస్కృతిక కళాకారుల కోసం కొత్తగా ఒక సంక్షేమం/పింఛను పథకాన్ని ప్రవేశపెట్టాలని ప్రభుత్వం ప్రతి పాదిస్తున్నదా, అయితే ఆ వివరాలు ఏమిటి?

బి) ఆంధ్రప్రదేశ్‌లో అట్టి కళాకారులకు ఏదేని ఆర్థిక సహాయం, గ్రాంటు లేదా పింఛన్‌ను సమకూర్చడమయిందా, అయితే గత మూడు సంవత్సరాల్లో సంవత్సరం వారీగా పంపిణీ చేసిన పింఛను మొత్తం వివరాలతోపాటు అందుకు సంబంధించిన వివరాలేమిటి ?

సి) సదరు పథకం క్రింద కళాకారుల కోసం పింఛను మొత్తాన్ని పెంచాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నదా ? అయితే అందుకు సంబంధించిన వివరాలేమిటి?

డి) కళాకారుల పింఛను పథకం మరియు సంక్షేమనిధికి సంబంధించిన అర్హత విషయంలో ప్రమాణాలను సడలించాలని కోరుతూ ప్రభుత్వానికి ఏదేని విజ్ఞాపన అందిందా, అయితే వాటికి సంబంధించి ప్రభుత్వ ప్రతిస్పందనతో పాటు అందుకు సంబంధించిన వివరాలేమిటి?

ఇ) రాష్ట్రంలో సినిమా, జానపద కళలు మరియు సంస్కృతిని అభివృద్ధి చేసి ప్రోత్సహించడానిక ఏదేని పరిశోధనా సంస్థను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నదా, అయితే అందుకు సంబంధించిన వివరాలేమిటి మరియు సదరు సంస్థను ఎప్పటిలోగా ఏర్పాటు చేసే అవకాశం ఉన్నదా.

( ప్రతిపక్ష సభ్యులచే నినాదాలు కొనసాగింపు )

<u>సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పల్లె రఘునాథరెడ్డి గారి సమాధానం.</u>

ఎ ) భాష, సాంస్కృతిక శాఖ కళలు మరియు సంస్కృతిక సేవలందించిన వృద్ధ కళాకారులకు ఇప్పటికే పింఛన్లను మంజూరు చేస్తున్నది.

బి ) వృద్ధ కళాకారులకు నెలకు రూ.1500/–ల పింఛను మొత్తాన్ని మంజూరు చేయడమయింది.

2014–15 –5,500ల మంది పింఛనుదారులకు నెలకు రూ.500/– ల చొప్పున,

2015–16 –5,800ల మంది పింఛనుదారులకు నెలకు రూ.1500/–ల చొప్పున

2016–17 – 6,200ల మంది ఫింఛనుదారులకు నెలకు రూ.1500/–ల చొప్పున

సి ) గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గారు ప్రకటించిన విధంగా, 2015, జనవరి నుండి వృద్ధ కళాకారుల పింఛన్‌ను నెలకు రూ.500/–ల నుండి రూ.1500/–ల వరకు ప్రభుత్వం ఇది వరకే పెంచింది.

డి ) లేదండి

ఇ ) లేదండి

అయినప్పటికీ కూడా గిరిజన పరిశోధనా శిక్షణా మిషన్ విశాఖపట్నంలో ఏర్పాటు చేయడం అయినది. ఇది పూర్తిగా సాంస్కృతిక శాఖ నుండి కాకుండా గిరిజన సంక్షేమ శాఖ నుండి ఏర్పాటు చేయడం జరిగింది. గిరిజన సాంస్కృతి, సంప్రదాయాలమీద పరిశోధనా మరియు మ్యూజియం కోసం దీనిని ఏర్పాటు చేయడం అయినది.

(ప్రతిపక్ష సభ్యులచే నినాదాలు కొనసాగింపు )

**మిస్టర్ స్పీకర్ :** మోదుగుల వేణుగోపాల్ రెడ్డి గారూ..

SRI M. VENUGOPAL REDDY: He is not paid for his labour and for his vision. ఈరోజు కళాకారులు, చరిత్ర నుండి భవిష్యత్తు తీసుకోవాలంటే కళలు లేకపోతే చరిత్రను మరచిపోతున్నటువంటి విషయాలను చూస్తున్నాం. ఈరోజు నేను మంత్రి గారిని నేరుగా అడుగుతున్నాను, ఈరోజు సెంట్రల్ గవర్నమెంట్ RTS Pension Scheme and Welfare Fund నుండి రూ.3500/– ఇస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రూ.500/–ల పెన్షన్‌ను గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఆ పెన్షన్ మొత్తాన్ని రూ.1500/–లకు పెంచారు. మొత్తం రూ.5000/–లు చొప్పున మీరు ఎంతమందికి ఇస్తున్నారు. ఈరోజు పార్లమెంట్‌లో అడిగిన ప్రశ్నకు కల్చరల్ మినిస్టర్ గారు చెప్పిన సమాధానం రూ.3500/– ల పింఛన్ ఈరోజు 275 మందికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇస్తున్నారు. రాష్ట్రంలో పింఛన్ తీసుకునే వారు ఏదైనా కాని అప్‌డేటెడ్ ఎల్ఐసీ ద్వారా వాళ్లకు ఇవ్వాలని నిశ్చయించారు. రూ.3500/–లకు ఆంధ్రప్రదేశ్ కాంట్రిబ్యూషన్ రూ.1500/–లు కలిపి వెరసి రూ.5000/–లు

ఎంత మందికి ఇస్తున్నారో తెలియజేయవలసిందిగా మంత్రి గారిని తమ ద్వారా కోరుతున్నాను. దానితోపాటు 2012-17. 12వ పంచవర్ష ప్రణాళికలో రూ.92 కోట్ల రూపాయలు సెంట్రల్ గవర్నమెంట్‌లో ఈ యొక్క పెన్షన్‌కు కేటాయింపులు జరుపగా, మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఏమన్నా ప్రతిపాదనలు సెంట్రల్ గవర్నమెంట్‌కు పంపించబడ్డాయా, వివరాలను సభముందు ఉంచాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

దానితోపాటు రాబోయే రోజులలో కళాకారులకు రాయితీలు ఏమన్నా ఇవ్వదలచుకున్నారా ముందుగా ఒక గుర్తింపు కార్డులు లేనందున కళాకారులు చాలా సఫర్ అవుతున్నారు. ఐడెంటిటీ కార్డులు ఇచ్చే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? కళాకారులకు ఏపిఎస్ఆర్‌టిసి ప్రయాణ ఛార్జీలలో కన్‌సెషన్ ఇచ్చినట్లైతే కళాకారులను ప్రోత్సహించినట్లౌతుందనే భావన నాలోఉంది. అటువంటి ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా ఉందా ? గవర్నమెంట్ ఆర్గనైజేషన్స్ నడుస్తున్నటువంటి ఆడిటోరియంలలో కళాకారులకు యాభై శాతం కన్‌సెషన్స్ ఇచ్చే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? ఈరోజు తెలుగు భాషా సంఘం స్థానంలో తెలుగు భాషా ప్రాధికార సంస్థను ఏర్పాటు చేస్తున్నారు, అలాగే అకాడమిలను ఏర్పాటు చేస్తున్నట్లు గవర్నరు గారి ప్రసంగంలో క్లారిటీగా చెప్పారు తెలుగు భాషా ప్రాధికార సంస్థ వలనగాని, అకాడమిల వలన గాని కళాకారులకు ఒరిగేది ఏమైనా ఉందా? అలాగే ఇందిరాగాంధీ మెమోరియల్ ట్రస్ట్ న్యూఢిల్లీ ద్వారా ట్రైబల్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ పెయింటింగ్స్ కోసం స్టయిఫండ్ ఇస్తూన్నామన్నారు. ముఖ్యంగా గిరిజనులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గిరిజనుల యొక్క కళలు, ప్రాచుర్యాలను, పాటలను ప్రోత్సహించేందుకు... ఇవన్నీ పురాతన కాలం నుండి వచ్చిన కళలు.. ఆ సంస్కృతిని భావి తరాలకు అందించేందుకు కళలను, కళాకారులను కాపాడవలసిన బాధ్యత మంత్రి గారిపై ఉంది. అందుచేత మంత్రి గారిని నేను నేరుగా అడుగుతున్నాను ముఖ్యంగా సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చే రూ.3500/-ల స్కీమ్‌ను ఆంధ్రప్రదేశ్‌లో మీరు ఇచ్చేటువంటి 5500,5800,6200 మంది పింఛనుదారులకు 2014-15, 15-16, 2016-17 సంవత్సరాల్లో ఇస్తున్నటువంటి పెన్షన్‌ను సెంట్రల్ గవర్నమెంట్ స్కీమ్‌తో పెంచడానికి మీ ప్రయత్నాలు ఏమైనా జరుగుతున్నాయా అని అడుగుతున్నాను.

**మిస్టర్ స్పీకర్ :** మంత్రి గారూ..

**శ్రీ పల్లె రఘునాథరెడ్డి (పుట్టపర్తి):** గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సారథ్యంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం తెలుగు భాష, తెలుగు సంస్కృతి, తెలుగు కళలయెక్క అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తుంది. ఎవరైతే తెలుగు జాతికి వెలుగును ఇచ్చారో, తెలుగు జాతికి స్ఫూర్తిని ఇచ్చారో, తెలుగు జాతి కీర్తి ప్రతిష్టలను ఖండ ఖండాంతరాలకు వ్యాపింపజేశారో అటువంటి మహనీయుల పండుగలను రాష్ట్రపండుగలుగా నిర్వహిస్తున్నామని చెప్పేందుకు ఎంతో గర్వపడుతున్నాను. స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు కాని, అల్లూరి సీతారామరాజు గారు కానీ, గురజాడ అప్పారావు గారు కాని, గుర్రం జాషువా కాని, వివేకానందుని వంటి మహనీయుల ఉత్సవాలను ఎంతో రంగరంగ వైభవంగా నిర్వహిస్తూ ఈ కళలను పరిరక్షించాలనే ఆలోచనతో ముందుకు పోతుంది.

(పోడియం ముందున్న ప్రతిపక్ష సభ్యులచే నినాదాలు కొనసాగింపు )

అంతేకాకుండా తెలుగు పండుగలు అయిన ఉగాది కాని, సంక్రాంతి కాని, దసరా కాని, అటువంటి పండుగలను కూడా తెలుగుదనం ఉట్టిపడే విధంగా నిర్వహించుకోవడం జరుగుతుంది. తెలుగుభాష అభివృద్ధి కోసం, తెలుగు భాషను అధికార భాష అన్నీ స్థాయిలలో అమలు చేయాలనే ఆలోచనతో గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక జి.వోను విడుదల చేశారు. అధికార భాషా సంఘం స్థానం లోనే తెలుగుభాషా ప్రాధికార సంస్థను ప్రారంభించాలని ఆలో చనతో ఈ ప్రభుత్వం ఉంది. తెలుగు భాషా ప్రాధికార సంస్థ అధ్యయన కమిటి జి.వో ఎం.ఎస్. నంబరు 10 ప్రకారం గౌరవ ముఖ్యమంత్రి గారి సూచన మేరకు యువజన అభ్యుదయ పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ ఉత్తర్వు లను జారీ చేసింది.

**10.40 AM.**

(అప్పటికే పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులు సభకు అంతరాయం కలిగిస్తూ, బీసిల ద్రోహి చంద్రబాబు అని, బీసీల వ్యతిరేక ప్రభుత్వం నశించాలని, బీసీలకు అన్యాయం చేసిన ప్రభుత్వం నశించాలని, బీసీల ఫీజు బకాయలు చెల్లించాలని, బీసీల వ్యతిరేకి చంద్రబాబు అని, బీసీ, ఎస్సీల ఫీజు బకాయలు చెల్లించాలని, బీసీలకు అన్యాయం చేస్తున్న ముఖ్యమంత్రి డౌన్ డౌన్ అని, పేద విద్యార్థుల ఫీజుల బకాయిలు చెల్లించాలంటూ నినాదాలు చేయసాగారు.)

దీనిలో నేను ఛైర్మన్ గాను, డిప్యూటీ స్పీకర్ శ్రీ మండలి బుద్ధ ప్రసాద్‌గారు డిప్యూటీ ఛైర్మన్‌గాను, అలాగే శ్రీ పరకాల ప్రభాకర్‌గారు Advisor to Government of Andhra Pradesh, శ్రీ నాగులపల్లి శ్రీకాంత్, సాంస్కృతిక శాఖ కార్యదర్శిగాను, Dr.G.V.Ramakrishna Rao, Director, Archaeology, Dr. Vijay Bhaskar అనే సాంస్కృతిక శాఖ డైరెక్టరు అందర్నీ కలిపి ఒక కమిటీ వేశారు. ఈ కమిటీ రికమెండేషన్స్‌లో, తెలుగు భాష అభివృద్ధి చేయాలంటే తప్పకుండా తెలుగు భాషా ప్రాధికార సంస్థను ఏర్పాటు చేయాలీ, అధికార భాష అన్ని ప్రాంతాల్లోనూ, అన్ని సంస్థల్లోనూ అమలుచేయాలంటే తప్పకుండా ప్రాధికార సంస్థను ఏర్పాటుచేయాలని ప్రభుత్వానికి రికమెండ్ చేశాము.

అంతేకాకుండా, ఇక్కడ అకాడమీల గురించి సభ్యులు అడిగారు. ఈ ఆంధ్రప్రదేశ్ కొన్ని అకాడమీలను ఏర్పాటుచేయాలనే ఆలోచనతో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, ఆంధ్రప్రదేశ్ సంగీత నృత్య అకాడమి, ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమి, అదేవిధంగా లలితకళా అకాడమి, చరిత్ర అకాడమి, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ సాంకేతిక మరియు జానపద కళ అకాడమీని ఏర్పాటుచేయాలి. ఈ అకాడమీలు ఏర్పాటుచేసి పురాతన సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించాలనే ఆలోచనతో ప్రభుత్వం ముందుకుపోతుంది. ఇక్కడ ఒక విషయం చెప్పాలి. ఏ ప్రభుత్వాలైతే కవులూ, కళాకారులను గుర్తుపెట్టుకుంటాయో, అటువంటి ప్రభుత్వాలు తప్పకుండా చిరకాలం మనగలిగినాయి. అందుకే శ్రీకృష్ణదేవరాయలు మరణించి 500సంవత్సరాలు దాటినా ఇప్పట్టికీ గుర్తు

పెట్టుకుంటున్నామంటే ఆయన కళలకు చేసిన సేవ, ఆ కళాకారులకు ఇచ్చిన సత్కారం. ఆ మహానుభావుడు చెప్పిన ఒక విషయాన్ని ఎప్పటికీ గుర్తుపెట్టుకోవాలి.

**"తెలుగు దేల ఎన్న దేశంబు తెలుగేను**

**తెలుగు వల్లభుండ తెలుగొకండ**

**ఎల్ల నృపుల గొల్వ నెరుగవే బాసాడి**

**దేశ భాషలందు తెలుగు లెస్స"**

(ఈ సందర్భంలో పోడియంవద్దనున్న ప్రతిపక్ష సభ్యులు శ్రీ కె.నారాయణస్వామి ముత్యాలు, రత్నాలు, మాణిక్యాలు అని, ప్రతిపక్ష సభ్యులు శ్రీ పోలుబోయిన అనిల్ కుమార్ వహ్వా.. వహ్వా అని, సార్ అంటూ గట్టిగా గౌరవ సభాపతితో అన్నారు)

అన్నట్లు అదే రీతిలో అభినవ శ్రీకృష్ణదేవరాయులు మన చంద్రబాబునాయుడుగారు కూడా తెలుగు భాష అభివృద్ధి కోసం ఒకపక్క అకాడమీలను ఏర్పాటుచేయడమే కాకుండా, ఒక్క పక్క తెలుగు భాష ప్రాధికారతను ఏర్పాటుచేయడానికి అనేక రకమైన చర్యలు తీసుకొంటున్నారు.

అంతేకాకుండా, కేంద్రప్రభుత్వం ఇచ్చే పెన్షన్ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదు. నేరుగా వాళ్లే ఇస్తున్నారు. మనవాళ్లకు రూ.1500 ఇస్తున్నాము, కేంద్రం నుంచి రూ.3,500 లు, కొన్నిచోట్ల రూ.4,000లు కూడా ఇస్తున్నట్లు ఉంది. కేంద్రప్రభుత్వం ఇచ్చే నిధుల్లోంచి ఒక్క పైసా కూడా వృథా చేయకండా చేశాం, అక్కడనుంచి వచ్చే నిధులన్నీ తప్పకుండా తీసుకుంటాం. అదేవిధంగా శాసనసభ్యుల సూచనమేరకు ఇంకా కొన్ని కార్యక్రమాలు **extend** చేస్తామని చెప్పి ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

(నినాదాలు కొనసాగింపు)

**మిస్టర్ స్పీకర్:** విష్ణు కుమార్ రాజుగారు.

**శ్రీ పి. విష్ణుకుమార్ రాజు:** అధ్యక్షా, ముఖ్యంగా కళాకారులకైతే మాత్రం ప్రతీ నెల పెన్షన్ రావట్లేదు. మూడు నెలలకీ, నాలుగు నెలకొకసారి పెన్షన్ వస్తోంది. అది గౌరవ మంత్రివర్యులు, మనం ఎవరికైతే వికలాంగులకు గాని, వితంతవులకు గాని పెన్షన్ ఇస్తున్నామో, అదే పద్ధతిలో నెల నెలా వచ్చేటట్లు చేయవలసిన బాధ్యత ఉంది. ఇది కాకుండా, కళాకారులు ఏదైనా ప్రోగ్రామ్స్ పెట్టుకుంటే, వాళ్ల ప్రోగ్రామ్స్ కాస్ట్ సంగతి పక్కన పెట్టినా, అద్దె చాలా విపరీతంగా ఉంది. సో, చిన్న చిన్న కళాకారులు ఎక్కడ ప్రోగ్రామ్స్ పెట్టినా దాంట్లో 50 శాతం రాయితీ కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. అట్లాగే గవర్నమెంట్ హాల్స్‌లో గాని, కమ్యూనిటీ హాల్స్‌లో గాని పెట్టినప్పుడు మాత్రం వాళ్లకు ఫ్రీగా కూడా ఇవ్వాల్సిన అవసరం ఉందని చెప్పి తెలియజేసుకొంటున్నాను.

**మిస్టర్ స్పీకర్:** మినిష్టరు గారు.

(నినాదాలు కొనసాగింపు)

**శ్రీ పల్లె రఘునాథరెడ్డి:** అధ్యక్షా, సభ్యులు శ్రీ మోదుగుల వేణుగోపాలరెడ్డిగారు మాట్లాడుతూ, గుర్తింపు కార్డులు ఇవ్వమన్నారు. జిల్లా కలెక్టరుగారిని కళాకారులందరికీ కూడా గుర్తింపు కార్డులు ఇవ్వమని ఆదేశాలిచ్చాము. తప్పకుండా అది అమల్లోకి వస్తుంది. అదేవిధంగా గౌరవ సభ్యులు విష్ణుకుమార్ రాజుగారు చెప్పారు. కళాకారుల్లో చాలామంది పేదవారున్నారు. వాళ్లను గుర్తించాల్సిన అవసరం ప్రభుత్వానికి కూడా ఉంది. తప్పకుండా వారు చెప్పినట్లు సగం రాయితీలు వాళ్లకు తప్పకుండా ఇవ్వడమే కాకుండా, అవసరమైన చోట ఫ్రీగా కూడా ఇచ్చే ఏర్పాటు చేస్తాం.

(నినాదాలు కొనసాగింపు)

**MR SPEAKER:** Question No.3208 is withdrawn by the Member.

**Question No.3229 Minister for Irrigation.**

**ప్రశ్న నెం.3229 (110)**

**సర్వశ్రీ**

**నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి,**

**వేగుళ్ల జోగేశ్వర రావు,**

**ఐతాబత్తుల ఆనందరావు,**

**ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ – ఎమ్మెల్యేలు.**

గౌరవనీయులైన జల వనరుల నిర్వహణ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచార తెలియజేస్తారా?

ఎ) గోదావరి డెల్టా ఆధునీకరణ పథకం క్రింద తూర్పు గోదావరి జిల్లాలోని కొన్ని కాలువలపై నిర్మాణం పూర్తి కాని వంతెనలను ప్రభుత్వం గమనించిందా?

బి) అయితే, ఆ వివరాలేమిటి?

సి) అసంపూర్ణ నిర్మాణాలను పూర్తి చేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**<u>గౌరవనీయులైన జల వనరుల నిర్వహణ శాఖ మంత్రి (శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావు గారి) సమాధానం:</u>**

ఎ) అవునండి

బి) 11 వంతెనలను చేపట్టి, వివిధ దశల వరకు నిర్వహించడమయింది. వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

i) మండపేట, వీరభద్రాపురం, మారేడుబాక మరియు మాచవరం గ్రామాల సమీపంలోని మండపేట కాలువపై 4 వంతెనలు బెడ్ బ్లాకు స్థాయి వరకు పూర్తి అయ్యాయి. శ్లాబులు వేయవలసి ఉంది.

ii) ఆరట్లకట్ట, అనపర్తి, కొమరిపాలెం మరియు కొంకుదురు గ్రామాల సమీపంలోని కాకినాడ కాలువపై నాలుగు వంతెనలను చేపట్టడమయింది. అందులో అప్రోచ్‌లు మినహా కొంకుదురు గ్రామం సమీపంలోని వంతెన పూర్తి అయింది. కొమరిపాలెం మరియు అనపర్తి గ్రామాల సమీపంలోని వంతెనలు బెడ్ బ్లాకు స్థాయి వరకు పూర్తి అయ్యాయి. ఆరట్లకట్ట గ్రామం సమీపంలోని వంతెనకు అబట్‌మెంట్లు పూర్తయ్యాయి.

iii) పాతర్లగడ్డ గ్రామం సమీపంలోని కె.ఎం.జె. కాలువపై ఒక వంతెనను చేపట్టడమయింది. ఈ వంతెన పని శ్లాబు వరకు పూర్తి అయింది. అప్రోచ్ పని మాత్రమే పెండింగులో ఉంది.

iv) జి.ఇ. బ్యాంకు కాలువపై మూలస్థానం మరియు చెముడులంక గ్రామాల సమీపంలో రెండు వంతెనలను చేపట్టి, అప్రోచ్‌లు మినహా పూర్తి చేయడమయింది.

సి) కొనసాగుతున్న 11 పనులలో ఆవశ్యకత ప్రకారం మరియు ప్రాధాన్యతను బట్టి రానున్న కాలువ ముగింపు సమయంలో నిర్వహించడం కోసం 6 పనులను ప్రతిపాదించడమయింది.

(నినాదాలు కొనసాగింపు)

**MR. SPEAKER:** Please go back to your seats.. దయచేసి కూర్చోండి. Yes, నల్లమిల్లి రామకృష్ణా రెడ్డిగారు.

**శ్రీ నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి (అనపర్తి):** అధ్యక్షా, అమరావతిలో శాసనసభను ప్రారంభించిన తర్వాత మొట్టమొదటిసారిగా శాసనసభలో మాట్లాడే అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలను తెలియజేసుకుంటున్నాను. గోదావరి డెల్టా మోడ్రనైజేషన్ 2007లో ప్రారంభించబడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో సుమారు రూ.3,300 కోట్లు అంచనాతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ప్రధానంగా, తూర్పు గోదావరి జిల్లాలో రూ.1600 కోట్లతో అనేక పనులను ప్రతిపాదించడం జరిగింది. కానీ, ఇంతవరకు రూ.543 కోట్లు మాత్రమే ఈ గోదావరి డెల్టా మోడ్రనైజేషన్‌లో తూర్పు గోదావరి జిల్లాకు ఖర్చుపెట్టడం జరిగింది. దీంట్లో ప్రధానంగా అవసరమున్న చోట్ల బ్రిడ్జిలను ప్రతిపాదించడం జరిగింది.

(నినాదాలు కొనసాగింపు)

ప్రధానంగా రైతులు వ్యవసాయానికి సంబంధించిన ఉత్పత్తులను రవాణా చేసుకోవడానికి గాని, ఇతరత్రా అవసరాలకు గాని ఈ బ్రిడ్జిలు ఎంతో ఉపయోగపడిన పరిస్థితిలో, ప్రధానంగా అనపర్తి నియోజకవర్గంలో కాకినాడ కెనాల్ పైన 4 బ్రిడ్జీల నిర్మాణం. అందులో 3 బ్రిడ్జీలు శ్లాబు లెవల్ వరకూ పూర్తి కావడం జరిగింది. ఒక బ్రిడ్జి గౌరవ మంత్రిగారు చెప్పినట్లుగా కొంకుదురు బ్రిడ్జి శ్లాబు నిర్మాణం పూర్తయి, ఓన్లీ అప్రోచెస్, అదేవిధంగా ఒకష్క చిన్న కల్వర్టు మాత్రమే పూర్తిచేయాల్సిన అవసరముంది. వీటిని పూర్తిచేసినట్లయితే రైతులకు ఎంతో ఉపయోగంగా ఉంటుంది. మరి గత ప్రభుత్వపు అలసత్వం వలన ఈ గోదావరి డెల్టా మోడ్రనైజేషన్‌లో తూర్పు గోదావరి జిల్లాలో పూర్తి స్థాయిలో పనులు చేపట్టని పరిస్థితిలో ఉంది.

(నినాదాలు కొనసాగింపు)

అదేవిధంగా కాకినాడ కెనాల్‌కు సంబంధించి, 2011 నవంబరు నుంచి, జూన్ 2012 వరకూ లో long runలో తీసుకొని ఈ బ్రిడ్జెస్‌ని కూడా పూర్తిచేయడం జరిగింది. ఇందులో మంత్రిగారు చెప్పినట్లుగా చాలా బ్రిడ్జెస్ శ్లాబు వరకూ పూర్తయి, ఇంకా బ్యాలెన్స్ శ్లాబులు మాత్రమే పూర్తి చేయాల్సిన అవసరముంది. ఈ శ్లాబులను పూర్తిచేసినట్లయితే రైతులకు ఎంతో ఉపయోగపడటమే కాకుండా, ట్రాన్స్‌పోర్టేషన్ కూడా ఈజీ అయ్యే పరిస్థితి ఉంది. కాబట్టి, ఈ కాకినాడ కెనాల్ మీద ఏదైతే 4 బ్రిడ్జీలు అనపర్తి నియోజకవర్గానికి సంబంధించినవి ఉన్నాయో, వాటిని త్వరితగతిన పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోమని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

అదేవిధంగా గోదావరి డెల్టా మోడ్రనైజేషన్‌లో తూర్పు గోదావరి జిల్లాకు సంబంధించి రూ.1600 కోట్లలో రూ.543 కోట్లు మాత్రమే ఖర్చు అయ్యాయి, మిగిలిన వర్క్సును కూడా తొందరగా టేకప్‌చేసి, ఆవర్క్సుని కూడా పూర్తిచేసినట్లయితే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందనే విషయాన్ని తమరి ద్వారా గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను.

(ఈ సందర్భంలో వెల్‌లో ఉన్న ప్రతిపక్ష సభ్యులు డా.ఎ.సురేష్‌గారు ప్రతిపక్ష నాయకుడు మాట్లాడేందుకు మైకు ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు.)

(నినాదాలు కొనసాగింపు)

**మిస్టర్ స్పీకర్:** జోగేశ్వరరావుగారు.

**శ్రీ వి. జోగేశ్వరరావు (మండపేట):** ఇవాళ, కాంగ్రెస్ ప్రభుత్వం మండపేట మెయిన్ కెనాల్‌కు లాంగ్ క్లోజర్ ఇచ్చి, ఏ రకంగా కూడా అక్కడ పనులు పూర్తిచేయకుండా కేవలం మట్టి పనులు మాత్రమే చేసి, డబ్బు తీసుకుని కాంట్రాక్టరు ఆ పనులన్నీ వదిలి పారిపోవడం జరిగింది. దాంట్లో సగంలో ఆగిపోయిన వంతెనలే కాకుండా మొత్తం మోడ్రనైజేషన్ అంతా కుంటుపడి అక్కడి రైతాంగం అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. అందుచేత మీద్వారా గౌరవ మంత్రిగారిని, ప్రభుత్వాన్ని కోరేదేమంటే సగంలో ఉన్న ఈ బ్రిడ్జీలను ఎప్పటిలోగా పూర్తిచేస్తారో,

దానితోపాటుగానే మండపేట నియోజకవర్గానికి అవసరమైన డ్రెయిన్ పనులు కూడా ఎప్పటిలోగా పూర్తిచేస్తారో తెలియజేయవలసిందిగా కోరుకొంటున్నాను.

(నినాదాలు కొనసాగింపు)

**మిస్టర్ స్పీకర్ః రామానాయుడుగారు.**

10.50 AM

(అప్పటికే వెల్ మరియు పోడియం వద్దనున్న ప్రధాన ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ సభ్యులు 'బిసి లకు అన్యాయం చేసిన ప్రభుత్వం–నశించాలి', 'బిసిలకు అన్యాయం చేస్తున్న ముఖ్యమంత్రి–నశించాలి', 'పేదవిద్యార్థుల ఫీజు బకాయిలు–చెల్లించాలి' అంటూ చేస్తున్న నినాదాలతో సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది)

**డా.నిమ్మల రామానాయుడుః** ధన్యవాదాలు అధ్యక్షా, ఈరోజు తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించిన గోదావరి డెల్టా ఏదైతే ఉందో ఆరోజు కాటన్ మహాశయుడు నిర్మాణం చేసినటువంటి ఇరిగేషన్ కెనాల్స్ గానీ, డ్రైనేజెస్ గానీ, లాకుల సిస్టమే ఇప్పటివరకు కొనసాగుతున్నటువంటి పరిస్థితి ఉంది అధ్యక్షా.

(ఈ సమయంలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన రెడ్డి గారూ మరియు వెల్, పోడియం వద్దనున్న ప్రధాన ప్రతిపక్ష సభ్యులందరూ సభనుండి బయటకు వెళ్ళడం కనిపించింది)

ఇటువంటి పరిస్థితుల్లో, మరి కాంగ్రెస్ ప్రభుత్వం లాస్ట్ టైమ్ డెల్టా మోడ్రనైజేషన్ అని తీసుకువచ్చి, ఐదు సంవత్సరాల్లో రెండు మేజర్ క్రాప్ హాలిడేస్‌ను, రెండు షార్ట్ టర్మ్ క్రాప్ హాలిడేస్‌ను తీసుకొని 27 శాతం మాత్రమే పనులు పూర్తిచేసినటువంటి పరిస్థితి. అదికూడా, ఎక్కడ డబ్బులు వస్తాయో, ఎక్కడ మట్టి పనులున్నాయో, అదేవిధంగా ఎక్కడైతే ల్యాండ్ అనుకూలంగా ఉందో, అటువంటి స్థితిలో పనిచేయడం వల్ల అప్పటివరకు కొంత వరకైనా సరే వీలున్నటువంటి పనులు కూడా అస్తవ్యస్తంగా మారి కనీసం దాలువాలో కాదు, సాలువాలో కూడా కనీసం నీళ్ళు అందించలేని పరిస్థితిలో, వాళ్ళు చేసినటువంటి డెల్టా మోడ్రనైజేషన్ నిర్వాకం వల్ల, ఇవాళ డెల్టా రైతులందరూ కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

అందుచేత, నేను మీద్వారా గౌరవ మంత్రివర్యులని కోరేదేమంటే, ఇవాళ ఉభయగోదావరి జిల్లాలకు సంబంధించిన డెల్టా ప్రజలకు సంబంధించి, శివారు ప్రాంతంలో ఉన్నాం. ఏదైనా నీరు ఎక్కువ వస్తే, ముంపుకు గురవుతూ ఉన్నాం. ఏదైనా నీటి ఎద్దడి వస్తే, నీరు లభించనటువంటి పరిస్థితుల్లో ఉన్నటువంటి స్థితి. అందుచేత, తప్పనిసరిగా ఈ ప్రభుత్వం శ్రద్ధ వహించి ప్రత్యేకించి డెల్టా మోడ్రనైజేషన్ పనులు పూర్తిచేయాలి. ఇవాళ డెల్టా మోడ్రనైజేషన్ సీ.ఈ. ఇన్‌ఛార్జ్‌గా ఉండడం కరెక్టుకాదు. అందుచేత పర్మనెంటు సీ.ఈ. గారిని పెడితే ఆ పనులు కూడా పూర్తి చేసేటువంటి అవకాశముంటుందని మీద్వారా తెలియజేస్తున్నాను. (బెల్) 92 జీవో ద్వారా ప్రభుత్వం

కొన్ని నిధులు విడుదల చేసింది. ఆ నిధుల గురించి ఇప్పటి వరకు కనీసం టెండర్లు కూడా పిలవనటువంటి పరిస్థితి ఉంది. దయవుంచి ఈ పనులన్నింటినీ కూడా వేగవంతం చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**మిస్టర్ స్పీకర్ :** త్రిమూర్తులు గారూ..

**శ్రీ తోట త్రిమూర్తులు (రామచంద్రాపురం):** అధ్యక్షా, డెల్టా ఆధునీకరణ అనేటువంటిది తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకి చాలా చాలా ప్రాధాన్యత కలిగినటువంటి విషయం. ఎందుకంటే, ఈరోజు డెల్టాలో కాటన్ మహానుభావుడు కట్టినటువంటి బ్యారేజి వల్ల మాకు కెనాల్ సిస్టమ్ అద్భుతంగా ఉంది. కెనాల్స్‌తోపాటు డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరచవలసిన అవసరముంది. అనేక ప్రతిపాదనలు ప్రభుత్వం దగ్గర, మంత్రిగారి దగ్గర పెండింగులో ఉన్నాయి. వాటిని తొందరగా పూర్తి చేయాలని కోరుతున్నాను. అధ్యక్షా, చాలా బ్రిడ్జిలకి అప్రోచెస్ లేకుండా ఇబ్బంది పడేటువంటి పరిస్థితి ఉంది. కాలవల మీద బ్రిడ్జిలు కడుతున్నప్పుడు, నేవిగేషన్ సిస్టమ్ ఆధారంగా ఆ హైటుకి బ్రిడ్జిలను తీసుకువస్తున్నారు.

అధ్యక్షా, దాంట్లో ముఖ్యంగా ఉన్నటువంటి విషయమేమంటే, ఎప్పుడో కొయ్యపడవలతో రాజమండ్రికి కెనాల్స్ ద్వారా బోట్లు వెళ్ళిన పరిస్థితి ఉండేటువంటి రోజుల్లో నేవిగేషన్ సిస్టమ్ అనేది ఉండేది. దానికోసం కెనాల్స్‌కు ఆ హైటు అనేది వచ్చింది. ఇప్పుడు ఈ మోడ్రనైజేషన్‌లో, ఏదైనా ట్రాన్స్‌పోర్టేషన్ అవసరమైతే మోటార్ బోట్స్ ద్వారా ట్రాన్స్‌పోర్టు వెళ్ళేటువంటి పరిస్థితి ఉంది. అంత హైటు కాకుండా బ్రిడ్జి హైటు తగ్గించినట్లైతే, అప్రోచ్‌కు సంబంధించిన పనులు.., అధ్యక్షా, బ్రిడ్జి ఖరీదు 30 లక్షల రూపాయలైతే, అప్రోచెస్‌కు కోటి రూపాయలు అయ్యేటువంటి పరిస్థితి ఉంది. చాలా బ్రిడ్జిలకి అప్రోచెస్ లేకుండా ఇబ్బంది పడేటువంటి పరిస్థితి ఉంది. కోట బ్రిడ్జ్ ఒకటుంది, అది చాలా చాలా ముఖ్యమైనటువంటిది. చాలా కాలం నుండి చూస్తున్నాం. అదేవిధంగా నెలపర్తిపాడు, శేరిలంక వెళ్ళేటువంటి బ్రిడ్జ్‌కు ఆల్‌రెడీ టెండర్లు పిలవడం కూడా జరిగింది. దాన్ని కూడా తొందరగా పూర్తిచేయవలసిన ఏర్పాట్లు చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాము.

**మిస్టర్ స్పీకర్ :** శివరామరాజు గారూ.

**శ్రీ వేటుకూరి వెంకట శివరామరాజు (ఉండి) :** ధన్యవాదాలు అధ్యక్షా. మా ప్రాంతంలో ఎక్కువ ఆక్వా కల్చరుంది. మా ప్రాంతంలో ఎక్కువ ప్రాన్ కల్చర్ ఉంది. అది గతంలో ముఖ్యమంత్రి గారిని 3 ఫేజ్, 24 గంటల పవర్ ఇవ్వమని కోరాం. ముఖ్యమంత్రి గారు వెంటనే మాకు 3 ఫేజ్, 24 గంటల పవర్ ఇచ్చారు. దానివల్ల మా ఆక్వా కల్చర్, ప్రాన్ కల్చర్ బాగా వృద్ధి చెంది, రైతులందరూ కూడా లాభాల్లో ఉన్నారు. ఈ సందర్భంగా మన ముఖ్యమంత్రి గారికి జిల్లా తరపున, 'ఉండి' నియోజకవర్గం తరపున రైతుల పక్షాన ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, ఇక్కడ ఆక్వా కల్చర్ ఎక్కువ ఉంది, కల్చర్ విస్తరిస్తూ ఉంది కాబట్టి, అక్కడ పవర్ డిమాండ్ కూడా ఎక్కువ ఉంది. అక్కడ లైన్‌మెన్‌లు, వైర్‌మెన్‌ల కొరత ఎక్కువగా ఉంది. కాబట్టి, వారిని నియమించి అక్కడ పవర్ ప్రాబ్లమ్స్ లేకుండా చూడమని కోరుతున్నాను.

**మిస్టర్ స్పీకర్ :** రామకృష్ణబాబు గారు.

**శ్రీ వెలగపూడి రామకృష్ణబాబు (విశాఖపట్నం తూర్పు) :** థ్యాంక్యూ అధ్యక్షా. గ్రామీణ ప్రాంతాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు నిర్మించడానికి నరేగా ద్వారా ఫండ్స్ ఇవ్వడం జరుగుతోంది. అదేరకంగా, విశాఖ నగరంలో గానీ, ఆంధ్రప్రదేశ్‌లోని పట్టణాలు, నగరాల్లో (బెల్) అంగన్‌వాడీ కేంద్రాలు... (మైకు కట్ చేయబడింది)

**మిస్టర్ స్పీకర్ :** కూర్చోండి. ఇది జీరో అవర్ కాదు. రామాంజనేయులు గారూ.

**శ్రీ పులవర్తి రామాంజనేయులు :** అధ్యక్షా, డెల్టా మోడ్రనైజేషన్‌లో , మా జిల్లాలో ఎన్నో వర్క్‌లు చేశాం. ఇప్పుడు 4 బ్రిడ్జిలు తయారవుతున్నాయి. ఈ 4 బ్రిడ్జిలకు అప్రోచెస్ గురించి వెంటనే చర్యలు తీసుకోవాలి. ఈ 4 బ్రిడ్జిలు పని పూర్తవుతుంది గానీ, అప్రోచెస్ లేవు. బ్రిడ్జి తయారైన తరువాత అప్రోచ్ లేకపోతే, చేసిన పనికి ఉపయోగముండదు. దానిమీద మంత్రిగారు వెంటనే, మా డెల్టా మోడ్రనైజేషన్‌లో కన్‌స్ట్రక్షన్ చేసిన 4 బ్రిడ్జిలకి అప్రోచెస్‌కు టెండరు పిలిపించి, ఆ బ్రిడ్జిలు ఉపయోగంలోకి వచ్చేవిధంగా ఏర్పాటు చేసినట్లైతే, ఈ డెల్టా మోడ్రనైజేషన్ చేసిన పనులకి ఉపయోగముంటుంది. కాబట్టి, మంత్రిగారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని ఈ 4 బ్రిడ్జిలకి అప్రోచెస్‌కు టెండరు పిలవాలని మీద్వారా కోరుతున్నాను.

**మిస్టర్ స్పీకర్ :** మినిస్టరు గారూ.

**శ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావు :** అధ్యక్షా, ఏదైతే గోదావరి డెల్టా మోడ్రనైజేషన్ ఆధునీకరణ పనులు సుమారు 1142 కోట్ల రూపాయలతో ఖర్చు చేయబడినాయి. ఈ సంవత్సరం కూడా 252 పనులు, రూ.185 కోట్లకి టెండర్లు పిలిచి, ఈ క్లోజర్ పీరియడ్ అయిన ఏప్రిల్, మే నెలల్లో ఆ పనులు వేగవంతం చేసి, పూర్తి చేస్తాం. అంతేగాకుండా, ఈ సంవత్సరం కూడా రూ.170 కోట్ల విలువైన 370 పనులు శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు ప్రతిపాదించారు. వాటిని కూడా టేక్‌అప్ చేసి, ఎట్టి పరిస్థితుల్లో, ఈ క్లోజర్ పీరియడ్‌లో వీలైనంతవరకు ఎక్కువ పనులు చేయాలని ముందుకెళ్తున్నాం. గౌరవ సభ్యులు రామానాయుడు గారు, రామకృష్ణబాబు గారు, జోగేశ్వరరావు గారు, ఆంజనేయులు గారు, త్రిమూర్తులు గారు వారి వారి నియోజక వర్గాల్లో సమస్యలన్నీ చెప్పడం జరిగింది. తప్పకుండా, ఏదైతే బ్రిడ్జెస్ గానీ, అప్రోచ్ రోడ్స్ గానీ పెండింగ్ వర్క్స్ గానీ, ఇవన్నీ టేక్‌అప్ చేసి ఈ క్లోజర్ పీరియడ్‌లో చేయడం జరుగుతుంది. అంతేకాకుండా, కాకినాడ కెనాల్‌కు సంబంధించి ప్రధానంగా ఇన్‌ల్యాండ్ వాటర్ సిస్టమ్‌లో, ఈ ప్లాన్స్, డిజైన్స్ అన్నీ కూడా ఆమోదం రాబోతున్నాయి. వాటిని కూడా త్వరలోనే టేక్‌అప్ చేస్తాం. డ్రైనేజి వర్కులకు సబంధించి కూడా ఈ క్లోజర్ పీరియడ్‌లో తప్పకుండా చేయడం జరుగుతుంది.

అంతేకాకుండా, ఇవాళ రాష్ట్ర ప్రభుత్వం గర్వపడేవిధంగా, ముఖ్యమంత్రి చంద్రబాబుగారి నాయకత్వంలో Central Board of Irrigation and Power ఈ సంవత్సరపు జాతీయ అవార్డు ఇరిగేషన్ డిపార్టుమెంటుకు వచ్చింది. (అధికారపక్ష సభ్యులు బల్లలు చరచడం ద్వారా తమ హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు) 2015-16

రబీలో, కేవలం 69 టిఎంసీలు ఉపయోగించి.., అధ్యక్షా, మీరు కూడా ఇరిగేషన్ మంత్రిగా చేశారు. రికార్డు స్థాయిలో స్వతంత్రం వచ్చిన తరువాత 69 టిఎంసీలకి 8,69,141 ఎకరాల్లో 42 నుంచి 45 బస్తాలు వచ్చాయి. దీనిని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం Central Board of Irrigation and Power కింద, జలవనరుల గరిష్ఠసమర్థ వినియోగం కింద, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి 2017 సి.బి.ఐ.పి. అవార్డు గోదావరి డెల్టా సిస్టమ్ కింద గోదావరి రైతుల విజయం. రైతులు ప్రజాప్రతినిధులు అందరూ కూడా కాలువల మీద ఉండి, అందరూ కూడా సమర్థవంతంగా చేయడం వల్ల నీళ్ళు వెళ్ళాయి.

అంతేకాకుండా, ఈరోజే సమాచారం వచ్చింది. గోదావరి–కృష్ణ అనుసంధానం పట్టిసీమ ప్రాజెక్టు కూడా లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ జాతీయ గుర్తింపు ముఖ్యమంత్రి చంద్రబాబుగారి నాయకత్వంలో పట్టిసీమ ప్రాజెక్టుకు వచ్చింది. తక్కువ రోజుల్లో, 173 రోజుల్లో పంపు వినియోగం చేసి, ఎం.వి.ఐ. కంపెనీ గానీ, రాష్ట్ర జలవనరుల శాఖ గానీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి, ఆయన మరి దగ్గర దగ్గర 14 సార్లు ఆ ప్రాజెక్టుకి, ఒక రికార్డు సమయంలో పట్టుబట్టి ఐదున్నర నెలలు తిరక్కుండా, ఆ నీళ్ళు తేవడం వల్ల, 8 టిఎంసీలతో 2500 కోట్ల పంటను కాపాడాం. ఈ సంవత్సరం 5000 కోట్ల పంట కాపాడాము. ఈ రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకుడిగా జగన్మోహన రెడ్డి గారు పట్టిసీమ నీళ్ళు సముద్రంలోకి పంపించామని నిండు అసెంబ్లీలో అసత్యం మాట్లాడారు. దీనిమీద రాష్ట్రప్రజలకు వివరణ ఇవ్వాలి. అసెంబ్లీలో వివరణ ఇవ్వాలి. లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌తో జాతీయ గుర్తింపు పట్టిసీమ ప్రాజెక్టు గోదావరి–కృష్ణ అనుసంధానానికి వస్తే, ఒక బాధ్యత గలిగిన ప్రతిపక్షనాయకుడు ఇంత బాధ్యతారాహిత్యంగా మాట్లాడడం అనేది రాష్ట్ర ప్రజలకి క్షమాపణ చెప్పాలి, రాష్ట్ర రైతాంగానికి క్షమాపణ చెప్పాలి.

**11.00 am**

గోదావరి జిల్లాలో, కృష్ణా జిల్లాలో, గుంటూరు జిల్లాలో, ప్రకాశం జిల్లాలో 13 లక్షల ఎకరాల్లో 10,74,000 ఎకరాలు ఈవాళ రైతులు పంట పండించి 40 బస్తాలు, 50 బస్తాలు, 60 బస్తాలు పండిస్తే ఇంత బాధ్యతారాహిత్యంగా ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్ రెడ్డి గారు ఒక అసత్యాన్ని ఈ నిండు సభలో ఈ అమరావతి కొత్త అసెంబ్లీలో మాట్లాడినదానికి ప్రజలకు, రాష్ట్రరైతాంగానికి వివరణ ఇవ్వాలి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని, ఆయన పట్టుబట్టి ఈ ప్రాజెక్ట్ సాధించినందుకు మీ ద్వారా అభినందనలు తెలియజేస్తూ, రాష్ట్రరైతాంగానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

**MR.SPEAKER:** The Question Hour is over. Now, moving the Demands for Grants.

(At this stage, YSRCP Members entered into the House)

Now, we will move the Demands.

**SRI KE.KRISHNAMURTHY (DEPUTY CHIEF MINSITER REVENUE, STAMPS & REGISTRATIONI) :** Sir, with your permission I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs. 2948,90,47,000/- under Demand No. V (5) – Revenue, Registration and Relief ".

SRI KOLLU RAVINDRA (MINISTER FOR BC WELFARE AND EMPOWERMENT, HANDLOOMS AND EXCISE); Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 411,82,10,000/- under Demand No.VI (6) – Excise Administration".

SRI K.ATCHANNAIDU (MINISTER FOR LABOUR AND EMPLOYMENT) :

( On behalf of Minister for Finance and Planning) Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 410,80,91,000/- under Demand No.VII (7) –Commercial Taxes Administration".

SRI SIDDHA RAGAVA RAO: (MINISTER FOR TANSPORT, ROADS AND BUILDINGS) : Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 191,38,82,000/- under Demand No.VIII (8) – Transport Administration".

SRI CHINA RAJAPPA, (DEPUTY CHIEF MINSITER HOME, DISASTER MANAGEMENT) : Sir, with your permission I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 5221,31,95,000/- under Demand No. X (10) – Home Administration".

MR.SPEAKER: All the Demands are moved.

Now, we will go to Cut Motions. Cut Motions from 118 to 142 are deemed to have been moved.

Now, we will take-up Government Bills.

## GOVERNMENT BILLS

**THE ANDHRA PRADESH ENERGY UNIVERSITY BILL, 2017.**

SRI K. ATCHANNAIDU :MINISTER FOR LABOUR AND EMPLOYMENT (ON BEHALF OF CHIEF MINISTER) Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Energy University Bill, 2017.

MR. SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Energy University Bill, 2017.

(Pause)

The Motion was adopted and the Bill was introduced.

MR. SPEAKER : Now, Zero Hour.

**శ్రీ పులపర్తి నారాయణ మూర్తి (పి.గన్నవరం (ఎస్సీ)):** అధ్యక్షుల వారికి ధన్యవాదాలు అధ్యక్షా. నా నియోజకవర్గం పి.గన్నవరం. గత ప్రభుత్వంలో చేసిన కార్యక్రమాలలో అసలు ఎస్టిమేట్, బిల్స్ లేకుండా చాలా శంఖుస్థాపనలు చేసిన బ్రిడ్జీలున్నాయి. అవన్నీ కూడా పెండింగ్‌లో ఉన్నాయి. గోదావరి ప్రాంతం లంక గ్రామాలలో రూ.35 కోట్లతో బ్రిడ్జి కడతామని గత ప్రభుత్వం శంఖుస్థాపన చేసింది. అసలు ఎస్టిమేట్ లేకుండా పనులు చేయడం జరిగింది. అలాగే సుమారుగా నా నియోజకవర్గంలో నాలుగు బ్రిడ్జీలు, లంకా ఏరియాల్లో ఉన్న కాజ్‌వే బ్రిడ్జీలు గానీ, కాలువలపై ఉన్న బ్రిడ్జీలు ఏవిధమైన ఎస్టిమేట్స్ లేకుండా అక్కడ శంఖుస్థాపనలు చేశారు. ఇంతవరకు మాకు ఏవిధమైన బ్రిడ్జీలు తయారుకాలేదని మమ్మల్ని ప్రజలు వెంటాడుతున్నారు.

(అధ్యక్ష స్థానంలో ఉప సభాపతి గారు ఉన్నారు)

సుమారుగా వంద కోట్ల రూపాయలు ఖరీదైన బ్రిడ్జీలకు శంఖుస్థాపనలు చేశారు. ఇప్పటి వరకు ఏవిధమైన చర్యలు తీసుకోలేదు. 2014లో మనం అధికారంలోకి వచ్చాం. అప్పటి నుంచి కూడా తమరి ద్వారా మంత్రి గారికి మేము ఎస్టిమేట్స్ తయారుచేసి ఇచ్చాం. కానీ ఇంతవరకు దాని మీద ఏవిధమైన కార్యక్రమాలు చేపట్టలేదు. నా నియోజకవర్గంలో లంకా గ్రామాలున్నాయి. సుమారు నాలుగు మండలాలో నాలుగు లంకా గ్రామాలున్నాయి. వరద టైం వచ్చిందంటే పడవలపై ప్రయాణం చేయవలసి వస్తుంది. మొన్న వరదలలో పడవ బోల్తాపడి నలుగురు అగ్నికుల క్షత్రీయులు చనిపోయారు. వారికి మనం డబ్బులు ఇచ్చాం. ఆ బ్రిడ్జీకి ఎస్టిమేట్ ఇచ్చాము గానీ ఇప్పటివరకు కూడా నిధులు ఇవ్వలేదు. పూర్తికాని బ్రిడ్జీలు ఏవైతే ఉన్నాయో వాటికి నిధులు విడుదల చేసి త్వరితగతిన పూర్తి చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా మంత్రివర్యులను నేను కోరుతున్నాను. నమస్కారం.

**మిస్టర్ డెప్యూటి స్పీకర్ :** మంత్రి గారూ.

**శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు :** గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను అధ్యక్షా. వాటిపై తగు చర్యలు తీసుకుంటాం.

**మిస్టర్ డెప్యూటి స్పీకర్ :** రాజన్నదొర గారూ.

**శ్రీ పీడిక రాజన్నదొర (సాలూరు (ఎస్టీ)) :** ధన్యవాదాల అధ్యక్షా. కొత్త శాసనసభలో మొదటిసారిగా మాట్లాడుతున్నాను. ఎక్కువ టైం ఇవ్వండి అధ్యక్షా. గిరిజన శాఖలో ఔట్‌సోర్సింగ్ మరియు కాంట్రాక్ట్ ఉద్యోగ నియామకాలలో రిజర్వేషన్లు పాటించకపోవడం అన్న అశంపై మాట్లాడదలచుకున్నాను.

అధ్యక్షా, 2016లో జీఓ నెం.47 ఇచ్చారు. ఆ జీఓ ప్రకారం సుమారు 197 పోస్టుల నియామకం చేయాలి. అందులో SC, ST, BC, OBC, Women Reservation పాటించలేదు. ప్రభుత్వం జీఓ నెం.3787 ను 2009లో ఇచ్చింది. అలాగే ప్రభుత్వం జీఓ నెం.151 ను 2016 లో ఇచ్చింది. దీని ప్రకారం తప్పకుండా రిజర్వేషన్లు పాటించాలి. కానీ జీఓ నెం.47 ప్రకారం services అన్నీ కూడా NABCON అనే Private Orgnization కు అప్పజెప్పారు. వారు నియమించుకున్నారు. ఈ ఉద్యోగాలు ముఖ్యంగా Team Leaders, Senior Consultants, Co-ordinator etc. 197 ఉద్యోగాలు. కానీ ఎక్కడ కూడా రిజర్వేషన్లు పాటించలేదు. దాని గురించి RTI Act ద్వారా అడిగితే మేము పాటించాల్సిన అవసరం మాకు లేదు అని NABCON వాళ్లు చెబుతున్నారు. Private Organization కాబట్టి పాటించాల్సిన అవసరం వారికి ఉండకపోవచ్చు. కానీ ఇక్కడ Tribal Welfare Commissioner, Tribal Welfare Principal Secretary గారు ఉన్నారు. దీని గురించి చూడాల్సిన బాధ్యత వారికి ఉంది. రిజర్వేషన్ పాటించకపోతే అధికారులు ఎందుకు చూడడం లేదు. ఈ చట్టం, ఈ జీఓ మాకు వర్తించదా? ఒక ఎస్టీ గురించి నేను మాట్లాడం లేదు. మొత్తం SC, ST, BC, OBC, Women Reservation గురించి మాట్లాడుతున్నాను.

**ఉ.11.10**

దానివల్ల తమకు మనవి చేసుకుంటున్నాను. దానికి సంబంధించిన జి.ఓ.లు అలాగే వాళ్లు ఇచ్చిన సమాధానం అన్నీ కూడా తమకు ఈ లేఖ ద్వారా పంపిస్తున్నాను. తమరు పిటీషన్ కమీషనర్‌కి రిఫర్ చేస్తారో, లేదా ప్రభుత్వానికి రిఫర్ చేస్తారో ఈ 196పోస్టులకు కూడా తక్షణమే రిజర్వేషన్ పాటించాలి. లేనప్పుడు ఆ NABCONS Service Provider ని వెంటనే రద్దు చేసి కొత్త సంస్థకి ఇచ్చి తప్పనిసరిగా రిజర్వేషన్లు పాటించేటట్లు తమరు చర్యలు తీసుకోవాలని మనవి చేసుకుంటూ ఈ కాగితం తమకు అందజేస్తున్నాను. (రిపోర్టుని ఉపసభాపతికి అందజేయడం జరిగింది)

**మిస్టర్ డిప్యూటీ స్పీకర్:** మినిష్టరు గారు.

**శ్రీమతి పీతల సుజాత (చింతలపూడి) :** అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాం. తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

**మిస్టర్ డిప్యూటీ స్పీకర్:** గౌతు శ్యాం సుందర్ శివాజీ గారు.

**శ్రీ గౌతు శ్యాం సుందర్ శివాజీ (పలాస):** అధ్యక్షా, ఇంతకుముందు శాసనసభలో కూడా ఇప్పుడు నేను ప్రస్తావించబోయే సమస్య లేవనెత్తడం జరిగింది. ఇది విద్యాశాఖకు సంబంధించిన సమస్య. ప్రభుత్వ, ప్రైవేటు

పాఠశాలలు అనేకం ఉన్నాయి. అదేవిధంగా ప్రైవేటు పాఠశాలలకు కూడా మనం అనుమతి ఇచ్చినపుడు విద్యార్థుల యొక్క మానసిక వికాసానికి ఫిజికల్ ఎడ్యుకేషన్ అన్నది తప్పనిసరి చేశాం. వాళ్లు పర్మిషన్ గురించి అయితే కొన్ని గ్రౌండ్స్ చూపిస్తున్నారు కానీ, ఎక్కడా ఇది అమలు జరగడం లేదు. దీని మీద విద్యార్థులు చాలా మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు. మరి ఈ విషయంలో ఎక్కడెక్కడ అమలు చేస్తున్నారు. ఎక్కడెక్కడ అమలు చెయ్యడం లేదు అన్న వివరాలను కూడా తెప్పించుకుని అవి తప్పనిసరిగా అమలు కావలసిన ఆవశ్యకత ఉంది. ఈ విషయమై ప్రత్యేక దృష్టి పెట్టవలసిన అవసరం ఉన్నదని ప్రభుత్వం దృష్టికి మీ ద్వారా తీసుకువస్తున్నాను. ఈ ఒత్తిడికిలోనై అనేక దుశ్చర్యలు అంటే ఆత్మహత్యలకి కూడా విద్యార్థులు పాల్పడుతున్న విషయం మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తెస్తూ, తప్పనిసరిగా అమలు చేయించమని కోరుతున్నాను.

**మిస్టర్ డిప్యూటీ స్పీకర్:** మినిష్టరు గారు.

**శ్రీమతి పీతల సుజాత:** అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత శాఖామంత్రిగారికి తెలియపరస్తాం. చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

**మిస్టర్ డిప్యూటీ స్పీకర్:** అనిల్ కుమార్..

**శ్రీ పోలుబోయిన అనిల్ కుమార్:** అధ్యక్షా, మన రాష్ట్రంలో 27,000మంది Village Revenue Assistants ఉన్నారు. దాదాపు కొన్ని సంవత్సరాలుగా రూ.6,400 జీతానికి పనిచేస్తున్నారు. ఎన్నికల ముందు ఇందిరాపార్క్‌లో ధర్నా చేస్తున్నప్పుడు ఇప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు అక్కడికి వెళ్లి మీకు రూ.15,000లు జీతం ఇవ్వడమే కాకుండా 4th class employees గా రెగ్యులరైజ్ చేస్తామని చెప్పి హామి ఇవ్వడం జరిగింది. మూడు సంవత్సరాల నుంచి ప్రతీ సంవత్సరం వాళ్లు ఇక్కడికి రావడం ధర్నా చెయ్యడం జరుగుతూనే ఉంది తప్ప ఇప్పటికీ కూడా వాళ్లకి ఒక రూపాయి కూడా పెంచిన దాఖలాలు లేవు. అదే మన పక్క రాష్ట్రంలో ఉన్న తెలంగాణా ప్రభుత్వంలో రూ.10,600లకి పెంచడమే కాకుండా వాళ్లకు 30శాతం ప్రమోషన్స్ కూడా ఇస్తామని చెప్పారు. నిన్న ధర్నా చేస్తుంటే కూడా మా నాయకులు జగన్మోహన్‌రెడ్డి గారు అక్కడికి వెళ్లి సంఘీభావం తెలియజెయ్యడం జరిగింది. ఇప్పటికైనాసరే గౌరవనీయులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు పెద్ద మనసు చేసుకుని వాళ్లసైడ్ దయ చూపించి ఏదైతే ఆయన చెప్పిన హామి రూ.15,000లు జీతమే కాకుండా అలాగే 4th class employees గా గుర్తించాలని చెప్పి, ఆయనకు మంచి మనసు ఆ భగవంతుడు ప్రసాదించి గత మూడు సంవత్సరాలుగా వాళ్లు ఎండల్లో ఇక్కడికి వచ్చి ధర్నాలు చేస్తూ, పోతూ ఉన్నారు. ఆ 27,000మందిని ఆదుకోవాలని చెప్పి తెలియజేస్తున్నాం.

అదేకాకుండా వాళ్లకి పాపం....

(సార్ ఇది జీరో అవర్ సార్ అని అధికారపక్షసభ్యులు శ్రీ బోండా ఉమామహేశ్వరరావు అన్నారు)

సార్ జీరో అవర్ అయినా 30,000మంది బాధలు చెప్తుంటే వాళ్లకి అర్థం కావడంలేదు అంటే దాదాపు 30,000మంది మూడు సంవత్సరాల నుంచి చెబుతుంటే దానిని కూడా వాళ్లు అడ్డుకుంటున్నారంటే ఇంతకన్నా దౌర్భాగ్యం ఇంకొకటి లేదు అధ్యక్షా..

**మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :** మినిష్టరు గారు..

(సమస్య చెప్పమనండి అని అధికారపక్షసభ్యులు శ్రీ కూన రవికుమార్ అన్నారు)

ఇది సమస్యే సార్. ఇది సమస్య కాదా సార్.. (మైకు కట్ చెయ్యబడింది)

(ఇది సమస్య కాదా, సమస్యలు కనిపించడం లేదా మీకు అని వైకాపా సభ్యులు శ్రీ పోలుబోయిన అనిల్‌కుమార్ అన్నారు)

(వినయ్య, సమస్య చెప్పు అంతేకానీ ఇక్కడ స్పీచ్‌లు కాదు కదా జీరో అవర్‌లో అని అధికారపక్షసభ్యులు శ్రీ కూన రవికుమార్ నిలబడి అన్నారు)

**శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి:** అధ్యక్షా, సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాం. ముఖ్యమంత్రిగారు వారిని కూడా పిలిచి మాట్లాడడానికి అవకాశం ఏర్పరుస్తామని కూడా చెబుతున్నాం.

**మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :** జి. సూర్యనారాయణ గారు.

**శ్రీ జి.సూర్యనారాయణ (ధర్మవరం):** ధన్యవాదాలు అధ్యక్షా, మా ధర్మవరం నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో 2004 నుంచి 2014వరకు దాదాపు 18,000మందికి ఇళ్లు శాంక్షన్ చెయ్యడం జరిగింది. దాంట్లో 8,000మంది ఇళ్లు డైరెక్ట్‌గా ఈ కాంగ్రెస్ నాయకులు కావచ్చు, వారు కావచ్చు మొత్తం బిల్ చేసుకుని కేవలం వారికి ఏమాత్రం చెందని పరిస్థితి. ఆ 8,000మంది ఈరోజు మళ్లీ ఇల్లు కట్టుకోవాలంటే ఆల్‌రెడీ మీకు ఇచ్చేసాం అనే పరిస్థితి అధికారులది. కాబట్టి దయచేసి దీనిపైన ఎంక్వైరీ వేసి, 8,000 మంది లిస్ట్ కూడా ఇచ్చాం. మంత్రిగారికి లిస్ట్ కూడా ఇచ్చానండి. 8,000మంది మా నియోజకవర్గంలో పేద చేనేతలు 8,000మందివి పూర్తిగా కాంగ్రెస్ వాళ్లు బిల్లులు చేసుకున్నారు.

(ఇక్కడెవరు కాంగ్రెస్‌పార్టీకి చెందినవాళ్లు లేరు అని ప్రతిపక్షసభ్యుల నుండి అనడం వినిపించింది)

కాంగ్రెస్ వాళ్లు బిల్లులు చేసుకుని తినేశారు. ఆ పేద 8,000మందికి ఈరోజు ఇల్లు ఇవ్వాలంటే ఆల్‌రెడీ వాళ్ల పేరుతో ఇచ్చినట్టు ఉంది. కానీ వాళ్లు ఏమాత్రం దాంట్లో కనీసం సైన్ చేసి కానీ, వంతు వైజ్‌గా తీసుకున్న పరిస్థితి లేదు. కేవలం నాయకులే మొత్తం తినేశారు. ఆ 8,000మందికి ఏవిధంగా ఇల్లు ఇచ్చే అవకాశం ఉందో, ఒకసారి గౌరవ మంత్రివర్యులు తప్పకుండా ఎంక్వైరీ చేసి చెప్పాలి. అదేవిధంగా మంత్రివర్యులు కూడా దీనిపైన సి.బి.సి.ఐ.డి

ఎంక్వైరీ వేసి నా నియోజకవర్గం మొత్తం లిస్ట్ కూడా ఇచ్చాను. ఏది ఏమైతే దాంట్లో మోసాలు జరిగాయో, తప్పకుండా దానిమీద ఎంక్వైరీ చెయ్యాలని చెప్పి , సి.బి.సి.ఐ.డి ఎంక్వైరీ వెయ్యాలని చెప్పి తెలియజేస్తున్నాను.

**మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :** మంత్రిగారు.

**శ్రీ కొల్లు రవీంద్రః** సభ్యుల చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం. తప్పకుండా దాని మీద చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

**మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :** రాజేశ్వరి గారు.

**శ్రీమతి వంతలపూడి రాజేశ్వరి (రంపచోడవరం (ఎస్టీ):** కొత్త అసెంబ్లీలో అవకాశం ఇచ్చినందుకు సంతోషం. అధ్యక్షా, నా నియోజకవర్గంలో...

(కొంతమంది అధికారపక్షసభ్యులు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాల్సిందిగా గౌరవ ఉపసభాపతిని కోరారు)

**మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :** సార్ పేర్లు ఉన్నవన్నీ పిలుస్తాను. తరువాత మిగతావి.

**శ్రీమతి వంతలపూడి రాజేశ్వరిః** అధ్యక్షా, నా నియోజకవర్గంలో ఐ.టి.డి.ఏ.పరిధిలో 18 పి.హెచ్.సి.లు ఉన్నాయి. 18 పి.హెచ్.సిలలోని రాజవొమ్మంగి మండలం, వాతంకి పంచాయితీలో 26మంది మాతాశిశుమరణాలు జరిగాయి. అదేవిధంగా గంగవరం మండలంలో కూడా 12మంది చనిపోవడం జరిగింది. వీటన్నిటి మీద కూడా, ఎందుకు చనిపోయారు ? ఏమిటి అని ఈరోజుకి వ్యాధి నిర్ధారణ చెయ్యలేదు. అదేవిధంగా అక్కడ మాతాశిశుమరణాలు చాలా దారుణంగా, అన్యాయంగా చనిపోతున్నారు. వాళ్లు పిట్టలు రాలిపోయినట్లు రాలిపోతున్నారు. కనీసం వాళ్ల కోసం ఒక అంబులెన్స్ పంపించడానికి కూడా నోచుకోలేని పరిస్థితి ఉంది. ఈరోజుకి అక్కడికి అధికారులు కానీ, మంత్రిగారు కానీ వెళ్లి గ్రామాలలో పర్యటించిన దాఖలాలు కన్పించలేదు. ఇప్పటివరకూ మా జగనన్న వచ్చి, వాళ్ల తల్లిదండ్రులని పరామర్శించి, వాళ్ల సంఘటన చూసి చలించిపోయి.....

(ఆ ..... అని అధికారపక్షసభ్యుల నుండి అనడం వినిపించింది)

అక్కడ వాళ్లకి జరిగిన అన్యాయానికి నష్టపరిహారం ఇచ్చారు. కనీసం వాళ్లకి నష్టపరిహారం చెల్లించకపోయినా పర్వాలేదు కానీ వాళ్ల ప్రాణాలు కాపాడే బాధ్యత ప్రభుత్వం మీద ఉందని తెలియజేస్తున్నాను.

(ప్రతిపక్షసభ్యులు బల్లలు చరిచారు)

**మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :** మంత్రిగారు.

**శ్రీమతి పీతల సుజాతః** అధ్యక్షా, గౌరవసభ్యురాలు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

**మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :** బోడె ప్రసాద్ గారు

**శ్రీ బోడె ప్రసాద్ (పెనమలూరు):** అధ్యక్షా, ఒక్క రెండు నిమిషాలు సమయం ఇవ్వండి. ఇది ఇక్కడున్న ప్రతీ ఒక్క సభ్యునికి సంబంధించిన విషయం. నేను ఈ రెండున్నర సంవత్సరాలలో మూడుసార్లు భన్వర్‌లాల్‌గారిని కలవడం జరిగింది. దాదాపు పట్టణ ప్రాంతంలో ఉన్న ఓటర్లని సుమారుగా తీసుకుంటే, విజయవాడకి మూడు నియోజకవర్గాలలో లక్ష, లక్ష ఓట్లు తొలగించడం జరిగింది. నా నియోజకవర్గంలో 50,000ఓట్లు తొలగించడం జరిగింది. నేను ప్రత్యేకంగా ఒక వార్డుని సర్వే చేస్తే, 200ఓట్లు ఉన్నవారివి తొలగించడం జరిగింది. భార్యది ఉంటే భర్తది లేదు. భర్తది ఉంటే భార్యది లేదు. పిల్లలవి లేవు. ఈ విధంగా ఆ యొక్క సాంపిల్స్‌ని కూడా భన్వర్‌లాల్‌గారికి ఇవ్వడం జరిగింది. తరువాత కలెక్టర్‌గారికి పంపించడం కూడా జరిగింది కానీ ఇంతవరకూ కూడా వారు ప్రభుత్వం నుండి అంటే ఎన్నికల కమీషన్ నుండి ఎటువంటి సర్వేలు కూడా చేపట్టలేదు. కాబట్టి దీనిమీద ఎన్నికల అధికారులు కానీ, ప్రభుత్వం కానీ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వాళ్లందరినీ కూడా సభకు పిలిపించి తగిన చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను. ఇంకా చిన్నవిషయం ఇది నా నియోజకవర్గానికి సంబంధించిన..... అంటే త్వరత్వరగా మాట్లాడాల్సి వస్తోంది అధ్యక్షా, మీరు సమయం ఇస్తారో, లేదోనని.

(సభలో నవ్వులు వినిపించాయి)

ఈరోజున యనమలకుదురు దాదాపు పట్టణ ప్రాంతంలో కలిసిపోతోంది. దానికి సంబంధించి విద్య విషయంలో మంత్రిగారిని చాలాసార్లు కలవడం జరిగింది.

**మిస్టర్ డిప్యూటీ స్పీకర్:** మీరు చెప్పేవి రెండు సబ్జెక్టులు అవుతున్నాయి. ఒక సబ్జెక్టు చెప్పండి.

**శ్రీ బోడె ప్రసాద్:** సమయం మళ్లీ వస్తుందో, లేదో సార్..

**11.20am**

మా నియోజకవర్గం ఓటర్లు అంతా కూడా అసెంబ్లీలో నేను సమస్యల మీద మాట్లాడతానా లేదా అని ఎదురుచూస్తున్నారు. దాదాపు పది రోజులనుంచి సమయాన్నంత ప్రతిపక్షం వాళ్లు వృథా చేశారు. ఇక్కడ ఉన్న ప్రతీ నియోజకవర్గ సభ్యులు ఎదురుచూస్తు ఉంటారు.

(ఆ సందర్భంలో ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

ఇది మాట్లాడవలసిన అవసరం ఉంది. ఈరోజు మీరు యనమలకుదురు నిత్యం మీరు బందరు రోడ్డులో ప్రయాణం చేస్తారు. యనమలకుదురులో 50వేల మంది జనాభా నివసిస్తూ ఉంటే చిన్న బ్రిటిష్‌కాలంలో నిర్మించిన బ్రిడ్జి మీద నుంచి దాదాపు ప్రతీరోజు రెండు, మూడు గంటలు అక్కడ ట్రాఫిక్ జాం అవుతోంది. ఆ బ్రిడ్జిని ఈరోజు ఇన్‌లాండ్ వాటర్ స్కీం అని చెప్పి రావడంతోటి కన్‌స్ట్రక్షన్ జరుగుతున్న బ్రిడ్జిని ఆపివేయడం జరిగింది. అది త్వరగా మీద్వారా

పూర్తి చేయమని చెప్పి ప్రభుత్వాన్ని అడుగుతున్నాం. అలాగే ఇదే పంట కాలువ రోడ్డు సార్. మన బందరు రోడ్డులో మీరు నిత్యం ప్రయాణం చేస్తున్నారు. పంటకాలవ రోడ్డు ఆల్టర్‌నేట్ బందరురోడ్డుకి ఇది సిద్దార్థ కాలేజీ అకాడమీ యాజమాన్యం కూడా ఫ్లైఓవర్ కట్టుకోమని అంగికరించింది. కానీ, అధికారుల నిర్లక్ష్యం వలన ఆ ఫ్లైఓవర్ నిర్మాణం అనేది దాదాపు ఆరు నెలల నుంచి కూడా మూలన పడివేసి ఆ ఫ్లైఓవర్ డిజైన్ తయారు చేయలేక వాళ్లందరు కూడా తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారు. ఆ అధికారులు త్వరగా పూర్తి చేసి ఆ పంట కాలవ రొడ్డును నిర్మించమని చెప్పి మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అలాగే మీ ద్వారా అధికారుల నిర్లక్ష్యం ఏవిధంగా ఉందని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇదే ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి ఎప్పుడో దాదాపు 70,80సంవత్సరాల క్రితం ల్యాండ్ ఎక్విజిషన్ చేస్తే ఒక కాలవ దగ్గర ఉన్న స్థలాన్ని ల్యాండ్ ఎక్విజిషన్ చేయకుండా ఈరోజు బ్రిడ్జి నిర్మాణం చేస్తే అది ప్రైవేట్ ల్యాండ్‌గా తేలి, ఇంతవరకు దానిని ల్యాండ్ ఎక్విజిషన్ చేయక దాదాపు రెండుమూడు సంవత్సరాల నుంచి బ్రిడ్జి నిర్మాణం చేసి అప్రోచ్ లేకుండా మిగిలిపోయింది. త్వరగా మీద్వారా ఆ ల్యాండ్ ఎక్విజిషన్ చేసి బ్రిడ్జి నిర్మాణం కూడా పూర్తి చేయాలని చెప్పి మీ ద్వారా కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

**మిస్టర్ డెప్యూటీ స్పీకర్:** మంత్రి గారూ.

**శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు(మైలవరం):** అధ్యక్షా, సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాం. తగిన చర్యలు తీసుకుంటాం.

(ఆసందర్భంలో వైకాపా సభ్యులు శ్రీ విశ్వసరాయి కళావతి మరి కొంతమంది సభ్యులు మైకు ఇవ్వమని గౌరవ ఉపసభాపతిని కోరారు)

**మిస్టర్ డెప్యూటి స్పీకర్:** అమ్జత్ భాషాగారూ.

**శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి (కడప):** అధ్యక్షా, ధన్యవాదాలు. ఈ కొత్త శాసనసభలో నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. గత కొన్ని సంవత్సరాలుగా ఈ మెడిసన్‌కు అడ్మిషన్‌కు సంబంధించిన విషయం. గతంలో ఎంసెట్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మెడిసన్‌కి సంబంధించిన అడ్మిషన్ చేసేవాళ్లు. దాంట్లో ఆ మహానేత దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి గారు ముస్లీం మైనారిటీలకు ప్రవేశపెట్టిన 4శాతం రిజర్వేషన్‌ల ద్వారా వందల సంఖ్యలో ప్రతీ సంవత్సరం వాళ్లకు అడ్మిషన్స్ వచ్చేవి.

(ఆ సందర్భంలో అధికార పక్ష సభ్యులు వాహ్వా వాహ్వా అని అన్నారు)

ప్రతీ ఏటా వందల సంఖ్యలో డాక్టర్లగా వాళ్లు చదివే అవకాశం వచ్చేది. కానీ, ఇవాళ 2017-18వ సంవత్సరం నుంచి కేంద్రప్రభుత్వం నీట్ నిర్వహించడం జరుగుతుంది. ఆ నీట్ ద్వారా ఈ అడ్మిషన్స్‌ను నిర్వహిస్తామని కూడా

చెప్పడం జరిగింది. ఈనీట్ ద్వారా ముస్లీం మైనారిటీలకు అన్యాయం జరిగే అవకాశాలున్నాయి. ఎందుకంటే, ఈరాష్ట్రంలో 4శాతం రిజర్వేషన్లు కల్పించడం జరిగింది ఆ మహానేత దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి గారు.

**మిస్టర్ డెప్యూటి స్పీకర్ః** జీరో అవర్‌లో మీరు ఎక్కువ సుదీర్ఘంగా కాకుండా సింపుల్‌గా చెప్పండి.

**శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారిః** కేంద్ర ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న నీట్, ఇవాళ దాంట్లో చూస్తే కేవలం ఓసీలకు ఎస్సీ, ఎస్టీలకు మాత్రమే రిజర్వేషన్లు ఉన్నాయి. కానీ, ఇక్కడ మన రాష్ట్రానికి వస్తే ముస్లీం మైనారిటీలు బిసి–ఈ కేటగిరి క్రిందకు వస్తారు. కానీ, వాళ్లకు ఏవిధంగా అడ్మిషన్ నిర్వహిస్తారు అనేది స్పష్టత లేదు. దానివల్ల ఇవాళ ముస్లీం మైనారిటీలు ఈ నీట్ ద్వారా ఎన్నో సీట్లు కొల్పోయే అవకాశాలు ఉన్నాయి. ఈనీట్ నిర్వహించడం వలన మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. కానీ, నీట్ నిర్వహిస్తే ముస్లీం మైనారిటీలకు ఏవిధంగా గతప్రభుత్వాలు గత సంవత్సరాల్లో ఏవిధంగా 4శాతం రిజర్వేషన్లు వాళ్లకు సీట్లు కేటాయించడం జరుగుతున్నదో అదే తీరులో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఈ నాలుగు శాతం రిజర్వేషన్ల ద్వారా సీట్లు కేటాయించాలని గౌరవ ముఖ్యమంత్రిగారికి ప్రభుత్వానికి నేను కోరుకుంటున్నాను. ఇంకొకటి, ఒక చిన్న సబ్మిషన్ అధ్యక్షా. ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని నేను ఒక్కటే కోరేది కేంద్ర ప్రభుత్వానికి ముస్లీం మైనారిటీలను OBC లుగా ట్రీట్ చేయాలని కూడా ఈ ప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి విన్నవించాలని నేను గౌరవంగా ఈ ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాను.

**మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః** మినిస్టర్ గారూ.

**శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు(మైలవరం)ః** అధ్యక్షా, సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాం. తగిన చర్యలు తీసుకుంటాం.

**మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః** చీఫ్ విప్ శ్రీ కాలవ శ్రీనివాసులు గారూ.

**శ్రీ కాలవ శ్రీనివాసులుః** అధ్యక్షా, ఈరోజు 11.30గంటలకు కమిటీ హాల్ వన్‌లో సిఆర్‌డిఏ వాళ్లు Concert Plan of Administrative City, అమరావతి నిర్మాణంలో భాగంగా జరిగే ఈ సిటీకి సంబంధించిన డిజైన్స్, వాటికి సంబంధించిన వివరాలను సభ్యులందరికీ కూడా పవర్ పాయింట్ ప్రజంటేషన్ రూపంలో వివరించాలని అనుకుంటున్నారు. కాబట్టి దయచేసి గౌరవ సభ్యులందరిని ప్రతిపక్ష నాయకులు, సభ్యులు అట్లాగే సభలో ఉండే సభ్యులందరినీ కూడా 11.30గం. నిలకు కమిటీ హాల్ నెం.1కి రమ్మని మీ ద్వారా ఆహ్వానిస్తున్నాం.

(ప్రతిపక్ష సభ్యులు జీరో అవర్ సార్ అని అన్నారు)

**మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః** శాసన సభ్యులందరు కమిటీ హాల్ నెం1లో జరుగుతున్న పవర్ పాయింట్ ప్రజంటేషన్‌కు రావలసిందిగా కోరుతూ ఇప్పుడు తేనేటి విరామం పది నిమిషాల సేపు ప్రకటించడం జరిగింది. Now, the House is adjourned for 10Minutes.

(The House then adjourned at 11.26 a.m.)

మ.1.40

**(విరామం అనంతరం సభ మధ్యాహ్నం 1.40గంటలకు మరల సమావేశమయింది.)**

**మిస్టర్ స్పీకర్:** మిర్చి తదితర వాణిజ్య పంటలకు ధరల స్థిరీకరణ, ధరల స్థిరీకరణ నిధి తదితర విషయాలను సభలో చర్చించుట గురించి సభ్యులు శ్రీ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది.

**శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి:** మరి దీని గురించిన చర్చసభలో ఎలా వస్తుంది సర్?

**మిస్టర్ స్పీకర్:** డిమాండ్లపైచర్చ సందర్భంగా మీకు అవకాశమొస్తుంది. ఆ తరువాత 304 నిబంధన కింద కూడా మాట్లాడడానికి అవకాశమొస్తుంది.

**<u>INTRODUCTION OF BILLS:</u>**

**MR. SPEAKER:** Now, moving the Government Bills.

**2. THE ANDHRA PRADESH MARITIME BOARD BILL, 2017.**

SRI K. ATCHANNAIDU (MINISTER FOR LABOUR AND EMPLOYMENT): On behalf of the Chief Minister I, beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Maritime Board Bill, 2017."

**MR. SPEAKER:** Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Maritime Board Bill, 2017."

(Pause)

The Motion was adopted and the Bill was Introduced.

**1. THE ANDHRA PRADESH LOGISTICS UNIVERSITY BILL, 2017.**

**SRI K. ATCHANNAIDU (MINISTER FOR LABOUR AND EMPLOYMENT):** On behalf of the Chief Minister I, beg to move:

**MR. SPEAKER:** Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Logistics University Bill, 2017."

(Pause)

The Motion was adopted and the Bill was Introduced.

**మిస్టర్ స్పీకర్:** నౌ డిస్కషన్ ఆన్ డిమాండ్స్, విచ్ వర్ ఆల్‌రెడీ మూవ్‌డ్.

**డా.డి.రామానాయుడు:** ధన్యవాదాలు అధ్యక్షా, వ్యవసాయ పద్దుల మీద మాట్లాడడానికి నాకు అవకాశం కల్పించిన సభా నాయకులు, గౌ. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి, మీకూ ముందుగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్ర నిర్మాణానికి గౌ.ముఖ్యమంత్రిగారు మూడు లక్ష్యాలుపెట్టుకొన్నారు. అందులో మొదటిది..... ప్రభుత్వాన్నినిర్మాణం చేసుకోవాలన్నది. రెండవది....... రాష్ట్రాన్ని నిర్మాణం చేసుకోవాలి, మూడవది, ప్రగతిని నిర్మాణం చేసుకోవాలి అనే మూడు ప్రధాన లక్ష్యాలతో ముందుకెళుతున్న పరిస్థితిని ఈ రోజు మనం చూస్తున్నాము. ఇందులో ప్రధానంగా చూసినట్లయితే నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణానికి ప్రాణం వ్యవసాయమయితే, రూపం పరిశ్రమలయితే, నడక మరియు నాయకత్వం నారా చంద్రబాబు నాయుడు గారు. అటువంటి నవ్యాంధ్ర ప్రదేశ్‌కు ప్రాణమైనటువంటి వ్యవసాయాన్ని రక్షించుకోవాలన్న ఉద్దేశంతో, కాపాడుకోవాలన్న లక్ష్యంతో ఇవ్వాళ వ్యవసాయానికి మన రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యతనిస్తూ భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా వ్యవసాయానికి రూ.18,214 కోట్ల బడ్జెట్‌తో ప్రత్యేక బడ్జెట్‌ను తీసుకురావడం ద్వారా ఈ ప్రభుత్వం వ్యవసాయ రంగాభివృద్ధికి ఎంతో దోహదపడుతున్నదని చెప్పవచ్చు.

అదేవిధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు రాష్ట్ర అభివృద్ధికి ఏవైతే సెవెన్ మిషన్స్ తీసుకున్నారో వాటిలో మొట్టమొదటగా వ్యవసాయరంగ ప్రాథమిక అభివృద్ది మిషన్‌ను తీసుకోవడమన్నది వ్యవసాయ రంగ అభివృద్ధి పట్ల ఆయనకున్న చిత్తశుద్ధికి నిదర్శనమని తెలియజేస్తున్నాను. ఇవాళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న రుణమాఫీ చరిత్రాత్మకం. గతంలో రెండుసార్లు మనం రుణమాఫి చూడడం జరిగింది. ఒకటి దేవీలాల్ గారు ప్రధానిగా వున్నప్పుడు, రెండవది మన్మోహన్ సింగ్ గారు ప్రధానిగా ఉన్నప్పుడు రెండుసార్లు కూడా కేంద్రమే రుణమాఫీ చేసిన పరిస్థితి. కాని కేంద్రంతో సంబంధం లేకుండా రాష్ట్రం మాత్రమే రుణమాఫీ చేసిన పరిస్థితి ఏదైనా ఉందా అంటే అది ఒక్క చంద్రబాబునాయుడు గారి ప్రభుత్వం మాత్రమేనని గుర్తుపెట్టుకోవలసిన అవసరముంది. ఇటువంటి రైతు రుణమాఫి పట్ల కూడా ప్రతిపక్షాలు అసత్యాలు, అబద్ధాలు చెబుతున్న పరిస్థితి. ఇప్పటివరకు రూ.24వేల కోట్ల రైతుల రుణమాఫీ జరిగిపోయిన దాని గురించి ఇవాళ రైతులు కాని ప్రజలు కాని గుర్తుపెట్టుకోవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను. గతంలో దేవీలాల్ గారు దేశమంతా కలిపి రూ.10 వేల్ల కోట్ల మేరకు రుణమాఫీ చేస్తే మన్మోహన్‌సింగ్ గారు దేశమంతా కలిపి రూ.52,3412 కోట్లు రుణమాఫీ చేశారు. ఇవాళ 13 చిన్న చిన్న జిల్లాలుగా వున్న మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే రూ.24 వేల కోట్లు రైతుల రుణ మాఫి చేసిన ఘనత మన ముఖ్యమంత్రి గారికే దక్కుతుంది. ఆ రోజున నేను కోఆపరేటివ్ బ్యాంకు చైర్మన్‌గా ఉన్నాను కాబట్టి చిన్నపిల్లలకు ఏదో చిన్న చాక్లెట్లు చేతిలోపెట్టినట్లుగా ఒక్కో రైతుకు ఐదువేల రూపాయలను చేతిలో పెట్టడం ద్వారా రాజశేఖర

రెడ్డి గారి ప్రభుత్వం రాష్ట్ర నిధుల నుంచి కేవలం రూ.1600 కోట్లు కేటాయించడం జరిగింది. అదే మా గౌ.ముఖ్యమంత్రి గారు ఇప్పటికే మొదటి, రెండవ విడతల ద్వారా రూ.11,500 కోట్లు రైతుల బ్యాంకు అకౌంట్లకు నేరుగా జమచేసిన తరువాత మూడవ విడత కింద ఈ సంవతరం బడ్జెట్‌లో రూ.3,600 కోట్లు కేటాయించడం జరిగింది. అంటే ఇప్పటివరకు రైతు రుణమాఫీ కింద రూ.15,100 కోట్లు కేటాయించిన ఘనత మా ముఖ్యమంత్రి గారిదనేనని తెలియజేస్తున్నాను.ఈ సందర్భంగా నేను ఒక ఉదాహరణ మీ దృష్టికి తీసుకురాదలిచాను. నేను నా నియోజకవర్గంలో ఈ మధ్య రైతు రుణవిముక్తి పత్రాలను ఇస్తున్నప్పుడు వాటిని అందుకుంటూ, అయ్యా మీ నాయకుడు చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నారు కాబట్టి రుణమాఫీ కింద నాకు రూ.38వేలు వచ్చాయి. అదే జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండి వుంటే ఆ రూ.38వేలు రుణమాఫీ కింద నాకు వచ్చేవి కావని ఒక వైఎస్సార్ పార్టీ రైతు నాతో చెప్పాడంటే ఇవ్వాళ రైతు రుణ మాఫీ కార్యక్రమం రాష్ట్రంలో ఎంత పెద్దఎత్తున్న జరిగిందన్నది తెలుసుకోవచ్చు.

రైతు రుణమాఫీ అంశం గురించి వైఎస్సార్ పార్టీ తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చలేదని ఇవాళ ఆంధ్రప్రదేశ్‌లో వున్న రైతాంగమంతా భావిస్తున్నది. ఎందుకంటే రైతు రుణ మాఫీ అమలు చేస్తే ఆ డబ్బంతా రైతుల బ్యాంకు అకౌంట్లలో వేయాల్సివస్తే తమకు ఏమీ కమీషన్లు రావన్నది వాళ్ల అభిప్రాయం. అంతేకాకుండా రైతు రుణమాఫి అమలు చేస్తే బడ్జెట్‌లో అత్యధిక భాగం ఆ పద్దు కిందికే పోయినట్లయితే తాము దిగమింగడానికి ఏమీ మిగలదన్న కారణం చేత ఆ రోజున వాళ్లు ఆ అంశాన్ని వాళ్ల ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టలేనన్నది నాభావన మాత్రమే కాక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజానీకం యొక్క భావన. ఇవాళ మనం ఈ రాష్ట్రంలో కాని, ఈ దేశంలో కాని చూస్తున్నదేమంటే ఎవరైనా సరే రోజువారీ వేతనం కాని, వారం వారీ వేతనం కాని లేదా నెలవారీ వేతనం కాని తీసుకోవడం మనం చూస్తుంటాం. కాని, సంవత్సరం వారీగా వేతనం తీసుకునేది మన దేశంలో ఒక్క రైతు మాత్రమేనని చెప్పకతప్పదు. అలా సంవత్సరానికొక్కసారి తీసుకునే జీతాన్ని కూడా కరవు తుఫాను, తదితర ప్రకృతివైపరీత్యాల కోసం ఖర్చు చేయాల్సివస్తున్న పరిస్థితుల్లో తన కుటుంబాన్ని కూడా పోషించుకోలేక రైతు ఆత్మహత్యకు పాల్పడుతున్న నేపథ్యంలో అలాంటి రైతు కుటుంబాలను ఆదుకోవాలన్న సదుద్దేశంతో ఈ దేశంలో ఎక్కడాలేనివిధంగా ఐదు లక్షల రూపాయలు అందిస్తున్న ప్రభుత్వం గౌ.నారా చంద్రబాబు నాయుడి గారి ప్రభుత్వమని తెలియజేస్తున్నాను.

**మ.1.50**

గత పది సంవత్సరాలుగా కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు మన రాష్ట్రంలో 24వేల మంది రైతులు చనిపోయిన పరిస్థితులలో అందులో ప్రత్యేకించి వై.ఎస్.రాజశేఖరరెడ్డి హయాంలో 14,079 మంది రైతులు చనిపోయారంటే సగటున రోజుకు 485 మంది రైతులు చనిపోతే వారికి ఒక్కొక్కరికి రూ.50వేలు మాత్రమే ఇవ్వడానికి కూడా వారి మనసు అంగీకరించని పరిస్థితిని ఆరోజులలో మనమందరం చూశాం. అప్పుడు ఆత్మహత్యల

నివారణకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు శూన్యం. ఆరంభ శూరత్వంగా హెల్ప్‌లైన్ మాత్రం పెట్టారు. ఆ హెల్ప్‌లైన్ కాస్త కొన్ని రోజులు అయ్యాక హెల్‌గా అంటే నరకంగా మారిపోయిన పరిస్థితి. అతి కొద్దికాలంలోనే హెల్ప్‌లైన్‌లు అంతర్థానమైన పరిస్థితి మేం చూశాం. ఈరోజున గౌరవ ముఖ్యమంత్రిగారు వ్యవసాయాభివృద్ధికి అనేకమైన కార్యక్రమాలు అమలుచేస్తున్నారు. పొలం పిలుస్తోంది, చంద్రన్న రైతు క్షేత్రాలకు రూ.17 కోట్లు కేటాయించడం ద్వారా చంద్రబాబు నాయుడుగారి ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా వ్యవసాయంలో పెట్టుబడులు తగ్గించాలని, దిగుబడులు పెంచాలనే ఆలోచనకు రూ.17కోట్ల రూపాయలు ఎంతో ఉపయోగపడుతుందని భావిస్తున్నాను. ఎందుకంటే గతంలో ఒక్క అక్షరం ముక్క రానివారిని, సెంటు పొలంలేని వారిని అందరినీ ఆదర్శరైతులుగా నియమించి ఆరోజుల్లో రాజకీయ పునరావాసం కల్పించి వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టిన పరిస్థితిని ఆరోజులలో మేం చూశాం. కానీ ఈరోజు చంద్రబాబు నాయుడుగారి ప్రభుత్వం విద్యావంతులైన 4,384 మంది ఎంపీఓలను ఈ రాష్ట్రంలో వ్యవసాయశాఖలో నియమించడం ద్వారా మన రైతాంగానికి విలువైన సూచనలు, సలహాలతో అభివృద్ధిలో ముందుకు నెడుతున్న పరిస్థితిని కూడా ఈరోజు మన రాష్ట్రంలో చూశాం.

మన ఆంధ్రప్రదేశ్‌లో శాయిల్ హెల్త్‌కార్డులు కూడా ఇచ్చారు. రైతు వ్యవసాయం చేసే భూమిలో ఏయే పోషకాలు ఎంత స్థాయిలో ఉన్నాయో లెక్కించే విధంగా సాయిల్ హెల్త్ కార్డులు ఈ రాష్ట్రంలో మొత్తం 70లక్షలు ఇవ్వడం వలన కచ్చితంగా రాబోయే రోజులలో పెట్టుబడులు తగ్గించి దిగుబడులు పెరగడానికి ఉపయోగపడుతుంది. సేంద్రీయ, ప్రకృతి వ్యవసాయంకోసం బడ్జెట్‌లో రూ.25కోట్లు కేటాయించడం ద్వారా వ్యవసాయంలో వ్యయం తగ్గించడంతోబాటు సుస్థిరమైన జీవనానికి కూడా కచ్చితంగా ఉపయోగపడుతుంది. వ్యవసాయంలో యాంత్రీకరణకోసం బడ్జెట్‌లో రూ.147కోట్లు కేటాయించారు. వ్యవసాయానికి అవసరమైన పనిముట్లను మన పొరుగున ఉన్న కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలు మిగులు రాష్ట్రాలు అయినా ఆ రాష్ట్రాలు కూడా ఇవ్వలేని పరిస్థితుల్లో మన రాష్ట్రంలో లోటు బడ్జెట్ ఉన్నా వ్యవసాయ యాంత్రీకరణకోసం 50 నుంచి 75శాతం సబ్సిడీతో వ్యవసాయ యాంత్రీకరణను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం చంద్రబాబు నాయుడుగారి నాయకత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వం. పవర్‌టిల్లర్ ధర రూ.1.65లక్షలుంటే రూ.55వేల నుంచి 75వేల రూపాయలతో ప్రభుత్వం అందిస్తున్నది. కంబైన్డ్ హార్వెస్టర్ ధర రూ.24లక్షలుంటే దానిని రూ.12 లక్షలకే ఇచ్చే విధంగా ప్రభుత్వం చేసింది. ఇంత పెద్దఎత్తున వ్యవసాయ యాత్రీకరణకు చంద్రబాబు నాయుడుగారి ప్రభుత్వం తోడ్పాటును అందిస్తున్నది.

వ్యవసాయానికి సంబంధించి మార్కెటింగ్ యార్డులకు సంబంధించిన రోడ్లను అభివృద్ధి చేస్తున్నది. రైతులు తాము పండించిన పంటలను ఇంటికి, ఆ తరవాత మార్కెట్లకు తరలించడానికి అవసరమైన పుంత రోడ్లు, లింక్ రోడ్లు గానీ సరిగా లేని పరిస్థితులలో 2004కు ముందు చంద్రబాబు నాయుడుగారి నాయకత్వంలోని ప్రభుత్వం ఆయా రోడ్లకు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీల నిధులను ఉపయోగించారు. 2004నుంచి 2014వరకు ఆ పది

సంవత్సరాల కాలంలో లింక్ రోడ్లకు గానీ, పుంత రోడ్లు గానీ వేయలేని పరిస్థితిని మేం చూశాం. మరలా చంద్రబాబు నాయుడుగారి అధికారంలోకి వచ్చిన తరవాత వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ నుంచి 20శాతం నిధులు, ఉపాధి హామీ పథకం నుంచి 20శాతం నిధులు ఇచ్చి మరలా ఇవాళ రైతాంగం తాను పండించిన పంటను ఇంటికి తీసుకెళ్లడానికి పుంత రోడ్లు, లింక్ రోడ్లు ఇస్తున్న ఘనత తెలుగుదేశం పార్టీది, చంద్రబాబు నాయుడుగారిది.

అంతేకాదు, ప్రత్యేకంగా మా ఉభయ గోదావరి జిల్లాలలో దాళ్వా పంటకు నీటిఎద్దడి ఏర్పడిన పరిస్థితులలో కూడా చంద్రబాబు నాయుడుగారు చొరవ తీసుకొని ఒక్క ఎకరం కూడా ఎండిపోకుండా 40టీఎంసీల నీటిని ఉభయ గోదావరి జిల్లాలలకు అందించి ఒక్క ఎకరం పంట కూడా ఎండిపోకుండా 8లక్షల ఎకరాలలో పంటను కాపాడడమే కాకుండా రికార్డు స్థాయిలో దిగుబడిని పెరిగింది. గతంలో ఎకరాకు దాదాపు 30-40బస్తాలు దిగుబడి వస్తుంటే ముఖ్యమంత్రిగారి స్ఫూర్తితో నీటి సదుపాయంతో 60-70 బస్తాలు పండించిన ఘనత గత సంవత్సరం ఉభయ గోదావరి జిల్లాలలో రబీ సీజన్‌లో చూశాం. చంద్రబాబు నాయుడుగారి ఆలోచన ఒకటే. వ్యవసాయం బాగుండాలంటే వ్యవసాయ అనుబంధ రంగ పరిశ్రమలను కూడా అభివృద్ధి చేయాలనే ఆలోచనలో భాగంగానే పశుగణ రంగ సంస్థలకు సంబంధించి రూ.854కోట్లు కేటాయించంతో ఈ రాష్ట్రంలో 2016-17లో పెరిగిన 12.08శాతం పాల దిగుబడి, మాంసం దిగుబడి 10.94శాతం పెరిగింది. గుడ్ల ఉత్పత్తిలో 11.99 శాతం పెరిగింది. అంటే ఇవాళ ఈ పశుగణ రంగ సంస్థలకు ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఈ ప్రభుత్వం రెండంకెల అభివృద్ధి రేటు సాధించాలంటే మత్స్యరంగాన్ని చంద్రబాబు నాయుడుగారు గ్రోత్ ఇంజన్‌గా తీసుకున్న కృషి వల్ల మన రాష్ట్రానికున్న 974 కి.మీ. తీరప్రాంతం ఉండడంతో చేపలు, రొయ్యల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపిన ఘనత వారికే దక్కుతుంది. వ్యవసాయంలోనే కాదు గతంలో ఏ ప్రభుత్వం కూడా ప్రత్యేకించి చేపలు, రొయ్యలు సాగుచేస్తున్న రైతులను ఎక్కడా ఎపుడూ ఆదుకోలేదు. అటువంటిది చేపల చెరువులు, రొయ్యల చెరువులలో ఏరియేటర్స్‌కు గానీ, సోలార్ పంపుసెట్లకు గానీ విద్యుత్‌లో 50శాతం సబ్సిడీ అందిస్తున్నాం. అంతేకాదు, గత ప్రభుత్వాలు రొయ్యల రైతులకు అందిస్తున్న విద్యుత్‌కు యూనిట్‌కు రూ.6.75 పై. వసూలు చేస్తుంటే ఈరోజు దానిని రూ.3.60పై.లకే అందిస్తున్నది. కాబట్టి తెలుగుదేశం ప్రభుత్వం రొయ్యలు, చేపల చెరువులు సాగుచేస్తున్న రైతులకు కూడా ప్రోత్సాహం అందిస్తున్నది. ఈ రకమైన చర్యల వలన చేపలు, రొయ్యల సాగులో మన రాష్ట్రం అభివృద్ధి సాధించిందని తెలియజేస్తున్నాను. వ్యవసాయ రంగంలో అతి ముఖ్యమైన ఉద్యానరంగం. ఉద్యానరంగంలో ప్రభుత్వం చేసిన కృషివలన 2015-16లో 9.95శాతం వృద్ధి రేటు సాధిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అనగా 2016-17లో 18.33శాతం వృద్ధి రేటుకు చేరుకున్నామంటే చంద్రబాబు నాయుడుగారి ప్రభుత్వం ఉద్యాన పంటలను కూడా గ్రోత్ ఇంజన్‌గా గుర్తించి చేసిన కృషి వలననే సాధ్యమైంది. అంతేకాదు పూల నర్సరీలతో విలసిల్లే మా కోనసీమ ప్రాంతంలోని ప్రాభవం, వైభవం దేశం అంతా విస్తరించేలా కృషి చేయాలని కోరుతున్నాను.

అదే విధంగా మా కోనసీమ ప్రాంతంలో పండించే కొబ్బరికి లాభసాటి ధర లేని పరిస్థితులున్నాయి. ఇండోనేషియా, మలేషియా దేశాలలో కొబ్బరి ఉత్పత్తులైన కొబ్బరి నూనె, కొబ్బరిపాలు, కొబ్బరి పౌడర్ లాంటి బైప్రొడక్టులను తయారుచేసి ఇతర దేశాలకు ఎగుమతి చేసి వారి దేశాలకు కొబ్బరిని కూడా ఒక ప్రధాన ఆదాయ వనరుగా ఏవిధంగా మలచుకుంటున్నారో అదేవిధంగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా కొబ్బరికి ప్రాధాన్యత ఇచ్చి అటువంటి అనుబంధ పరిశ్రమలకు కూడా భవిష్యత్తులో నెలకొల్పాలని మీద్వారా ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

**2.00 pm**

**మిస్టర్ స్పీకర్:** సమయం సరిపోదండీ. Please conclude.

**డా.నిమ్మల రామానాయుడు:** సార్, రెండు నిమిషాల్లో ముగిస్తాను. అధ్యక్షా, వ్యవసాయానికి సంబంధించి అవసరమైన నీరు ఏదైతే ఉందో అటువంటి నీటిని అందించాలనే ఉద్దేశంతో నదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టిన పరిస్థితి. గతంలో మనం చూశాం. మన తెలుగువాడు, కె.ఎల్.రావు గారు ఆరోజు నదుల అనుసంధానం చేయాలని చెప్పారు. గంగానది నుంచి మహానది, మహానది నుంచి గోదావరి, గోదావరి నుంచి కృష్ణా, కృష్ణా నుంచి కావేరి అంటే నదుల పూలమాల అంటే garlanding of rivers ని ఏర్పాటు చేయాలని ఆరోజు కె.ఎల్.రావు గారు చెబితే అది ఈరోజు వరకూ ఒక కలగా మిగిలిపోయిన పరిస్థితుల్లో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి చొరవ, కృషితో ఈరోజు నదుల అనుసంధానానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గోదావరి జలాల గురించి ఆరోజు విశ్వనాథ సత్యనారాయణ గారు పవిత్రమైన గోదావరి జలాలు భారతదేశంలో చరిత్ర సృష్టిస్తాయని చెప్పారు. ఆరోజు ఆరుద్ర గారు చెప్పారు. పసిపిల్లవాడికి అందని తల్లిపాల వలె ఈ నీరంతా వృధాగా సముద్రంలో కలిసి పోతుందని. అటువంటి విషయాలన్నీ దృష్టిలో పెట్టుకున్న చంద్రబాబు నాయుడు గారు గోదావరిలో వృధాగా పోతున్న నీటిని పోలవరం ప్రాజెక్టు ద్వారా.... అటువంటి పోలవరం ప్రాజెక్టును కూడా ప్రత్యేకించి ప్రతీ సోమవారం పోలవరం అనే పేజీగా మలచుకుని 2018 కల్లా గ్రావిటీ మీద వాటర్ ఇచ్చే విధంగా 2019 కల్లా పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసే విధంగా ఆయన చేస్తున్న కృషికి రాష్ట్ర రైతాంగమంతా కృతజ్ఞతలు తెలియచేస్తున్నారు. ఇదే సందర్భంలో పోలవరం ప్రాజెక్టు గురించి ప్రతిపక్ష సభ్యులు అసత్య ప్రచారం చేస్తున్నారు. ఎందుకంటే మొన్ననే జగన్మోహన్ రెడ్డి గారు మాట్లాడుతూ దేశంలో 8వ స్థానంలో ఉంది మా మనస్సాక్షి, మా అంతర్‌సాక్షి అని చెప్పారు. అదే మనస్సాక్షి, అదే అంతర్‌సాక్షి ఈ పోలవరం ప్రాజెక్టు మీద ఆరోజు 7 ముంపు మండలాలు ఏవైతే ఉన్నాయో, ఆ 7 ముంపు మండలాలు ఆంధ్ర ప్రాంతానికి బదిలే చేస్తే ఒకే రోజు ఒకే పత్రిక మూడు ప్రాంతాలలో, మొదటి పేజీలో మూడు రకాలైన స్టేట్‌మెంట్స్ వచ్చాయి.(పత్రికలు చూపిస్తూ). ఆంధ్రప్రదేశ్ మెయిన్ పేజీలో "ముంపు మండలాలు మన రాష్ట్రానికే" అని ప్రచురించారు. సంతోషం. అదే పేపరు, అదే రోజు హైదరాబాద్ ఎడిషన్‌లో "పోలవరానికి ఓ.కె." అంటే మధ్యస్తంగా అక్కడ స్టేట్‌మెంటు. తెలంగాణలో వచ్చిన మెయిన్ ఎడిషన్‌లో "కేంద్రం ముంచేసింది" అని ప్రచురించారు. ఏంటధ్యక్షా ఇది. అంటే అక్కడ తెలంగాణ ప్రజలను రెచ్చగొట్టడం. అంటే ఈ రకంగా ఒకే రోజు ఒకే పత్రిక మూడు ప్రాంతాల్లో మూడు విభిన్నమైనటు వంటి వార్తలను మెయిన్ ఎడిషన్‌లో స్టేట్‌మెంటు ఇచ్చిన పరిస్థితి, దుస్థితి ఉన్న పత్రిక మన రాష్ట్రంలో ఉండటం చాలా దురదృష్టకరమని ఈ సందర్భంగా మీకు గుర్తు చేస్తున్నాను.

ఈ రకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇటువంటి పరిస్థితులు, ఇటువంటి ప్రతిబంధకాలు, ఇటువంటి అడ్డంకులు ఎదురైనప్పటికీ కూడా ఈరోజు తెలుగుదేశం ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు సాగునీటికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న భూమి ఏదైతే ఉందో 67.2 శాతం సేద్యంలో ఉంటే ఇంకా సేద్యానికి నోచుకోనటువంటి 32.8 శాతం భూమి ఏదైతే ఉందో దానికి కూడా సాగునీరు అందించాలనే ఉద్దేశంతో ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్టులను పూర్తి చేస్తూ కచ్చితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని భవిష్యత్తులో కరవు రహిత రాష్ట్రంగా మలచాలని ఇవేళ చంద్రబాబు నాయుడు గారు వ్యవసాయ శాఖా మంత్రి గారి ద్వారా ప్రవేశ పెట్టిన వ్యవసాయ పద్దులేవైతే ఉన్నాయో వాటన్నింటినీ రాష్ట్ర ప్రజల తరపున మనస్ఫూర్తిగా అభినందిస్తూ బలపరుస్తున్నాను.

**మిస్టర్ స్పీకర్:** డిమాండ్స్ చాలా ఉన్నాయి. సభ్యులు పరిమిత సమయంలో మాట్లాడితే అందరికీ అవకాశం వస్తుంది.

**శ్రీ వై.విశ్వేశ్వరరెడ్డి (ఉరవకొండ) :** గౌరవనీయులైన సభాపతి గారికి, మంత్రులు, శాసనసభ్యులందరికీ అభివందనాలు తెలియచేస్తూ ఈరోజు ఎట్టకేలకు వ్యవసాయ బడ్జెట్ పైన, అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న తీవ్ర కరవు పరిస్థితి పైన మాట్లాడే అవకాశం వచ్చింది. కానీ రాష్ట్రంలో చాలామంది చెబుతున్న దాని ప్రకారం బహుశా 165 సంవత్సరాల్లో ఇట్లాంటి దారుణమైన కరవు పరిస్థితులు, వర్షం ఇంత క్షీణించిన పరిస్థితి లేదని చెబుతున్నారు. రాష్ట్రంలో దాదాపు 10 లక్షల హెక్టార్లలో బీడుగా ఉన్న పరిస్థితి ఉంది. మరో 10 లక్షల హెక్టార్లలో పంటలు పూర్తిగా ఎండిపోయిన పరిస్థితి. 50 శాతం కూడా పంట పండని పరిస్థితి. రాష్ట్రంలో పరిస్థితి చాలా దారుణంగా ఉంది. కానీ పాపం ఈ సభ ప్రారంభమైనప్పటి నుంచీ కూడా బహుశా ఈ వాతావరణమే ఏమో గానీ ఈ ప్రభుత్వానికి చాలా ఆహ్లాదకరమైన వాతావరణం ఉన్నదేమో, అందుకనే వచ్చిన రోజు నుంచీ గ్రోత్‌ను అంగీకరించండని మామీద చాలా ఒత్తిడి తీసుకుని వస్తున్నారు. నిజమే అని మేము కూడా అనుకున్నాం ఒకసారి, గ్రోత్ అంగీకరిస్తే ఒకరోజైనా అందరూ ప్రశాంతంగా నిద్రపోతారేమో అనుకున్నాను. అయితే ఒకసారి పాపం అందామా అంటే అట్లాంటి పరిస్థితి లేదు. గ్రామాలకు వెళితే పంటలు బ్రహ్మాండంగా ఉన్నాయి, రాష్ట్రమంతా అభివృద్ధి బ్రహ్మాండంగా సాధించామని గ్రామాల్లోకి వెళ్లి ఉపన్యాసం ఇస్తే , గ్రామాల్లో మా చెంపలు పగిలే పరిస్థితి ఉంది సార్. అందుకనే సారీ, వాళ్లు చెప్పిన దానికి మేము అంగీకరించలేక పోతున్నాం.

సార్, ఇన్ని లక్షల హెక్టార్లు బీడుగా ఉండటమే కాకుండా ఈ రాష్ట్ర విభజన జరిగిన తరువాత మన చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత కూడా రాష్ట్రంలో 2014-15 లో 664 మండలాలకు 238 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించారు. 2015-16లో 359 మండలాలు అంటే 54 శాతం, 2016-17లో 301 మండలాలను అంటే దాదాపు 45.33 శాతం మండలాలను కరవు మండలాలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇదే రాయలసీమ 4 జిల్లాల్లో అయితే 234 మండలాలకు 2014-15లో 155 మండలాలు అంటే 66 శాతం, 2015-16లో దాదాపు 212 మండలాలు అంటే 90.5 శాతం, 2016-17లో 197 మండలాలు అంటే 87 శాతం వీటిని కరవు మండలాలుగా విభజించడం జరిగింది. దాదాపుగా 36 శాతం కరవు ఉన్న పరిస్థితి రాష్ట్రంలో చూస్తున్నాం. పరిస్థితి ఇంత తీవ్రంగా ఉంది. ఈ పరిస్థితుల్లో కూడా మేము వృద్ధి సాధించా

మని చెబుతున్నారు. ఇంత కరవు ఉన్నప్పుడైనా సరే ప్రభుత్వం వృద్ధి సాధించడానికి రైతులకేమైనా సహకారం అందించిందా, రైతులకు అవసరమైన ఇన్‌పుట్ అందించడంలో గానీ, రైతులకు అవసరమైన బ్యాంకు రుణాలు అందించడంలో గానీ, రైతులకు సంబంధించిన ఇన్సూరెన్స్ అందించడంలో గానీ లేదా ఏరకంగా చూసినా ఈ కరవుకు సంబంధించి మానవతా దృక్పథంతో ఏదైనా సహాయం చేసిందా అంటే ఏ రంగం చూసినా కూడా వాళ్లు అభినందించుకునేటట్లుగా లేదు. ఈరోజు రుణమాఫీ ప్రకటించే నాటికి దాదాపుగా రూ.87,000 కోట్లు అప్పు ఉంటే ఈరోజు అది రూ.1,03,000 కోట్లకు పెరిగిపోయిందంటే రుణమాఫీ మేము బ్రహ్మాండంగా చేశాం, రైతులకు ఉపశమనం కలిగించామని చెప్పారు.

***2.10 pm***

టోటల్‌గా ఉన్న అప్పులు ఏ విధంగా పెరుగుతాయని నేను అడుగుతున్నాను. వాళ్లు రూ.10వేల కోట్లను రద్దు చేయలేదని నేను అనడం లేదు. కానీ మీరిచ్చిన రూ.10 వేల కోట్లు సరైన సమయంలో అందించకుండా, మీరు చెప్పిన హామీ ప్రకారం అమలు చేయకపోవడం వల్ల, మభ్యపెట్టే రీతిలో అమలు చేయడం వల్ల ఇది రైతాంగానికి భారంగా మారిపోయింది. రైతాంగానికి నిజంగా వీళ్లు రూ.10 వేల కోట్లను ఇప్పటివరకు ఇచ్చినా కూడా, రైతులెవ్వరూ సంతృప్తికరంగా లేని పరిస్థితి ఉంది. ఎందుకంటే ఈరోజు రాష్ట్రరైంతాంగంలో ఈ మధ్యనే, 197 ఎస్ఎల్‌బీసీ లెక్కల ప్రకారం, రాష్ట్రంలో ఈరోజు లక్షా పది వేల అకౌంట్స్ ఉంటే, 31 వేల అకౌంట్స్ ఓవర్ డ్యూ అయినాయి. కోటి పది లక్షల్లో 31 లక్షల అకౌంట్స్ ఓవర్ డ్యూ అయినాయి. ఇంకా బ్యాంకు మెట్లే ఎక్కడానికి వీల్లేకుండా, బ్యాంకు దగ్గరకు పోయే పరిస్థితి లేకుండా, 8,41,190 ఎన్‌పిఎస్ అయినాయి. ఇది దేశంలో ఎన్‌పిఎస్ ఒక్క శాతం నుంచి రెండు శాతం ఉంటే, మన రాష్ట్రంలో అయిదు శాతానికి పెరిగిపోయాయి. అంతేకాకుండా వ్యవసాయ ఋణాలకు సంబంధించి కూడా, ఇంత కరవులో కూడా, పాత కాలం నుంచి ఎప్పుడు చూసినా 100 శాతం, 103 శాతం, 120 శాతం వరకు ఇచ్చారు. కానీ రెండు సార్లు, ఈ గవర్నమెంటు వచ్చిన తర్వాత మూడు సంవత్సరాలలో రెండు సంవత్సరాలు టార్గెట్ కూడా రీచ్ కాలేకపోయింది. అయినా సరే బ్రహ్మాండంగా మేము రుణ ఉపశమనం చేశాం, రైతు ఋణాల విషయంలో చాలా గొప్పలు చెప్పుకుంటున్నారు. కానీ మేమనేది ఈరోజు ఎక్కడో ఋణాలు రద్దు అయినాయి అంటున్నారు. ఋణాలు రద్దు అయినా కూడా వాస్తవంగా వాళ్లకు అప్పు పెరిగిందా లేదా అనేది ప్రభుత్వం చూడండి. నేను మంత్రిగారి దృష్టికి తెచ్చేదేమంటే, మీరు గొప్పలు చెప్పుకోవడానికి ప్రయత్నం చేయడానికి బదులు, వాస్తవాలను అంగీకరించండి. వాస్తవాలను అంగీకరించినప్పుడే మనం ఏదైనా సహాయం చేయాలనే మనస్సు వస్తుంది. అందుకని మీరు ఏ రంగంలోనైనా గొప్పలు చెప్పుకోండి గానీ, వ్యవసాయ రంగంలో మాత్రం గొప్పలు చెప్పుకోవద్దని నేను కోరుతున్నాను.

(అంతరాయం)

ప్రతి సంవత్సరం ఋణాల అందుబాటనేది తగ్గుతోంది. ఇంత తీవ్రమైన కరవు ఉన్న పరిస్థితుల్లో, ప్రభుత్వం 301 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించింది. అసాధారణంగా రబీలో వర్షపాతం అనేది మైనస్ 71 శాతానికి

పడిపోయింది. ఈ రోజు పంటలు బ్రహ్మాండంగా పెరిగాయి అంటున్నారు, ఏ విధంగా సాధ్యమని అడుగుతున్నాను. ఖరీఫ్‌లో ప్రధానమైన జూలై నెలలో, ఆగష్టు నెలల్లో 54 శాతం, ఆగష్టు చివర్లో వర్షాలు పడితే కొంత కుదుటపడినట్లు కనిపించినా, వాస్తవానికి మొత్తం పంటలన్నీ దెబ్బతిన్న పరిస్థితి. రాష్ట్రంలో దాదాపు 10 లక్షల ఎకరాల్లో పంట ఎండిపోయింది. ఒక్క అనంతపురం జిల్లాలోనే మొత్తం వేరు శనగ అంతా తుడిచిపెట్టుకుపోయింది. ఇంత తీవ్రమైన కరవొస్తే, ఇంత గొప్పగా చెప్పుకునే ప్రభుత్వాన్ని నేను ఒక్కటే అడుగుతున్నాను. మీరు కరవు మండలాలను జూలై నెలలోనే, ధారుణమైన కరవు రాబోతోందని మీకు తెలిసినా కూడా, కరవు ఏర్పడుతుందనే విషయాన్ని మధ్యంతర నివేదిక ద్వారా ఎందుకు కేంద్ర ప్రభుత్వానికి సకాలంలో పంపలేకపోయారని నేను అడుగుతున్నాను. మీరెప్పుడు సార్ కరవు మండలాలను గుర్తించింది? అక్టోబర్ నెలలో కరవు మండలాలను గుర్తించి, నవంబర్ నెలలో రెమ్యునరేషన్ చేసి, ఢిల్లీకి మీరు ఎప్పుడు పంపించారు? సెంట్రల్ టీమ్స్ ఎప్పుడు వచ్చాయి? వాళ్లు జనవరి-ఫిబ్రవరి నెలల్లో వస్తే ఏమి పంట చూస్తారని నేను అడుగుతున్నారు. ఇదే పరిస్థితి గత మూడు సంవత్సరాలుగా కొనసాగుతోంది. ప్రక్కనున్న ఛత్తీస్‌ఘడ్, కర్ణాటక రాష్ట్రాలు మధ్యంతర నివేదికలను తెప్పించుకొని వాళ్లు సహాయం పొందుతుంటే, వీళ్లు చేసింది ఏముందని నేను అడుగుతున్నాను.

పోనీ ఇప్పటికైనా సరే ఈరోజు ఈ కరవును పరిష్కరించామని చెప్పుకుంటున్నారు. నిజంగా అత్యంత ధారుణమైన విషయం రెయిన్‌గన్స్ ద్వారా, నిజమే సంకేతికంగా కొత్త విషయాన్ని ముందుకు తేస్తే ఎవరైనా అభినందిస్తారు. కానీ ఈ రోజు మొత్తం కరవుకు రెయిన్‌గన్స్ ద్వారా పరిష్కారం చూపినట్లు చెబుతున్నారు. రెయిన్‌గన్స్ ఎప్పుడు వచ్చాయి సార్? పంట అంతా ఎండిపోయిన తర్వాత, పుష్కరాల్లో మునిగితేలి ఆగష్టు 25వ తేదీ తర్వాత అనంతపురం జిల్లాకు ఐఏఎస్ ఆఫీసర్లు, మంత్రులు, ఎమ్మెల్యేలందరు ఒక సినిమా షూటింగ్‌కు వచ్చినట్లు రావడం జరిగింది. వచ్చిన తర్వాత నీళ్లిచ్చి ముఖ్యమంత్రి గారు చెప్పారు సార్.. నా జీవితం ధన్యమైయ్యింది, ప్రపంచానికే, దేశానికే రెయిన్‌గన్స్ ఆదర్శమని చెప్పడం జరిగింది. నిజమా సార్ ఇది? మీరు కాపాడామని చెప్పిన పంట, ఆగష్టు చివరి వారంలో అల్పపీడనం కారణంగా మూడు రోజుల పాటు వర్షాలు పడితే, దానిని కూడా వీళ్ల ఖాతాల్లో వేసుకొని చెబుతున్నారు. వ్యవసాయశాఖా మంత్రిగారైతే ఒకేసారి ప్రెస్ మీట్ పెట్టి, ఇన్ని వందల కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీని ఆదా చేశాం, ఇన్ని లక్షల ఎకరాల్లో పంటను కాపాడామని చెప్పారు. మీరు నిజంగా కాపాడితే ఒకే సార్. కానీ నేనదేది ఆత్మ వంచన చేసుకోవద్దని నేను చెబుతున్నాను. కరవు ప్రాంతం రైతాంగం పట్ల, అదీ కాకుండా అనంతపురం జిల్లాలో మూడు సంవత్సరాలపాటు వరుసగా 63 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించారు. అదే విధంగా రాయలసీమ జిల్లాల్లో 90 శాతం, 80 శాతం కరవు మండలాలుగా ప్రకటించిన జిల్లాల విషయంలో మీరు పరిహాసమాడటం ఏమిటని అడుగుతున్నాను. రెయిన్‌గన్స్ ద్వారా ఎట్లా సాధ్యమవుతుంది సార్? అనంతపురం జిల్లాలో ఈరోజు ఏమిటి పరిస్థితి? రెండున్న లక్షల బోర్లలో లక్షన్నర బోర్లు ఈరోజు ధారుణమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. ఒకటిన్నర ఇంచుదాటి వాటర్ రాని పరిస్థితి ఉంది. రెయన్‌గన్స్‌ని వాడాలంటే రెండున్నర

ఇంచుల నుంచి మూడు ఇంచుల నీళ్లైనా ఉండాలి. అలాంటప్పుడు రెయిన్‌గన్స్ ద్వారా ఎట్లా కాపాడతారని అడుగుతున్నాను. ఇంకొకటి కూడా అడుగుతున్నాము. రెయిన్‌గన్స్‌కి సంబంధించి లోతుగా పరిశీలన చేయమని నేను అడుగుతున్నాను. ఎందుకంటే ఈరోజు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అనంతపురంలో ఎఫెక్టివ్ రెయిన్‌ఫాల్ 540 ఎంఎమ్ ఎప్పుడో మూడేళ్లకు నాలుగేళ్లకు ఒకసారి వస్తుంది. మొత్తంగా అయిదేళ్లకు కలిపినా 30 టిఎంసీల నీళ్లు వర్షం ద్వారా రావు. అలాంటి జిల్లాలో రెయిన్‌గన్లను వాడతామంటున్నారు. ఇంకుడు గుంతలైతే ఓకె. మీరు లైనింగ్ చేస్తామంటున్నారు. ఇప్పటికే బోర్లన్నీ ఎండిపోయే పరిస్థితి. వాటర్ ఎంత డిప్లీట్ అయ్యిందో మీకందరికీ తెలుసు. ఈ పరిస్థితుల్లో రెయిన్ గన్లను వాడటం ఏ విధంగా సమంజసమని నేను అడుగుతున్నాను. మొత్తం బోర్లన్నీ ఎండిపోవాలని మీరేమైనా కంకణం కట్టుకున్నారా? ఈరోజు ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతుల ప్రధానమైన అప్పు కారణాల్లో బోర్‌వెల్స్ డిగ్గింగ్ కూడా ఒక ప్రధానమైన కారణం. ఇవన్నీ మీరు పరిశీలన చేశారా అని అడుగుతున్నాను. అనంతపురం లాంటి జిల్లాల్లో ఆవిరి నష్టాలను గురించి మీరెప్పుడైనా పరిశీలన చేశారా? 25 రోజులకు ఒకసారి డ్రై స్పెల్స్ వస్తుంటే మేము పంట కుంటల్లో నీళ్లు నిలబెడతామంటున్నారు. లైనింగ్ చేసి మరీ నిలబెడతామంటున్నారు. అంటే అవన్నీ ఆవిరైపోవాలనా సార్? అక్కడ సైన్టిఫిక్‌గా ఆవిరి నష్టాలు ఏమిటి? అక్కడ ఉన్న వర్షపాతం ఏమిటి? అక్కడ ఉన్న అండర్‌గ్రౌండ్ వాటర్ పరిస్థితి ఏమిటి? వీటన్నింటినీ మీరు పరిగణనలోనికి తీసుకున్నారా అని అడుగుతున్నాను. ఎన్ని ఎకరాల పంటను మీరు కాపాడారని నేను అడుగుతున్నాను. మీరు ఈరోజు పంటను కాపాడి ఉంటే 63 మండలాలకు 63 మండలాలు కరవుగా ఎందుకు గుర్తిస్తారని నేను అడుగుతున్నాను.

ఈరోజు అక్కడ ఏమిటి సార్? ఉపాధి పనులకు సంబంధించి లక్షల మంది వలసలు పోతున్నారు. మూడు లక్షల మంది వలసలు పోతే ప్రభుత్వం గుర్తించకపోతే ఎట్లా అని అడుగుతున్నాను. నేను ప్రభుత్వాన్ని కోరేది ఒక్కటే వాస్తవాలను చెప్పండి. వలసల్ని మీరు గుర్తించకపోతే మీరు ఏ విధంగా వ్యవసాయ కార్మికులను కాపాడతామని చెబుతున్నారు. మీరు లగ్జరీకి అంటున్నారు. నేను కాదు సార్ విలేకర్లతో అందరం కలిసి వెళదాం. రాష్ట్ర మంత్రులు కూడా రండి. అపోజిషన్ లీడర్లందరం వెళదాం. ఇంకా ఏమైనా పార్టీలు ఉన్నా తీసుకొని వెళదాం. ఈరోజు సిపిఐ వాళ్ల ఆధ్వర్యంలో మొత్తం విలేకర్లందరూ అక్కడికిపోయి పరిశీలన చేసి వచ్చి, రిపోర్టర్లు ఎంతో మంది ఉపాన్యాసం ఇచ్చేటప్పుడు కళ్లల్లో నీళ్లు పెట్టుకున్నారు.

**2.20 p.m.,**

అధ్యక్షా, నేను ఒకటే అడుగుతున్నాను. రైతులు బిక్షమెత్తుతారా? రైతులు మురికి కాలువల్లోని మురికిని తీస్తారా సార్? లేకపోతే ఎక్కడైనా బస్టాండుల్లో పడుకుంటారా? మురికి కాలనీల్లో పడుకుంటారా? ఒక్కొక్క రూమ్‌లో ఇరవై మంది రైతులు పడుకున్నట్టుగా ఆరోజున రిపోర్టర్స్ ఉపన్యాసం ఇచ్చారు. ఇంతటి హృదయ విదారకరమైన సంఘటన జరిగితే దాన్ని గుర్తించి వలసలు ఆపే ప్రయత్నం ఏం చేశారని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

సార్, దిగుబడులకు సంబంధించి నేను ఒక ఉదాహరణ చెబుతాను. హార్టికల్చర్‌కు సంబంధించి2014-15 సంవత్సరంలో 1 కోటి 69 లక్షల 1 వెయ్యి 23 టన్నుల దిగుబడి సాధించామని అన్నారు. రెండవసారి 2015-16 లో 1 కోటి 98 లక్షల 45 వేల 301 టన్నుల దిగుబడి సాధించామని అన్నారు. కానీ, ఇదంతా సి.ఎం.డ్యాష్ బోర్డ్ కథనం ప్రకారమే సార్.

2016-17 సంవత్సరంలో 5 కోట్ల 15 లక్షల 83 వేల 960 టన్నులు అని చెప్పారు. ఎట్లా అది సాధ్యమో చెప్పండి? తీవ్రమైన కరవు వచ్చినటువంటి అనంతపురం జిల్లాలో వీళ్లు చూపినటువంటి లెక్కలేమిటి? 2014-15 సంవత్సరంలో 28,05,617 టన్నుల దిగుబడి అని చెప్పారు. 2015-16 సంవత్సరంలో 34,24,000 టన్నుల దిగుబడి అన్నారు. 2016-17 సంవత్సరంలో 3 కోట్ల 48 లక్షల టన్నులు కేవలం ఒక అనంతపురం జిల్లాలో దిగుబడి వచ్చినట్టుగా చెప్పినారు. పంట దిగుబడికి సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన వివరాల్లో ఇంతకంటే పెద్ద మోసం ఇంకేమి ఉంటుందని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఏమైనా అంకెల, అక్షరాల తప్పిదం జరిగిందేమోనని నేను మరి కొంత మందిమి కూర్చొని చూశాం. Bal diagram చూశాం. అదే విధంగా రాష్ట్రంలో వచ్చిన టన్నుల దిగుబడికి సంబంధించిన వివరాలను చూశాం. ఇంతకంటే అబద్ధాల గారడి ఇంకేమి ఉంది? ఇది కేవలం అంకెల గారడి కాదా? ఒక అనంతపురం జిల్లాలో ఒక సంవత్సరంలో 34 లక్షల టన్నుల పంట దిగుబడి నుంచి 3 కోట్ల టన్నుల దిగుబడికి పండ్ల తోటల దిగుబడి పెరగడమనేది ఏ విధంగా సాధ్యం అని చెప్పి నేను అడుగుతున్నాను. అంతేగాకుండా ఈరోజు రాష్ట్రంలో ధరలకు సంబంధించి కూడా ఈరోజున ప్రధానమైనటువంటి చర్చ జరుగుతోంది. ఇంతవరకు కూడా నేను చూశాను. ధరలకు సంబంధించి కూడా వీళ్లిచ్చిన ధరల్లోనే రూ.5 వేల కోట్లు ధరల స్థిరీకరణ నిధి క్రింద ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేస్తుందని చెప్పడం జరిగింది. M.S.P. గురించి కూడా మాట్లాడారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సులకు ఆధారంగా ఒక పంట ఖర్చుకు............

**MR. SPEAKER:** Please, conclude........

**శ్రీ వై. విశ్వేశ్వరరెడ్డి:** అధ్యక్షా, రెండు నిమిషాల టైమ్ ఇవ్వండి. ఒక పంట ఖర్చుకు మించి ప్రభుత్వం M.S.P. ఇస్తుందని చెప్పారు. కానీ, వీళ్లు ఏమి చేశారు? కేంద్ర ప్రభుత్వంతో వీళ్లు M.S.P. విషయంలో ఎప్పుడైనా మాట్లాడారా? వరి ధాన్యానికి రూ.50, 50, 60/- ల చొప్పున పెంచుతారు. కనీసం inflation కు తగ్గట్టుగా పెంచారా? పంట ఖర్చుల పెరుగుదలకు అనుగుణంగా ఎప్పుడైనా M.S.P. పెంచారా? ఎప్పుడైనా మిత్రపక్షంగా ఉన్న మీరు మాట్లాడారా అని నేను అడుగుతున్నాను. M.S.P. అనేది కోట్లాది రైతులకు సంబంధించిన సమస్య. వందల కొద్దీ రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే, వలసలు పోతుంటే, M.S.P. గురించి మీరు ఏ మాత్రం ఆలోచించారని నేను సూటిగా అడుగుతున్నాను. ఈ ప్రభుత్వం శాంతికుమార్ కమిటి సిఫార్సుల ఆధారంగా ఈరోజున మొత్తం ధాన్యం కొనుగోలునంతా నిలిపివేస్తే కనీసం నోరు మెదిపినారా అని నేను అడుగుతున్నాను. మేమంతా రైతులకు చాలా అనుకూలంగా ఉన్నామని చెబుతున్నారు.

అధ్యక్షా, ఈరోజున ప్రధానమైనటువంటి పంట ఉల్లి పంటను సరైన ధర లేనందున పొలాల్లోనే రైతులు పడేసిన పరిస్థితి కనబడుతోంది. ప్రొటెస్ట్ చేస్తే రైతుల మీద లాఠీ ఛార్జ్ చేసింది ఈ ప్రభుత్వం. మద్దతు ధర క్రింద ప్రభుత్వం ముష్టిగా క్వింటాలుకు రూ.200/- లు ఇస్తుందని చెబుతోంది. కానీ, రూ.500/- లు ఉంటే తప్ప రైతుకు గిట్టనటువంటి పరిస్థితి ఉంటే, రూ. 200/- లు మాత్రం M.S.P. క్రింద ఉల్లి పంటకు సంబంధించిన గిట్టుబాటుధర క్రింద ఇస్తామని ప్రభుత్వం చెబుతోంది. మిర్చి పంట స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి గారి జిల్లాలో అత్యధికంగా పండింది. మిర్చి యార్డ్ అంటేనే రాష్ట్రంలోనే పేరొందిన మార్కెట్ యార్డ్ గుంటూరులో ఉంది. అక్కడేమి జరుగుతోంది? మంత్రులందరూ అక్కడకు వెళ్లి వచ్చారు. సంతోషమే. మినిస్టర్ గారు వెళ్లాల్సిందే. కానీ, మినిస్టర్ గారు అక్కడ నుంచి వెళ్లిన తరువాత మిర్చి ధర క్వింటాలుకు రూ. 1,500/- లకు మళ్లీ ఆ ధర పడిపోయింది. జగన్మోహన్ రెడ్డి గారి నేతృత్వంలో మేమంతా అక్కడకు పోయాం. మిర్చి మార్కెట్ యార్డ్‌లో రైతుల పరిస్థితి హృదయ విదారకంగా ఉంది. గత సంవత్సరంలో మిర్చి పంట పండి మంచి ధర లభించిన కారణంగా ఈ సంవత్సరం మిర్చి సాగును అధికం చేశారు. గత సంవత్సరం రూ.30 వేలు అమ్మినటువంటి విత్తనం ఈ సంవత్సరంలో లక్ష రూపాయలకు అమ్మినారు. నకిలీ విత్తనాల అమ్మకం విచ్చలవిడిగా జరిగింది సార్. రైతులు ఈరోజు వర్షాభావంతో బాటు సాగర్ కాలువలోకి నీళ్లు రాకపోవడం వలన, అదే విధంగా ఈసారి ధర రాకపోవడం వలన చాలా దారుణంగా నష్టపోయారు. (బెల్) దిగుబడులు కూడా తగ్గిపోయిన పరిస్థితి ఉంది. ఈరోజు హై క్వాలిటీకి సంబంధించినవి రూ.6000, రూ.7000 కు కూడా పలకడం లేదు. గత సంవత్సరం ఇదే సమయానికి రూ.14,000 పలికింది. రెండో గ్రేడ్ రూ.12,000 ఉన్నది ఈరోజు రూ.2500/- , రూ.4,500/- ఉన్నది. వీటన్నింటినీ మార్క్‌ఫెడ్ ద్వారా కొనమని నేను అడుగుతున్నాను. మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటాలు రూ.10,000 పెట్టి కొనండి. రైతులను ఆదుకోండి. బ్రహ్మాండమైన అభివృద్ధి సాధించామన్నారు. విభజన తరువాత కూడా చాలా గొప్ప కార్యక్రమాలు చేశాం, రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తీసుకుపోతున్నాం, రాష్ట్రం కష్టాల్లో లేదని మాట్లాడుతున్న మీకు రైతులంతా మార్క్‌ఫెడ్ ద్వారా కొనడానికి, ఈ రోజు కనీస మద్దతు ధరకు ఎంత ఖర్చు పెట్టారు? కందులు మొదలైన వన్నీ కొనుగోలు చేయడానికి మీరు రూ.200 కోట్లు కూడా కొనుగోలు చేయడానికి ఖర్చు పెట్టలేదంటే మీరు ఏ విధంగా రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తారని నేను అడుగుతున్నాను. అందుకనే ఈ ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది.

చివరిగా ఒక విషయం చెబుతాను సార్. ఈరోజు రాష్ట్రంలో వీళ్లంతా పరిష్కారాలు ఏమి చెబుతున్నారు సార్? నీటి కుంటల గురించి చెబుతున్నారు. నీరు – చెట్టు గురించి చెబుతున్నారు. వనం – మనం గురించి చెబుతున్నారు. పంట సంజీవని విషయంలో ఎన్ని కోట్లు ఖర్చు పెట్టారో తెలుసు.

**మిస్టర్ స్పీకర్:** దయచేసి కన్‌క్లూడ్ చేయండి.

**శ్రీ వై.విశ్వేశ్వర్ రెడ్డి:** నీరు – చెట్టు విషయంలో దాదాపు రూ.1200 కోట్లు ఖర్చు పెట్టారు. అదే విధంగా వనం – మనం పేరు మీద 6,65,323 చెట్లు పంపిణీ చేస్తే 5,27,000 పక్కన పడేశారు. 1,38,000 మాత్రమే నాటితే 50 శాతం కూడా అవి ఈరోజు నిలదొక్కుకోలేదు.

**మిస్టర్ స్పీకర్:** జయనాగేశ్వరరెడ్డి గారు..........

(ఆ సమయంలో ప్రతిపక్షసభ్యులు వారి స్థానం నుంచి శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి మా సభ్యుడికి మరికొంత సమయం కావాలి అని అడిగారు)

ప్లీజ్ కంక్లూడ్....... విశ్వేశ్వరరెడ్డి గారు......

**శ్రీ వై.విశ్వేశ్వరరెడ్డి:** అధ్యక్షా, భూగర్భ జలాలకు సంబంధించి ఇన్ని వందల కోట్లు ఖర్చు చేశారే, ఏమైనా పెరిగిందా? ప్రస్తుతం భూగర్భ జలాలు 15 మీటర్ల అడుగు లోతుకు దిగాయి. కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాలు 34 మీటర్ల అడుగుల లోతుకు దిగజారిన పరిస్థితి ఉంది. ఈరోజున అనంతపురం జిల్లాలో 27 మీటర్ల అడుగుకు భూగర్భ జలాలు దిగజారిన పరిస్థితి కనబడుతోంది. అదే విధంగా కడప , కర్నూలు జిల్లాలో 24 మీటర్ల అడుగుకు భూగర్భ జలాలు దిగజారిన పరిస్థితి ఉంది. ఇంత దారుణమైన పరిస్థితి గతంలో ఎప్పుడైనా ఉందా అని నేను అడుగుతున్నాను. ఐదేళ్ల క్రితం 13 మీటర్ల అడుగున ఉన్నటువంటి భూగర్భ జలాలు నేడు ఇన్ని కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేసి జలదీక్ష పేరుతో గంటల కొద్ది ఉపన్యాసాలిస్తూ ఉంటే ఏ మేరకు భూగర్భ జలాలు పెరిగాయని నేను అడుగుతున్నాను. సార్, చివరిగా ఒకే ఒకటి అడుగుతున్నాను. ఇన్‌పుట్ సబ్సిడీ , క్రాప్ ఇన్సూరెన్స్ గురించి ఏమైనా సమాచారం ప్రభుత్వం దగ్గర ఉంటే చెప్పమని నేను కోరుతున్నాను.

**మిస్టర్ స్పీకర్:** ప్లీజ్ కంక్లూడ్.....

**శ్రీ వై.విశ్వేశ్వరరెడ్డి:** అధ్యక్షా, నిన్న సభలో చర్చకు ఆ అంశం వచ్చింది. అయితే, నేను ఆ విషయంలో వత్తి చెప్పేదేమిటంటే, ఇప్పటికి దాదాపు పాత లెక్కను తీస్తే, రూ.8 వేల కోట్ల వరకు బకాయి పడింది. ఈ సంవత్సరం ఇంత తీవ్రమైన కరవు ఉంటే, ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందని చెప్పే ఈ ప్రభుత్వాన్ని నేను ఒకటే అడుగుతున్నాను. ఇన్సూరెన్స్ అనేది మా హక్కు. మేం ప్రీమియం కట్టాం. ఇన్సూరెన్స్ ప్రీమియం కట్టాం కాబట్టి ఇన్సూరెన్స్ సొమ్ము పొందడం మా హక్కు. కానీ, ఈరోజున ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడి కావాలా, ఇన్సూరెన్స్ సొమ్ము కావాలా, మిమ్మల్నే నిర్ణయించుకోమని అంటోంది. ఇన్‌పుట్ సబ్సిడి గురించి మీరే ఆరోజున ఆందోళన చేశారు. ఆ ఆందోళన ప్రకారం ప్రభుత్వమే ఆ సొమ్మును రైతులకు ఇవ్వాల్సి ఉంది. రైతులకు ఉన్న వేల కోట్ల బకాయిలను ప్రభుత్వం చెల్లించి రైతు కుటుంబాలను ఆదుకోవాల్సిందిగా నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**మిస్టర్ స్పీకర్:** కాలువ శ్రీనివాసులు గారు...........

**శ్రీ కాలవ శ్రీనివాసులు (రాయదుర్గం):** థ్యాంక్యూ సార్. నేను గౌరవ సభ్యులకు మీద్వారా ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది చాలా అతిముఖ్యమైన అంశం. ఇంత పవిత్రమైన శాసనసభలో మాట్లాడేటప్పుడు మీరు నిర్మాణా త్మకమైన ప్రతిక్షంగా ప్రభుత్వం ఏమి చేయాలి అని చెప్పాల్సిన బాధ్యత కూడా ఉంటుంది. ఇంతసేపూ ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ అడిగారు తప్ప మరింకేమీ అడగలేదు. ఇంత బాధ్యతారహితంగా మీ ప్రసంగాలు ఉంటే, ఇంత

అసత్యాలతో కూడిన మీ ప్రసంగాలుంటే మిమ్మల్ని ప్రజలు ఎట్లా క్షమిస్తారు? ఆయన జీవితమంతా కమ్యూనిస్టు పార్టీలో పనిచేశారు. ఆరు నెలలు సావాసం చేస్తే వాళ్లు వీళ్లవుతారనేది నానుడి. జగన్మోహన్ రెడ్డి గారి పంచన చేరి విశ్వేశ్వర్ రెడ్డి గారి నోటి నుంచి కూడా ఇన్ని అసత్యాలు రావడమనేది చాలా బాధాకరం. ఈ ప్రభుత్వం అన్ని రకాలుగా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడానికి అన్ని రకాలుగా ప్రయత్నం చేస్తున్నది. వీళ్లు అడిగిన సూచనలు చేసినా చేయకపోయినా ఈ ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకుని వ్యవసాయానికి పూర్వ వైభవాన్ని కలిగిస్తుందని మీద్వారా మనవి చేస్తున్నాను.

**2.30 pm**

**మిస్టర్ స్పీకర్ :** జయనాగేశ్వర రెడ్డి గారూ..

**శ్రీ బి.జయనాగేశ్వర రెడ్డి :** ముందుగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నను అధ్యక్షా. మానవాళికి అత్యంత ముఖ్యమైనటువంటిది జలం. జలం యొక్క ప్రాముఖ్యతను తెలుసుకొని జలాన్ని వడిసిపట్టుకొని జల వన రుల శాఖ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్ర ప్రగతిని సూచించే అత్యంత ముఖ్యమైన అంశం. ఈ రాష్ట్రం హేతు భద్దత లేని విభ జన తరువాత ఆర్థిక లోటు ఉన్నా కూడా అచంచలమైన విశ్వాసంతో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని రాష్ట్ర ప్రజలు అధికారంలోకి తెచ్చిన తరువాత, అత్యంత ముఖ్యమైన విషయం ఏమంటే పెండింగ్ ప్రాజెక్టులు కూడా చాలా కీలకమైన అంశంగా మారడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక్కసారి చూసినప్పుడు గోదావరి, కృష్ణా, పెన్నా, వంశధార, నాగావళి వంటి ప్రధాన నదులతోపాటు దాదాపు 40 నదులు ప్రాణధార జలవన రులుగా ఉండటం ఉంది. ఈ యొక్క రాష్ట్ర భౌగోళిక పరిస్థితులు ఒక్కసారి చూసినప్పుడు మొత్తంగా 402.70 లక్షల విస్తీర్ణం ఎకరాలు సాగుభూమి కాగా, 199 లక్షల ఎకరాలకుగాను ఇంకా 103ఎకరాలు నీటి సదుపాయం లేని భూమి ఉన్న పరిస్థితి ఉంది. ఈరోజు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అధికారంలోకి వచ్చిన తరువాత నీటి ప్రాముఖ్యతను గమనించి జలవనరుల శాఖను ఇంతకు ముందున్న నీటిపారుదల శాఖను జలవనరుల శాఖగా పేరు మార్చిన తీరును చూస్తే, జలవనరుల శాఖను పూర్తిగా ప్రక్షాళన చేయాలని ముందుగా పేరు మార్చడంతోనే మొదలు పెట్టడం జరిగింది. ఇక్కడకు వచ్చినప్పుడు మీరు చూస్తే దాదాపు 106లలో ఈ రాష్ట్రంలో 46 మేజర్ ప్రాజె క్టులు, 53 మధ్యతరహా ప్రాజెక్టులు 7 ఆధునీకరణ ప్రాజెక్టులు కాగా ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు ఇంకా ప్రారంభం కావలసి ఉంది.

నీటికితోడు అధనంగా 40వేల చిన్ననీటి వనరులు 1000ఎత్తిపోతల పథకాలు, రాష్ట్ర వ్యాప్తంగా 14,00,000.బోరు బావులు నీటి పారుదల వసతులు కల్పిస్తున్న తరుణంలో ఈ యొక్క ప్రాజెక్టుల గురించి చెప్పాల్సి వస్తే గత ప్రభుత్వం 10సంవత్సరాల కాలంలో కేవలం కాంట్రాక్టర్లుకు మేలు చేసే విధంగా జలయజ్ఞం పేరు మీద ధనయజ్ఞం చేసుకున్నారు తప్ప ఎక్కడా కూడా ఒక్క ప్రాజెక్టును పూర్తి చేసిన పాపాన పోలేదు. ఉదాహరణకు మాయొక్క ఎమ్మిగనూరు నియోజకవర్గంలో గురు రాఘవేంద్రా ప్రాజెక్టును తెలుగుదేశం ప్రభుత్వం హాయాంలో ప్రారంభించబడి

వాటిని మళ్లీ ఈనాటి ముఖ్యమంత్రి చందబాబు నాయుడు గారు మరియు మా మంత్రి వర్యుల ఆశీర్వాదంతో మళ్లీ గురురాఘవేంద్ర ప్రాజెక్టుకు మళ్లీ 15000 ఎకరాలకు నీరు ఇవ్వగలిగాము. అలాగే దశాబ్దాలుగా మాప్రాంతంలో ఉన్న పులికనుమ రిజర్వాయర్‌ను చూస్తే, దశాబ్దాలుగా ఆ ప్రాజెక్టును పూర్తి చేయని సందర్భంలో మళ్లి కదలికను తెచ్చి ఈరోజు ఆ కార్యక్రమాలను కూడా చేయడం జరుగుతోంది. ఈరోజు రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులు అన్న ప్పుడు... ముఖ్యమంత్రి గారు కాలవ గట్లుమీద కూడా నిద్రపోయి నిద్రానందంలో ఉన్నటువంటి ఈ శాఖను అన్ని కూడా పూర్తిగా, సకాలంలో ప్రాజెక్టులన్నీ పూర్తి చేయాలని నదుల అనుసంధానంను ఒక అపరభగీరధులు లాగా గోదావరి, కృష్ణనదులను అనుసంధానం చేసి, రాయలసీమ ప్రాంతానికి కృష్ణా డెల్టాకు కూడా నీళ్లు తెచ్చినందుకు అపరభగీరధుడు అని చెప్పడానికి చాలా గర్వంగా భావిస్తున్నాను.

ఈరోజు మన రాష్ట్రంలో ఇక్కడకు వచ్చినప్పుడు మీరు చూస్తే, ప్రాజెక్టు నిర్మాణాలను సమీక్షించడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం పడుతున్న లోటు వర్షపాతాన్ని అధికమించే కార్యక్రమాలు కూడా చేపట్టి ఇక్కడ ఉన్నటువంటి ఏదైతే ప్రాంతాల వారీగా ప్రాధాన్యతా క్రమంలో... ముఖ్యంగా పట్టిసీమ ప్రాజెక్టు గురించి ఈరోజు మాట్లాడాలి నదుల అను సంధానం మొన్న జరిగిన గవర్నరు గారి ప్రసంగంలో కూడా చెప్పడం జరిగింది. చాలామంది హేళనగా మాట్లాడటం జరిగింది, ఎట్లా పూర్తిచేస్తారు ఎలా జరుగుతుంది, ఏరకంగా రాయలసీమ ప్రాంతానికి నీళ్లు ఇవ్వగలుగుతారు అసలు ఇది ఏమాత్రం ఉపయోగం లేనటువంటి ప్రాజెక్టు అనిచెప్పి కేవలం డబ్బులు దండుకోవడానికే అనిచెప్పి కొంతమంది హేళన చేసిన ప్రతిపక్ష సభ్యులు కాని, ప్రతిపక్ష నాయకుడు గారు కాని మాట్లాడటం జరిగింది. రికార్డు సమయంలో కేవలం 302 దినాలలో ఈ ప్రాజెక్టును పూర్తి చేయడమే కాకుండా లిమ్కా బుక్ ఆఫ్ రికార్డులో.. చరిత్రలో నిలిచే విధంగా రాయలసీమ ప్రాంతానికి, కృష్ణా డెల్టాకు నీళ్లు ఇచ్చినటువంటి ఘనత మా ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిదే.

ఈరోజు ప్రతిపక్ష పార్టీ, నాయకులు కూడా ఇక్కడే ఉన్నారు. దీనిని కచ్చితంగా స్వాగతించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఏదైనా ఒక మంచి చేసినప్పుడు, నిర్మాణాత్మకమైన సూచనలు చేసినప్పుడు స్వాగతించడానిక ప్రభుత్వం సిద్ధంగా ఉంటుంది. ఈరోజు ఏదైతే అత్యంత కీలకమైన అంశం, మొన్న కూడా వారు మాట్లాడుతూ, పవ ర్‌కు 1050కోట్లు ఖర్చయిందని చెప్పారు. ఖర్చయింది చెప్పారు కాని, తద్వారా ఈరోజు 2500కోట్లు సాగు భూమి ద్వారా రైతుకు లబ్ధి చేకూర్చిన విషయాన్ని మాత్ర వారు చెప్పడం మర్చిపోయారు. ఈరోజు ఇది ఒక చరిత్ర. ఇంత తక్కువ సమయంలో ఒక ప్రాజెక్టును పూర్తి చేయడం జరిగింది. అంతేకాకుండా ఈ రాష్ట్రానికి జీవనాడి పోలవరం ప్రాజెక్టు. ఏ జీవనాడి అయితే.. పోలవరం ప్రాజెక్టు గురించి మాట్లాడినప్పుడు.. అమరావతి గడ్డపై శాసనాలు చేసేటువంటి ఈ సభలో కూడా పోలవరం గురించి చెప్పినప్పుడు ఒక్కసారి ఆలోచించుకుంటే.. పోలవరం ఆర్డినెన్స్ ముంపు మండలాలు... ఈ ముంపు మండలాలు వచ్చేటంతవరకు కూడా నేను ప్రమాణ స్వీకారం చేయను అని ప్రధానమంత్రి గారిని ఒప్పించి పార్లమెంట్‌లో ఆర్డినెన్స్‌ను తీసుకువచ్చిన ఘనత ఎవరిది అధ్యక్షా.. ఎవరు కాదన్నా

అవునన్నా ఈరోజు రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారు. జీవనాడి అయినటువంటి పోలవరం ప్రాజెక్టుకు ప్రాణం పోసి, రాష్ట్రానికి అత్యంత ముఖ్యమైనటువంటి పోలవరం ప్రాజెక్ట్ సాధించి.. ఈరోజు ఉదయమే మా నాయకుడు అందరికీ చెప్పడం జరిగింది, శాసన సభ్యులందరూ కూడా ఒక్కసారి పోలవరంను చూడాలి, పనులు ఎంతవరకు వేగవంతం అవుతున్నాయి, ప్రతిఒక్కరూ చూస్తే ఒక అవగాహన వస్తుందని చెప్పడం జరిగింది. ఈ యొక్క పురోగతిని ఈరోజు మంత్రివర్యులు గాని, ముఖ్యమంత్రి గారు కాని, రాత్రింబవళ్లు ముఖ్యంగా సోమవారాన్ని పోలవారంగా మార్చి ప్రతి ఒక్క చిన్న పనిని కూడా సమీక్ష చేస్తూ రాష్ట్ర పురోగతికి అత్యంత ముఖ్యమైన పోలవరం ప్రాజెక్టును ముందుకు తీసుకుపోవడం జరుగుతుంది.

ఇక్కడకు వచ్చినప్పడు మీరు చూస్తే, ఈరోజు జలవనరుల శాఖలో ఒక ప్రాధాన్యతా ప్రకారంగా ఒక్క పోల వరం ప్రాజెక్టు కావచ్చు, హంద్రీ-నీవా, గాలేరు-నగరి, సుజల-స్రవంతి కావచ్చు, వంశధార, వెలిగొండ, గుండ్లకమ్మ వంటి ప్రాజెక్టులను ఒక ప్రాధాన్యతా క్రమంలో అత్యంత కీలకంగా మారిన ఈ శాఖను ప్రాధాన్యతా క్రమంలో పూర్తిచేస్తు, గతంలో ఏదైతే ప్రభుత్వాలు కేవలం కాంట్రాక్టులకు లబ్ధి చేకూర్చే విధంగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసుకుంటూ ఇక్కడ ఉన్నటువంటి ఈ శాసనసభలో అమరావతి గడ్డమీద శాసనసభలో మనందరం కూడా జలవనరుల శాఖకు ఈ సంవత్సరంలో దాదాపు మీరు చూస్తే, రూ.12,750 కోట్లు కేటాయించడం జరిగింది. గత ఏడాది కన్నా అరవైశాతం నిధులు కేటాయించడాన్ని బట్టి ప్రభుత్వానికి ప్రాజెక్టులమీద ఉన్న చిత్తశుద్ధిని చెప్పకనే చెబుతుంది.

కర్నూలు జిల్లాలో ప్రాణ నాడి అయినటువంటి ముచ్చుమర్రి ప్రాజెక్టును మా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, జలవనరుల శాఖ మంత్రివర్యులు గారు ప్రత్యేక దృష్టి ఉంచడం ద్వారా ఆ ప్రాజెక్టును కూడా ప్రారంభించడం జరిగింది. మాప్రాంతానికి ముఖ్యంగా ఏదైతే పశ్చిమ నియోజకవర్గాలైన మా కర్నూలు జిల్లాలోని ప్రాంతంలో రాజోలిబండ డైవర్షన్ స్కీమ్.. అరవై ఏళ్ల చరిత్ర ఆర్‌డిఎస్ స్కీమ్‌ను రాజకీయాలకు వాడుకున్నారు తప్ప 40వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చే ఆప్రాంతానికి ఆ ప్రాజెక్టును ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు. డీపిఆర్ ద్వారా 3.06కోట్లు కేటాయించి చరిత్రలో ఈరోజు రాయలసీమ బిడ్డగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు మాప్రాంతానికి మేలు చేసే ఈ ప్రాజెక్టును కూడా కదలిక తీసుకు వచ్చే విధంగా డీపిఆర్‌ను కూడా తయారు చేయడం జరిగింది. ఈ విషయాలన్నీ ఎందుకు చెబుతున్నామంటే ప్రాజె క్టుల పరంపరగా పెండింగ్‌లో ఉన్న అన్ని అంశాలు ముందుకు తీసుకుపోతు ఈ యొక్క శాఖను అత్యంత కీలకమైన టువంటి శాఖగా పేరు దగ్గర నుండి ప్రతి ఒక్క కార్యక్రమాన్ని మార్చి ప్రక్షాళన చేస్తూ ముందుకు తీసుకుపోతూ గత బడ్జెట్ కన్నా 60 శాతం అధిక నిధులు కేటాయించి ముందుకు తీసుకుపోయి రాష్ట్రపురోభివృద్ధికి, ప్రగతికి, ముఖ్యంగా రైతుకు సాగునీటి విషయంలో ముందుండి నడిపించే విధంగా ఇది రైతు ప్రభుత్వంగా ఆయకట్టుకిందకురాని లక్షల ఎకరాలకు నీరివ్వాలని ఈ కార్యక్రమాలను చేపడుతున్న నారా చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు తెలుపు తున్నాను.

**2.40 PM.**

మొన్నటి బడ్జెట్‌లో కంటే ప్రస్తుత బడ్జెట్‌లో 60 శాతం నిధులు కీలకంగా కేటాయించి ముందుకు తీసుకుపోయి, ఈ రాష్ట్ర ప్రగతికి, ఈ రాష్ట్ర పురోభివృద్ధికి, ముఖ్యంగా రైతులకు సాగునీటి విషయంలో ముందుండి నడిపించే విధంగా ఇది రైతు ప్రభుత్వం. సాగునీటి రంగానికి, లక్షల ఎకరాల విస్తీర్ణంలో ఈరోజు ఆయకట్టు లేని ప్రాంతాలకు కూడా నీళ్లు ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్న ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారికి ధన్యవాదాలు తెలుపుతూ, ఈ పద్దు మీద, అదేరకంగా జల వనరుల శాఖామాత్యులు శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావుగారికి ధన్యవాదాలు తెలుపుతూ, ఈ శాఖ పద్దు మీద నాకు మాట్లాడే, బలపరచే అంశానికి అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

**మిస్టర్ స్పీకర్:** అనిత గారు.

**శ్రీమతి వంగలపూడి అనిత (పాయకరావు పేట (ఎస్సీ):** ధన్యవాదాలు అధ్యక్షా, ఈరోజు HRD కు సంబంధించిన పద్దుల విషయంలో మాట్లాడే అవకాశం కల్పించినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలను తెలియజేసుకుంటున్నాను.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు శ్రీ గడికోట శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ, ఇరిగేషన్ మీద అయిపోయిందా సర్ అని అన్నారు)

**మిస్టర్ స్పీకర్:** ఆన్సర్స్ ఒకేసారి చెబుతారు.

**శ్రీమతి వంగలపూడి అనిత:** అధ్యక్షా, బడ్జెట్‌లో విద్యా శాఖకు సంబంధించి, HRD కు సంబంధించి, సుమారు రూ.20,384కోట్లు కేటాయించినందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి, శ్రీ యనమల రామకృష్ణుడుగారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ అధ్యక్షా, ముఖ్యంగా "విద్య లేనివాడు వింత పశువు" అను నానుడి ఎప్పటినుంచో ఉంది. దానిని బేస్ చేసుకొని కూడా "విద్య అన్నది అందరి హక్కు". అది కూడా ఈరోజు మనం నిరూపిస్తూ, ముందుకెళ్తున్న మన ప్రభుత్వం, దానిని నడిపిస్తున్న మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసుకోవాలి. ఎందుకంటే మనందరికీ తెలుసు. ఏ పరిస్థితిలో రాష్ట్ర విభజన జరిగింది, ఏ పరిస్థితిలో మనం ఇక్కడకు వచ్చి మన తాలూక కార్యక్రమాలు నెరవేర్చుకుంటున్నామని మనందరకూ తెలుసు. ఇటువంటి క్లిష్ట సమయాల్లో కూడా విభజన చట్టంలో సుమారుగా 11 యూనివర్సిటీలకు సంబంధించిన సమాచారం మనకు రావలసి ఉంటే, ఇప్పటికే ఈ రెండున్నర సంవత్సరాల కాలంలోనే సుమారుగా 9 యూనివర్శిటీలను తీసుకొచ్చిన ఘనత ఎవరికైనా ఉందా అంటే అది నారా చంద్రబాబునాయుడిగారి కార్యదక్షతకు ఇదొక నిదర్శనం. ఈరోజు మన సొసైటీని, మన రాష్ట్రాన్ని ఎడ్యుకేషనల్ హబ్‌గా, ఎడ్యుకేషనల్ సొసైటీగా తీర్చదిద్దడానికి అనేక యూనివర్సిటీలను తీసుకురావడమే కాకుండా, ప్రైవేటుపరంగా ఉన్న విశ్వవిద్యాలయాలకు గాని, ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు గాని

భూకేటాయింపులు కూడా అతి త్వరతగతిన జరిగి, ఏ ఎడ్యుకేషన్ యూనివర్సిటీలైతే మనకు రాష్ట్రంలో రావాలనుకుంటున్నాయో వాటిన్నంటికీ కూడా ఒక పెద్ద పీట వేస్తున్నారు.

(ఈ సందర్భంలో ప్యానల్ ఛైర్మన్ శ్రీ గద్దె రామ్మోహన్ రావు అధ్యక్ష స్థానం వహించారు.)

ఆల్‌రెడీ మన రాష్ట్రంలో ఇప్పటికే తిరుపతిలో IISER, అకడమిక్ ఇయర్ కూడా స్టార్ట్ అవుతుంది. అది దేశంలోనే తొలి స్మార్ట్ విద్యాసంస్థగా, పర్యావరణ రహితంగా, గ్రీన్ క్యాంపస్‌గా ఏర్పాటు చేయడానికి ఈరోజు నిర్ణయించుకున్నారు. ఇలాంటి యూనివర్సిటీలు చూస్తే సత్యవేడులోని శ్రీ సిటీలో IIIT గాని, తాడేపల్లిగూడెంలో NIT గాని, కర్నూలులో IIIT గాని, తిరుపతిలోని మేర్లపాకలో IIT గాని, విజయనగరంలో ట్రైబల్ యూనివర్సిటీకి కూడా ఆల్‌రెడీ భూమి కేటాయించడం జరిగింది. ఈరకంగా వైజాగ్‌లోని యూనివర్సిటీలు కూడ. రాబోయే కాలంలో అతి ప్రతిష్టాత్మకంగా నిర్మించబడుతున్న మన అమరావతి రాజధానిలో అనేక యూనివర్సిటీలను తీసుకురావడానికి ఈరోజు కంకణం కట్టుకున్నారంటే, మన ఎడ్యుకేషన్ సిస్టానికి, మన గవర్న్‌మెంట్, ముఖ్యంగా ఈ గవర్న్‌మెంట్ ఎంత ప్రాముఖ్యత కల్పిస్తుందో మనందరకూ అర్థం అవుతుంది. వీటితోపాటు ఎనర్జీ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీలు. ఇవి అత్యున్నత విద్యా సంస్థలు. AMITY University కి, VIT University కి ఈరోజు భూములు కూడా ఇవ్వడం జరిగింది.

అధ్యక్షా, ఇప్పటికే అంతర్జాతీయ విశ్వ విద్యాలయాలతో మనం MoUలు కూడా చేసుకున్నాం. అంటే రాబోయే కాలంలో అమరావతిలో ఇంతకన్నా మంచి యూనివర్సిటీలు పెట్టడానికి ఆల్‌రెడీ బెల్జియం దగ్గరనుంచి, అమెరికా నుంచి MoUs ను మనం చేసుకొని, ఈరోజు వాటిని కూడా ఇక్కడకు తీసుకొచ్చి, ముఖ్యంగా world wide education ని ఆంధ్రా ఎడ్యుకేషన్‌కు interlink చేసి, దానికి సంబంధించి ఒక qualitative education ఇవ్వటానికి ఈ ప్రభుత్వం ముందుకెళ్తోంది. ఆ విషయాలన్నీ ఈ బడ్జెట్‌లో కూడా ప్రవేశపెట్టినందుకు ఒక రకంగా మేమందరం ధన్యవాదాలను తెలియజేసుకుంటున్నాం.

అదేవిధంగా ప్రైమరీ సెక్టారుకు వచ్చేసరికి, ఈరోజు ప్రైమరీ సెక్టారులో మొన్నటి వరకూ కూడా ప్రతీ చిన్న విషయానికి, అంటే ఒక qualitative education ఇవ్వటంలోనే కాకుండా, ఒక రకంగా మౌలికసదుపాయాలు కూడా ఏమీ లేకుండా చాలా అస్తవ్యస్తంగా ఉన్న ఈ పాఠశాల వ్యవస్థను ఒక గాడిలో పెట్టి, ఈరోజుకి పాఠశాల వ్యవస్థ అంటే ప్రైవేటు విద్యా వ్యవస్థకు దీటుగా, ఈరోజు ప్రభుత్వ విద్యా సంస్థలు మనం ప్రవేశపెట్టామంటే నిజంగా ఇది ఎంతో గర్వించదగ్గ విషయం. ఈ మాటను ఎందుకు చెప్పగలుగుతున్నామంటే, గౌరవ మంత్రిగారికి congratulations తెలుపుతున్నాము. అదేవిధంగా ఈ ప్రైమరీ ఎడ్యుకేషన్ సిస్టంలో, ఇప్పటికే 1వ నుంచి 10వ తరగతి వరకు చదువుకునే పిల్లలు.. సుమారుగా 47,704 స్కూళ్లు ఉన్నాయి. అందులో 1 నుంచి 10 వ తరగతి వరకూ 39,00,329 విద్యార్థులు ఆల్‌రెడీ మధ్యాహ్న భోజన పథకాన్ని వినియోగించుకుంటున్నారు. అంటే గవర్న్‌మెంట్ స్కూల్లో చదివే పిల్లలు ఎలా ఉంటారంటే, వాళ్లు ఇంట్లో భోజనం కూడా పెట్టుకోలేని పరిస్థితులున్న విద్యార్థులందరికీ

కూడా మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటుచేసుకొని, నాణ్యమైన ఫుడ్ ఇస్తూ, qualitative education ఇవ్వడానికి ఈరోజు ప్రభుత్వం కంకణం కట్టుకుంది.

బాలికా విద్యను మనం ప్రోత్సహించడానికి, ముఖ్యంగా సైకిల్స్‌ను పంపిణీ చేయడం గాని, 9వ తరగతి, 10వ తరగతి ఆడ పిల్లలకు సైకిల్స్ పంపిణీ చేయడంలో కూడా ఈరోజు మనం ముందంజలో ఉన్నాం. అంటే బాలికా విద్యను ప్రోత్సహించడంలో ఈ ప్రభుత్వం ముందు ఉందీ అని చెప్పడానికి ఇదొక ఉదాహరణ. అప్పట్లో మీ అందరికీ తెలిసిందే. ప్రతిభా అవార్డులు పది సంవత్సరాల క్రితం వరకు..

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు శ్రీ గడికోట శ్రీకాంత్‌రెడ్డిగారు అభ్యంతరం తెలియజేశారు)

ఏమి అంటున్నారు?

**మిస్టర్ ఛైర్మన్ః** ఏమీ లేదమ్మా, carry on.

**శ్రీమతి వంగలపూడి అనితః** అధ్యక్షా, ఇలా మాట్లాడుతున్నారు. 10 సంవత్సరాల ముందు వరకూ ప్రతిభ అవార్డులు ఏం చేశారు? ప్రతిభా అవార్డులను చుట్టూ చుట్టి మూలన కూర్చోబెట్టారు. మరి ఆ ప్రభుత్వంలో ప్రతిభా అవార్డులు ఇచ్చి ఎవర్నైనా encourage చేశారా? ఎవరైనా ముందుకు వెళ్లారా అండి? Minimum commonsense లేకుండా గత 10 సంవత్సరాలు కూడా మూలన పెట్టారు. మళ్లీ తిరిగి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిభా అవార్డులను వెలికితీసి ఒక్కొక్క విద్యార్థికి కూడా ప్రతిభా అవార్డు వచ్చిన విద్యార్థికి రూ.20,000లు ఇవ్వడంతోపాటు, ఒక మెడల్, ఒక సర్టిఫికేట్ కూడా ఇవ్వడం జరుగుతోంది. ఆ రూ.20,000లతోనే అయిపోతుందని కాదు, అది ఒక encouragement. Further గా వాళ్లు ఎడ్యుకేషన్‌ను పెంచుకోవడానికి గాని, ఉన్నత విద్యకు వెళ్లటానికి గాని, వాళ్ల మనసులో ఒక భరోసాను కల్పించడానికి ప్రభుత్వం తీసుకున్న ఈ ప్రత్యేకమైన ప్రతిభా అవార్డు నిర్ణయం ఎంతో హర్షించదగ్గ విషయం.

అదేవిధంగా స్కాలర్‌షిప్స్. ఎప్పుడు వస్తాయో తెలియదు, ఎప్పుడు పోతాయో తెలియదన్న situation లో ఉన్న scholarships ను ఒక గాడిలో పెట్టి, ఈరోజు scholarship వ్యవస్థను కూడా ప్రతీ నెలా వచ్చేటట్టుగా చేసి, ప్రతీ పిల్లల్లో కూడా మేమూ చదవగలము, మేమూ సాధించగలమూ అనే నమ్మకాన్ని ప్రవేశపెట్టింది. ఈరోజు పేద విద్యార్థులున్నారు. వారు విదేశీ విద్య చేయాలంటే, నిజంగా "అందని ద్రాక్షపుల్లన" అని ఎలా అంటారో అదేవిధంగా ఈరోజు విదేశీ విద్య అనేది చాలామంది ఇళ్లల్లో అదొక కల. అలాంటి కలను ఈరోజు ఎన్.టి.ఆర్.విద్యా పథకం ద్వారా ఎంతోమంది విద్యార్థులను వేరే దేశాలకు పంపించి, విద్యను ఆర్జించడంలో ఈ ప్రభుత్వం ముందుండి నడిపిస్తుంది. ఆ విషయాలన్నీ కూడా ఈ సందర్భంగా తెలియజేసే అవకాశం నాకు వచ్చినందుకు ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

అదేవిధంగా ఈరోజు పాఠశాలల్లో ముఖ్యంగా మరుగుదొడ్ల విషయంలో, ఇంతవరకు ఎంతోమంది పిల్లలు స్కూల్లో ఉన్నప్పటికీ, మరుగుదొడ్లు లేక చాలామంది ఆడ పిల్లలను పల్లెటూళ్లలో స్కూల్స్‌కు పంపించడంలో చాలా ఇబ్బంది పడేవాళ్లు. అలాంటిది ఈరోజు "ఇ-ప్రగతి" ద్వారా గాని, "ERANET" ద్వారా గాని, "CSR funding" ద్వారా సుమారుగా అన్ని స్కూల్స్‌కి కూడా స్వచ్ఛ భారత్‌కు అనుగుణంగా మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తున్నాం. ఒకటి రెండు నియోజకవర్గాల్లో ఏదైనా జరిగినా, ఆ తాలుకా ఎమ్మెల్యేలు ఇనిషియేట్ తీసుకొని చేయగలిగితే ఇది 100శాతం జరుగుతుందనే నమ్మకమైతే నాకుంది. అందరూ కూడా దీనిని ఒక యజ్ఞం లాగా తీసుకొని పాఠశాలల్లోనే కాదు, అన్ని విషయాల్లోనూ టాయిలెట్స్‌కు సంబంధించి ఏవైతే ఉన్నాయో, దానిని స్వచ్ఛ భారత్‌కు అనుసంధానం చేయాల్సిందిగా కోరుతున్నాను. అదేవిధంగా స్కూల్స్‌లో పిల్లలకు ఆధార్ అనుసంధానం చేశారు. ఇంతకుముందు ప్రతీ ఒక్క సర్టిఫికేట్ తీసుకోవడానికి కూడా చాలా ఇబ్బంది పడే పరిస్థితుల్లో ఈరోజు ఆధార్ అనుసంధానం చేసిన తర్వాత వాళ్లకు ఏదైనా సర్టిఫికేట్ ఇవ్వడానికి కూడా ఒక మంచి ప్రైమ్ నెంబర్‌లో ఉంది. ఇదేవిధంగా ఆధార్ అనుసంధానానికి సంబంధించి మనకు సుమారుగా 68,86,580మంది పిల్లలు చదువుతున్నారు. దీనిలో సుమారుగా 62,27,019 మంది ఆధార్ అనుసంధానంలో ఉన్నారు. అటెండెన్సు కూడా. బయోమెట్రిక్ అటెండెన్సు ప్రవేశపెట్టాలని పైలట్ ప్రాజెక్టు కింద ఆల్‌రెడీ కొన్ని స్కూల్స్‌లో బయోమెట్రిక్ కూడా ప్రవేశ పెట్టడం జరిగింది.

అదేవిధంగా డిజిటల్ క్లాస్ రూమ్స్. ఈ డిజిటల్ క్లాస్ రూమ్స్ అనేవి ప్రైవేటు విద్యా సంస్థల్లోనే ఉంటుంది. గవర్నర్‌మెంట్ స్కూల్స్‌లో చదువుకున్న పిల్లలకు ఆ డిజిటల్ క్లాస్‌రూమ్స్ అనేవి తెలియదు. అలాంటిది సుమారుగా 3,800 డిజిటల్ క్లాస్‌రూమ్స్ ఈరోజు ప్రవేశపెట్టి ప్రతీ ఒక్కరికీ కూడా టీచర్ లేకుండానే పిల్లలు తాము స్వయంగా నేర్చుకోవడానికి ఒక మంచి పద్ధతిని ప్రవేశపెట్టి ఈరోజు అన్ని స్కూల్స్‌లో కూడా ముఖ్యంగా, హైస్కూల్స్‌లో ఈ డిజిటల్ క్లాస్‌రూమ్స్ ఏర్పాటుచేయడానికి మనకు మంచి ప్రణాళికను ఏర్పాటుచేశారు.

ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌ను నాలెడ్జ్ హబ్‌గా తయారుచేయడానికి గాను ఇప్పటికే అనేక రకాల సంస్థలతో మనం MoU లను చేసుకున్నాం. ముఖ్యంగా మేము చెప్పేదేమంటే, ఈ ప్రభుత్వం క్వాలిటీ ఎడ్యుకేషన్ ఇవ్వడానికి ముందు ఉంటుంది. క్వాలిటీ ఎడ్యుకేషన్‌తోపాటు మౌలిక సదుపాయాలు అన్నీ కూడా స్కూల్లో కల్పించి, ఆ రకంగా విద్యను అన్ని రకాలుగా ముందుకు నడిపించడంలో ప్రముఖ పాత్ర వహిస్తున్నందుకు, అదేవిధంగా ఇంచుమించుగా రూ.20,000 కోట్లు ప్రవేశపెట్టి, గత బడ్జెట్ కన్నా ఇంకా ఎక్కువ ప్రవేశపెట్టినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, ఈ విద్యా విషయంలో మన ముఖ్యమంత్రిగారు శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు కలలు గన్న విషయం. నాలెడ్జ్ స్టేట్‌గా, ఎడ్యుకేషనల్ సొసైటీగా తయారవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ సెలవు తీసుకొంటున్నాను.

**మిస్టర్ ఛైర్మన్:** విష్ణుకుమార్ రాజుగారు.

**02.50 PM**

**శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు :** అధ్యక్షా,

(ఆ సమయంలో ప్రతిపక్ష స్థానం నుండి 'బుస్' అని అనడం వినిపించింది)

మీరు ముందుగా ఉన్నత స్థానంలో కూర్చున్నందుకు మీకు అభినందనలు. అధ్యక్షా, ప్రాబ్లమ్ ఏంటంటే మీరు ఎంతో ఉన్నత స్థానంలో ఉన్నప్పటికీ కూడా, ప్రతిపక్షం వాళ్ళు మిమ్మల్ని ఆనందంగా ఉండేటట్టుమాత్రం ఉండనీయడంలేదు. మీరు కొంచెం స్మైల్ చేసినా సరే, మీరుకొంచెం నవ్వుతున్నా సరే, ప్రతిపక్ష సభ్యులు మిమ్మల్ని నవ్వకుండా కూడా చేస్తున్నారంటే, అసలు ఎట్లాగ జరుగుతోందనేది, అందరికీ అర్థమవుతోంది.

(ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరం తెలిపారు)

అధ్యక్షా, వారు అనకపోతే, నా వర్డ్స్ నేను విత్‌డ్రా చేసుకుంటున్నాను. అధ్యక్షా, వన్ ఐడియా...

(ఆ సమయంలో ప్రతిపక్ష స్థానం నుండి 'బుస్' అని అనడం మరలా వినిపించింది)

(నవ్వుతూ) 'బుస్', 'బుస్' అంటున్నారు అధ్యక్షా.

(సభలోని సభ్యులందరూ నవ్వారు)

అధ్యక్షా, వన్ ఐడియా, ఒక ఆలోచన, మొత్తం దేశాన్నే మార్చేస్తుంది. అటువంటి ఆలోచనలు గౌరవ ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారికి వచ్చాయి. ఇంకొకటి గౌరవ ముఖ్యమంత్రివర్యులు (ఆ సమయంలో ప్రతిపక్ష స్థానం నుండి 'బుస్' అని అనడం మరలా వినిపించింది) నారా చంద్రబాబునాయుడు గారికి. అది ఎట్లా వచ్చిందనేది నేను చెప్తాను. మీకు కూడా అలాగే గౌరవ ప్రతిపక్ష నేత జగన్మోహన రెడ్డి గారికి ఏదైనా మంచి ఐడియా వస్తే, అది కూడా ఇవ్వాల్సిందిగా నేను కోరుతున్నాను.

అధ్యక్షా, గౌరవ ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారికి ఈ దేశంలో రైతుల మీద ఉన్న ప్రేమని ఈవిధంగా చాటుకున్నారు. ఏవిధంగా అని అడిగితే, దేశంలో రైతులకి యూరియా కోసం, ఫెర్టిలైజర్స్‌కి ఇబ్బంది పడుతున్న సమయంలో ఆయనకు ఒక ఐడియా వచ్చింది. నీమ్ కోటెడ్ యూరియా గనుక మనం తయారుచేస్తే, ఆ యూరియాకి నీమ్ కోటింగ్ గనక వేస్తే, ఈ యూరియాని ఇతర వాటికి, అంటే ఇండస్ట్రీస్‌కి ఉపయోగించకుండా, బయటికి పోకుండా,

బ్లాక్ మార్కెట్‌కి వెళ్ళకుండా కేవలం రైతాంగానికే చేరేవిధంగా అద్భుతమైన ప్రక్రియ చేసిన మూలాన ఈరోజు అన్ని రాష్ట్రాల్లో కూడా రైతాంగం మొత్తం గౌరవ ప్రధానమంత్రికి రుణపడి ఉన్నారు. లేకపోతే, ఎప్పుడు చూసినా యూరియా గురించి రైతులు ఇబ్బంది పడుతున్న పరిస్థితి మనందరికీ తెలుసు. ఇప్పుడు అసలు యూరియాకి, కొరత గానీ, ఇబ్బంది గానీ, క్యూల్లో నుంచోవడం గానీ, లైన్లో నుంచొని, వాళ్ళెప్పుడైనా బయటికి వెళ్ళాలంటే చెప్పులు కూడా లైన్లో పెట్టుకొని క్యూలు మెయింటెయిన్ చేసే పరిస్థితి నుంచి సర్వసాధారణమైన పరిస్థితికి తీసుకువచ్చి, కావలసినంత యూరియాని మన రైతాంగానికి కేంద్ర ప్రభుత్వం ఒక ఐడియాతో మొత్తం దేశాన్నే మార్చేసింది. గౌరవ ప్రధానమంత్రి గారు చేసిన ఇటువంటి నిర్ణయానికి ప్రతీ ఒక్కరూ, రైతాంగం హర్షిస్తోంది.

అధ్యక్షా, తమరి ద్వారా నేను మంత్రివర్యులని కోరేదేమంటే, ఈ ఏదైతే విత్తనాలున్నాయో, విత్తనాలు సప్లై చేసే కంపెనీలు దొంగ విత్తనాలు లేకపోతే ఇన్‌ఫీరియర్ క్వాలిటీ విత్తనాలు సప్లై చేసి, రైతాంగాన్ని చాలా కష్టమైన పరిస్థితిలోకి నెడుతున్నాయి. ఫర్ ఎగ్జాంపుల్, మంచి విత్తనం కనుక వేయకపోతే, అది మొలకెత్తడంలో గానీ, లేకపోతే ఈల్డ్ సరిగ్గా రాని పరిస్థితులు వచ్చినప్పుడు, ఎవరైతే కంపెనీ సప్లై చేసిందో, ఆ కంపెనీ వాళ్ళ మీద చర్య తీసుకోవాల్సిన అవసరముంది. అవసరమైతే ఒక యాక్ట్‌ని తీసుకోవాలి. అలాగే, ఆ కంపెనీ వాళ్ళు కూడా ఒక ఇన్స్యూరెన్స్ స్కీమ్ కూడా తీసుకువచ్చి, ఆ కంపెనీలోనే ఇన్‌బిల్ట్‌గా ఆ విత్తనాలు సప్లై చేసేటప్పుడే, ఈ విత్తనం వేసిన తరువాత ఈ రైతాంగానికి గనుక సరియైన ఈల్డ్ రాకపోతే, తగిన చర్యలు కంపెనీ వాళ్ళు తీసుకొని, వాళ్ళు ఇన్స్యూరెన్స్ ద్వారా వీళ్ళకి డబ్బులు వచ్చే విధంగా చేయవలసిన అవసరముంది. ఇటువంటి కార్యక్రమం మనం చేస్తే, రైతే రాజుగా చేసే కార్యక్రమం. తప్పనిసరిగా ప్రతిపాటి పుల్లారావు గారికి, గౌరవ ముఖ్యమంత్రి గారికి మంచి పేరు వస్తుంది. ఈవిధమైన ఆలోచనను కొంచెం చూడవలసిందిగా నేను మీద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా, ఇంకొక్క విషయం. ప్రభుత్వం దీనిని గురించి కొంచెం సీరియస్‌గా వినాలి. ప్రభుత్వం ధాన్యానికి మినిమమ్ సపోర్ట్ ప్రైస్ సుమారుగా రూ.1100లు గనుక ఫిక్స్ చేసుంటే, ఇదే గనుక మనం ప్రాసెస్ చేసిన తరువాత, దీనికి బేసిక్ ప్రైస్ పడేది రూ.22లు. అంటే,75 కే.జి.ల ధాన్యాన్ని మనం ఆడించిన తరువాత, మనకు వచ్చే బియ్యం సుమారుగా 50 కేజీలు ఉంటుంది. అందుకు, నేను చెప్తున్నది, 1100/- 50 అయితే రూ.22/- కెజి వస్తుంది. సపోజ్ రూ.1100 ల ఎమ్ఎస్‌పి ప్రైస్‌ను మనం ఒక 30 శాతం పెంచితే, రూ.1500 గనుక రైతుకు మనం ఇస్తే, దానికి మనం ప్రాసెస్ చేసిన తరువాత వచ్చే ఖరీదు రూ.30లు అవుతుంది. మన ఖరీదు రూ.30లు. ప్లస్ ట్రాన్స్‌పోర్టేషన్ ఏదైనా పదిరూపాయలు వేసుకున్నా రూ.40లకి మనకి బియ్యం వచ్చే విధంగా చేసుకోవచ్చు.

అధ్యక్షా, ఈ 40 రూపాయల నుంచి ఇంకొక పదిరూపాయలు ప్రాఫిట్ కిందవేసి, 50 రూపాయలకు అమ్మినా, ఇప్పుడు ప్రైస్ మనం చూస్తున్నాం అధ్యక్షా, రూ.50, రూ.60, రూ.70 పర్ కేజీ. అంటే మన కన్స్యూమర్‌కి పది

నుండి పదిహేను రూపాయల బెనిఫిట్ వస్తోంది. రైతుకి మాత్రము మినిమమ్ 30 శాతం రేటు పెంచినవాళ్ళం కింద అవుతాం. మరి ఈ విధంగా ఎందుకు చేయకూడదు? ఇది గనుక పెంచితే ఎకరానికి 40 బస్తాలు గనుక పండితే, మనం రూ.400ల చొప్పున అదనంగా ప్రైస్ పెంచుతున్నాం కాబట్టి, రైతుకి రూ.1100ల నుండి రూ.1500లకి పెంచితే, 40 బస్తాలు ఎకరానికి పండితే, రైతాంగానికి రూ.16000లు ఒక ఎకరాకు ఒక సంవత్సరానికి వచ్చే అవకాశముంది. ప్రభుత్వం ఈ విధమైన చర్య ఎందుకు తీసుకోకూడదు? ఈవిధమైన చర్య గనుక తీసుకుంటే, గౌరవ ముఖ్యమంత్రి గారిది, మా మంత్రివర్యుల గారి పేరు చిరస్థాయిగా నిలిచి ఉంటుంది. ఈ బేసిక్ ప్రైస్ మనం చూడాల్సిన అవసరముంది.

అధ్యక్షా, అలాగే ఈ సాయిల్ టెస్టింగ్ ల్యాబ్స్, ఎస్.టి.ఎల్స్ అంటాం. ఈ సాయిల్ టెస్టింగ్ ల్యాబ్స్‌ను ఇంకా మనం పెంచాల్సిన అవసరముంది. పెంచకపోతే, ఏ సాయిల్‌కి ఏవిధమైన పంట, ప్రస్తుతం మారుతున్న ప్రకృతి వైపరీత్యాలమూలాన ఏవిధంగా మనం ఏ పంట వేస్తే బాగుంటుందని మనం ఎప్పటికప్పుడు రైతాంగానికి చెప్పవలసిన అవసరముంది. అధ్యక్షా, తరువాత విస్తరణ కార్యక్రమం కూడా మనం చేపట్టాల్సిన అవసరముంది. ప్లాంటేషన్ దగ్గరి నుండి హార్వెస్టింగ్ వరకు.., విత్తనం క్వాలిటీ చెక్ చేయాలి. గ్రోత్ ఎట్లా వుంది. తరువాత కోత కోసే వరకూ కూడా పర్యవేక్షణ మాత్రం జాగ్రత్తగా ఉండాలి. ఆ పర్యవేక్షణ కనుక ప్రభుత్వం కంటిన్యూయస్‌గా మానిటర్ చేస్తే, ఈ రైతాంగం ఏమాత్రం ఇబ్బందులు పడకుండా, వారికి రావలసిన ఈల్డ్ వచ్చి, వాళ్ళు సుఖసంతోషాలతోటి ఉండేదానికి అవకాశముంది.

అధ్యక్షా, టెక్నాలజీ బాగా పెరిగింది. ఇందాక కూడా చూశాం. వెహికిల్స్‌లో కూడా.., మనం బస్సు గనుక ఎక్కితే, ఎక్కడ దిగాలో అక్కడకు బటన్ నొక్కితే, డ్రైవర్ లేకుండా కూడా తీసుకెళ్ళిపోతుంది. అది కొత్తగా రూపొందిస్తున్న విధానం. అంత అడ్వాన్స్డ్ టెక్నాలజీ ఉన్నప్పుడు, డిమాండుని మనమెందుకు ఫోర్‌కాస్ట్ చేయడం లేదు. మార్కెట్ డిమాండ్ ఓరియంటెడ్ క్రాప్స్‌ని మనం మన టెక్నాలజీ యాజ్ చేసి, ఇంత డిమాండ్ ఉంది, అని ఆ డిమాండుని ఐడెంటిఫై చేసి మనం రైతులకి చెప్పవలసిన అవసరముంది. అవసరమైతే కొంత కంట్రోల్ చేయవలసిన అవసరం కూడా ఉంది. ఎంచేతంటే, క్రిందటి సంవత్సరం మిర్చి రేటు చాలా బాగుంది అని చెప్పిన మూలానే ఈ సంవత్సరంతా రైతులంతా మిర్చి వేసిన తరువాత, ఇప్పుడు పరిస్థితి ఎట్లా ఉందనేది మనకందరికీ తెలుసును. చాలా ఇబ్బందులు పడుతున్నారు. సో, దీనికంతా కారణమేమిటి? డిమాండ్ వర్సెస్ సప్లై. వియ్ హ్యావ్ టు ఫోర్‌కాస్ట్ దిస్. ఇఫ్ వియ్ డోన్ట్ ఫోర్‌కాస్ట్ దిస్ ప్రాపర్లీ విత్ ద కన్సర్న్ విత్ అవైలబుల్ మిషనరీ అండ్ ఆఫీసర్స్, దెన్ ఇట్ ఈజ్ డెఫినెట్‌లీ, ఇట్ ఈజ్ నాట్ గుడ్ ఆన్ ద పార్ట్ ఆఫ్ ద గవర్నమెంట్. డెఫినెట్‌గా మనం డిమాండ్ ఎంత ఉంది? ఎంత ఉంటోంది? అనేది ఫోర్‌కాస్ట్ చేయకపోతే, వియ్ ఆర్ గోయింగ్ టు ల్యాండ్ ఇన్‌టు బిగ్ ప్రాబ్లమ్. ప్రస్తుతం జరుగుతున్న

విధానం ఆవిధంగా ఉంది. అట్లాగే, ఎవరైతే, ఇంకా ఎక్కువ మంది రైతులు గనుక వేస్తున్నప్పుడు, అవసరమైతే మనం ఆఫీసర్స్ వెళ్ళి వాళ్ళని ఎడ్యుకేట్ చేయాలి, వార్న్ చేయాలి. ఆవిధంగా చేయకపోతే, రైతు ఎంతో ఇబ్బంది పడుతున్నప్పుడు, మనం చూస్తూ కూడా ఏమీ చేయలేని పరిస్థితుల్లో మనం ఉంటున్నాం. కాబట్టి, దయచేసి, మన గౌరవ మంత్రివర్యులు మాత్రం దీనిమీద ప్రత్యేకమైన శ్రద్ధ వహించవలసిందిగా నేను అడుగుతున్నాను. అట్లాగే, ఏదైతే, ధర బాగున్న సంవత్సరంలో మంచి రేటు ఎంతైతే ధర బాగుంటుందో, అప్పుడు టోటల్ ఎంత రిక్వైర్‌మెంట్ ఉంది, ఎంత సప్లై వస్తోంది, ఎన్ని ఏకర్స్‌లో పర్టిక్యులర్ క్రాప్ వేసి ఉంది అనే ఎనాలసిస్ కనుక మనం తీసుకుంటే, తప్పనిసరిగా నెక్స్ట్ ఇయర్‌కి కూడా కొంత ఫోర్‌కాస్ట్ చేసి, ఆ ఫోర్‌కాస్టింగ్ విధానంలో గనుక ప్రాపర్‌గా కనుక యుటిలైజ్ చేసుకోగలిగితే మనకి చాలా బాగుంటుంది. రైతాంగానికి బాగా ఉపయోగపడుతుంది.

**3.00 pm**

అలాగే మార్కెట్ యార్డులను మాత్రం స్ట్రెంగ్తెన్ చేయాల్సిన అవసరం ఉంది. మార్కెట్ యార్డులను తప్పనిసరిగా బలోపేతం చేయాలి. అప్పుడు గానీ రైతాంగానికి సరైన న్యాయం జరగదు. బ్యాంకు రుణాల విషయంలో, కౌలుదారులున్నారో, ల్యాండ్స్ కౌలుకు తీసుకుంటారో వారికి ఇన్వెస్ట్‌మెంట్ సమస్యలు వస్తున్నాయి. నేను రైతు రుణమాఫీ గురించి మాట్లాడటం లేదు. దానిని మాట్లాడేడానికి ప్రతిపక్షం వారున్నారు. ఏదైతే కౌలుదారులు, ఇన్వెస్ట్‌మెంట్ సమస్యలు ఎందుకొస్తున్నాయంటే, బ్యాంకులో డాక్యుమెంట్స్ తాకట్టుపెట్టడానికి వీళ్ల పేరున ఉండదు. దానితో ప్రాబ్లమ్స్ వస్తున్నాయి. Actual owners బ్యాంకుకు డాక్యుమెంట్స్ ఇవ్వరు. Land Lords absent అవుతున్నందున ఎవరైతే కౌలుకు తీసుకున్నారో కౌలు రైతులు డైరెక్టుగా బ్యాంకర్స్ వారికి రుణాలు కల్పించే అవసరం ప్రభుత్వం ద్వారా కూడా కొన్ని చర్యలు తీసుకోవలసిన అనసరం ఉంది. Farm equipment, latest equipment కొనుగోలు చేసి, రైతుకు కొన్ని subsidized rates తో ఇవ్వాల్సిన అవసరం ఉంది. నార్లు వేరే సమయంలో కూలి ఎక్కడ కూడా రూ.500 లకు తక్కువగా మనిషి దొరకడం లేదు. రైతు దానికి కూడా చాలా కష్టపడాల్సిన అవసరం ఉంది. ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. పనికి ఉపాధి హామీ పథకం ఉందో.. మంత్రివర్యులు వినాలి సార్. (సభ జరుగుతున్న సమయంలో మంత్రులు శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు గారు మరియు శ్రీ బొజ్జల గోపాలకృష్ణా రెడ్డి వారి సీట్లలో మాట్లాడుతూ కనిపించారు. వారిని ఉద్దేశించి) గౌరవ మంత్రివర్యులు వినాలి.

('మంత్రులకు ఇంటరెస్ట్ లేదు సార్' వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు అన్నారు)

పక్క వాళ్లు డిస్టర్బ్ చేయరాదు. పనికి ఉపాధి హామీ పథకం క్రింద ఎవరికైతే పని కల్పిస్తున్నారో వారిని డైరెక్ట్‌గా మన వ్యవసాయదారులతో అనుసంధానం చేయాలి. ఫార్మర్స్ అడ్మినిస్ట్రేషన్ చేసుకోగలిగితే రైతులకు కొంత ఉపశమనం కల్గుతుంది. పనికి ఉపాధి హామీ పథకం మాత్రం తప్పించే తవ్వుతారు. ఒక వైపు నుంచి మట్టిని త్రవ్వి మరోవైపుకు వేస్తారు, మరలా అక్కడ నుంచి తీసి పక్కనే వేస్తారు. ఇది చాలా లోపభూయిష్టమైన విధానం క్రింద జరిగేదానికి అవకాశం ఉందని నేను చెబుతున్నాను. ఎందుకంటే నాకు చాలా ఫిర్యాదులు వచ్చాయి. దీనిని ఏవిధంగా చేస్తే కొంతమంది రైతులకు ఉపయోగపడుతుందో, ఉపయోగపడేవిధంగా చేయాలని చెప్పి మీ ద్వారా కోరుతున్నాను.

పైన చెప్పినవిధంగా MSP పెంచగలిగితే ప్రభుత్వానికి ఏవిధమైన ఇబ్బంది ఉండదు. ప్రతిసారి ఎందుకు పెంచడం లేదో నాకైతే పూర్తిగా అవగాహన లేదు. నేను పట్టణ ప్రాంతంలో పెరిగిన వాడిని. రైతాంగంపై నాకు ఎక్కువగా అవగాహన లేని మూలాన నేను చెప్పిన దానిలో ఏదైనా పాయింట్ ఉంటే గౌరవ మంత్రివర్యులు తప్పనిసరిగా కన్సిడర్ చేయాల్సిన అవసరం ఉంది.

(బెల్)

అధ్యక్షా, ఇంకో విషయం రైతులకు ఏదైతే భూములిస్తున్నారో, ఇది సబ్జెక్ట్ కాదు next SNQ వచ్చినపుడు డీటేల్స్ చెబుతాను. రైతులు assigned lands విశాఖపట్నం జిల్లాలో భూములు దొంగతనాలు అయిపోతున్నాయి. మీకు ఆశ్చర్యంగా ఉంటుంది. ప్రభుత్వం ఇచ్చిన assigned lands ను బడా బాబులు దొంగతనంగా డబ్బులిచ్చి వారు పేర్లను రాయించుకొని తరువాత land pooling లో పెడుతున్నారు. అప్పుడు సాక్షి, ఈనాడు పేపర్లు రాశాయి. మిగిలిన పేపర్స్ అన్నీ రాసినప్పటికి కూడా ఏ మంత్రివర్యులూ స్పందించలేదు. ఆంధ్రజ్యోతి మాత్రం రాయలేదు. మిగిలిన పేపర్స్ అందరూ పెద్ద పెద్ద హెడ్డింగ్స్‌తో రాశాయి. రైతుకిచ్చిన భూములు కూడా కబ్జాకు, కబ్జా కూడా కాదు అఫీషియల్ కబ్జా. దయచేసి సంబంధిత మంత్రివర్యులు, రెవెన్యూ మంత్రివర్యులా, హోం డిపార్ట్‌మెంట్ చూసే మంత్రివర్యులా, వ్యవసాయ శాఖను చూసే మంత్రివర్యులా వీరందరూ కూడా చూసి సమగ్రమైన దర్యాప్తు చేయవలసిన అవసరం ఉంది. ఈ విషయంలో నేను తరువాత మాట్లాడుతాను. రైతాంగానికి ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

గౌరవ ముఖ్యమంత్రి గారికి ఒక ఐడియా వస్తే ఎంత బ్రహ్మాండమైన మార్పు తీసుకొనిరావచ్చునో.. ఫైబర్ గ్రిడ్ ఐడియా అధ్యక్షా. గౌరవ ముఖ్యమంత్రి గారికి వచ్చిన ఐడియా ప్రకారం కొన్ని వేల కోట్ల రూపాయలు, ఆ ప్రాజెక్టుకు తగ్గించి చేసే పరిస్థితి ఏర్పడింది ఫైబర్ గ్రిడ్ వ్యవహారం. దాన్ని అభినందించాలి. ఒక మంచి ఐడియాతో వచ్చి కొన్ని వేల కోట్ల రూపాయలు ఉపయోగపడేవిధంగా గౌరవ ప్రతిపక్షనేత జగన్మోహన్ రెడ్డి గారిని కూడా మీ ద్వారా అందరికీ చెప్పమని కోరుతున్నాను. నమస్కారం అధ్యక్షా.

**మిస్టర్ చైర్మన్ :** పి. రాజన్నదొర గారూ.

**శ్రీ పీడిక రాజన్నదొర :** అధ్యక్షా, ట్రైబల్ వెల్ఫేర్ డిమాండ్స్ అధ్యక్షా. ప్రభుత్వం రూ.3,528 కోట్లు గిరిజనులకు కేటాయించినందుకు సంతోషపడాలో, గత బడ్జెట్‌తో పోల్చినపుడు బాధపడాలో మాకు తెలియదు. ప్రభుత్వం వచ్చినపుడు 2014-15 సంవత్సరం మొదటి బడ్జెట్‌ను పరిశీలిస్తే రూ.26,672 కోట్లు ప్రణాళిక వ్యయం అని పెట్టారు. ఖర్చు చేసింది రూ.32,730 కోట్లు పెట్టారు. ఒకేసారి హరిజనులకు, గిరిజనులకు ప్రణాళిక ప్రకారం రావలసిన నిధులు రూ.3,295 కోట్లు మొదటి బడ్జెట్‌లో మాకు అన్యాయం జరిగింది. అలా జరుగుతాదేమోనని నేను భయపడుతున్నాను. మాకు ఏ బడ్జెట్ అయితే ఇస్తున్నారో ఆ బడ్జెట్ పూర్తిగా ఖర్చు అయ్యేటట్లు చేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని మనవి చేస్తున్నాను.

2016-17 బడ్జెట్‌లోని వారిచ్చిన లెక్కలు చూస్తే 03-03-2017 వరకు కేవలం 63 శాతం మాత్రమే ఖర్చు అయ్యింది. దాని ప్రకారం రూ.1,248 కోట్లు మిగిలిపోయాయి. ఒక నెలకు రూ.199 కోట్లు ఖర్చు పెడుతున్నారు. ఒక్క మార్చి నెలలో రూ.1,248 కోట్లు ఖర్చు పెట్టడం సాధ్యమా? అంటే నిధులేమవుతాయి? ఎక్కడికి వెళుతాయి? ఈ బడ్జెట్‌లో పరిస్థితి ఎలా ఉందంటే బడ్జెట్ కేటాయింపు ఒకలాగ ఉంటుంది, ఖర్చులు ఒకలాగ ఉంటాయి. వచ్చిన ఖర్చుకు ఫలితాలు ఇంకోలా ఉంటున్నాయి. దీనిపై సంక్షేమ శాఖ మంత్రి గారు గానీ, వారి అధికారులు గానీ ప్రత్యేక దృష్టి పెట్టకపోతే, ఆ నిధులు ఎవరికోసం కేటాయిస్తున్నామో వారికి అందవు.

సోమవారం పోలవరం అని చాలాసార్లు చెప్పుకున్నాం. పోలవరం ప్రాజెక్ట్ కోసం త్యాగాలు చేసింది ఎవరు? అక్కడున్న గిరిజనులు అధ్యక్షా. మా భూములు, మా ఇళ్లు, మేము ఏ అడవి ఉత్పత్తులకు ఆశపడుతున్నామో, ఆధారపడుతున్నామో అవన్నీ సర్వనాశనమైపోతున్నాయి. మాకు నిధులు ఖర్చుపెట్టలేరా? సోమవారం అన్నారు, శనివారం అయిపోతుంది. శనివారం కాకుండా గౌరవ ముఖ్యమంత్రిని, గౌరవ మంత్రులను, ప్రభుత్వాన్ని మనవి చేసుకుంటున్నాను. మా త్యాగఫలం, అక్కడ గిరిజనులు, హరిజనులు, మిగతా కులాల వాళ్లందరూ త్యాగం చేస్తే ఈరోజు పోలవరం వస్తుంది. అలాగే మాకే నిధులు ఖర్చు పెట్టకపోతే బడ్జెట్ ఎలా అధ్యక్షా.

ఒక్కసారి మా విద్య గురించి, రాష్ట్ర జనాభాలో, రాష్ట్ర విద్యలో, అక్షరాస్యతలో చూస్తే అతి తక్కువగా ఉన్నాం. భారదేశంలో కావచ్చు, ఆంధ్రప్రదేశ్‌లో కావచ్చు. ఇలాంటి పరిస్థితులలో మా గురించి ఎంత ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి? కానీ దామాషా పద్ధతిలోనే ఖర్చు పెడుతున్నాం, దామాషా పద్ధతిలోనే కేటాయిస్తామని అంటున్నారు. కేటాయింపులు గానీ, ఖర్చులు గానీ దానికి భిన్నంగా ఉంటున్నాయి. మనకు నచ్చినవిధంగా నిధులు కేటాయించి, మాకు నచ్చినవిధంగా ఖర్చు పెడతామంటే ఈ చట్టాలు దేనికి? 2013లో వచ్చిన ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం దేనికి అధ్యక్షా? చట్టం లేనపుడే మాకు 30 నుంచి 36 శాతం నిధులు కేటాయించారు. ఈరోజు చట్టం వచ్చిన తరువాత కూడా నిధులు వెనక్కు మళ్లిపోతున్నాయి, నిధులు తగ్గిస్తున్నారు. అటువంటి సబ్‌ప్లాన్ చట్టం యొక్క ఉద్దేశం ఏమిటి? దీనికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు శాసనసభలో, శాసనసభ బయట చాలాసార్లు చెప్పారు.

(ఈ సమయాన గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

దానికి మేము చాలా సంతోషించాం. గౌరవ ముఖ్యమంత్రి గారు మా గురించి బాగా మాట్లాడుతున్నారు. ఎవరైనాసరే నిధులు సక్రమంగా ఖర్చు పెట్టకపోయినా నిధులు మురిగిపోయినా, దారిమళ్లినా కఠినమైన చర్యలు తీసుకుంటాం.

**మ.3.10**

Level playing ground అని చాలాసార్లు చెప్పారు. అంటే ఇతరులతో సమానంగా హరిజనులు కానీ, గిరిజనులు కానీ రావాలంటే ఈ నిధుల్ని సక్రమంగా ఖర్చుపెడతాం,వచ్చేటట్లు చేస్తామని చెప్పారు. ఎక్కడ జరుగుతుంది? మనం

చూస్తున్నాం. ఇప్పుడే రూ.1248కోట్లు నిధులు మిగిలాయంటే ఒక మార్చినెలవి దారిమళ్లిపోతాయి. మేము మునిగిపోతాం. దానివలన మాకు కేటాయించిన బడ్జెట్ ఈరోజు ఇంత బడ్జెట్ కేటాయిస్తే, దానివలన మాకు ఏమైనా ఉపయోగం ఉందా? రూ.3525కోట్లు గత బడ్జెట్ కంటే రూ.400కోట్లు ఎక్కువ ఖర్చుపెట్టినట్టు చూపించారు. కానీ దాని ఉపయోగం ఎలా ఉంటుంది? ఉపయోగం లేదు కదా. మీరు ఏదైతే చూపించారో అది సకాలంలో ఖర్చు పెట్టి ఒక క్రమ పద్ధతిలో నెలకు ఇంత అని బేరీజు చేసుకుని ఖర్చు పెడితే తప్పకుండా దాని ఫలితాలు మాకు వస్తాయి. ప్రభుత్వం అనుకుంటే కూడా నెరవేరుతుంది. కానీ ఇప్పుడు నెరవేరలేదు ఇది.

అదేవిధంగా మనం ఇల్లు గురించి చూస్తున్నాం. గౌరవ మంత్రిగారు అందరికీ చెబుతున్నారు. ఇల్లు గురించి చెప్తున్నాం చాలా చేస్తున్నాం అని. చాలా సంతోషం. ఈరోజు రూ.1248కోట్లు మిగిలిపోయాయి. ఆ డబ్బులన్నీ ఏమైతే మోడు బారిపోయి మా ఇల్లు ఉండిపోయినవో, పునాదులు వేసి చాలామంది గిరిజనులు ఉండిపోయారు. **Lintal level** కి వచ్చి ఉండిపోయారు. అలాగే **roof level** కి వచ్చి ఉండిపోయారు. ఈ రూ.1248కోట్లు ఆ నిధులన్నీ కనీసం దాట్లోంచి రూ.500కోట్లు మిగిల్చినా చాలా మంది గిరిజనులు ఉండిపోయిన ఇళ్లు అన్నీ పూర్తయిపోయి ఉండేవి. కానీ ఆ పని చెయ్యడం లేదు. మరి ఎస్సీ సహచరులకు కూడా సుమారు రూ.3000కోట్లు మిగిలిపోయాయి. పద్ధతి ప్రకారం, వాళ్లు ఇచ్చిన లెక్కల ప్రకారం. ఆ నిధులు కూడా ఎస్సీ సోదరులకు కేటాయించి ఉంటే వాళ్లందరి ఇళ్లు కూడా పూర్తయిపోయి ఉండేవి. ఈరోజు ఒక్క ఇల్లు కూడా కట్టేటట్టు లేదు. 2015 ఏప్రిల్ 14వ తేదీన మా నియోజకవర్గంలో పునాదులు వేశారు. ఒక్క ఇల్లు అంటే ఒక్క ఇల్లు కట్టారేమో చూపించమనండి. ఒక్కటి అంటే ఒక్కటి. ఈరోజుకి కూడా అవ్వలేదు.

గిరిజన సంక్షేమం కానీ, హరిజన సంక్షేమం కానీ దాని గురించి తమ ద్వారా ప్రభుత్వానికి మనవి చేసుకుంటున్నాను. అదేవిధంగా ఇంకా తమకి మనవి చేసుకుంటున్నాను. ఈ సబ్‌ప్లాన్ ద్వారా మాకు కూడు కానీ, గూడు కానీ, గుడ్డ కానీ రావాలి. వాటికోసమే సబ్‌ప్లాన్. కానీ అవే రావడం లేదు. మీరే చెప్పండి అని మనవి చేస్తున్నాను.

భూముల విషయం భూములు లేని వారికి హరిజనులైన, గిరిజనులైన కొనేసి ఇస్తాం అని చెప్పారు. ఒక్క ఎకరా అంటే ఒక్క ఎకరా ఇచ్చారా? రాష్ట్రంలో ఎవరికైనా ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్క ఎకరా హరిజనులకు కానీ, గిరిజనులకు కానీ పోడు భూమి కానీ, బీడు భూమి కానీ, పాడు భూమి కానీ ఎక్కడైనా ఇచ్చారా? ఒకసారి చూపించమనండి. అదేవిధంగా గౌరవముఖ్యమంత్రిగారికి మేము మనవి చేశాం. అయ్యా మా నియోజకవర్గాలు బాగుంటాయి తమరు దయచేసి **SDRF** నిధులు ఇవ్వాలంటే గౌరవ ఆర్థిక శాఖామంత్రి మీరు వినతి పత్రాన్ని ఇవ్వలేదు కాబట్టి ఇవ్వలేదు ముఖ్యమంత్రిగారు లేకపోతే ఇస్తారు అని చెప్పారు. కానీ మేమందరం కూడా నవంబరు

2వ తేదీన గౌరవముఖ్యమంత్రిగారికి వినతి పత్రాలు ఇచ్చాం. కానీ మాకు SDRF నిధులు కానీ ముఖ్యమంత్రిగారి దగ్గరి నుంచి, SDRF కేంద్రప్రభుత్వం నుంచి రూ. 50కోట్లు ఇస్తుంది జిల్లాకి. ఆ నిధులు కూడా మాకు ఇవ్వడం లేదు. కనీసం హరిజనులు, గిరిజనులు ఉండే నియోజకవర్గాలకు కూడా ఇవ్వకపోతే మరి అభివృద్ధి ఎక్కడ ఉంటుంది?ఎక్కడ వేసిన గొంగళి అక్కడే కదా. తమ ద్వారా తమ ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఇప్పటికైనా ఆలోచించమని చెబుతున్నాను వీళ్లని.

అదేవిధంగా మా backlog postల గురించి చెప్పారు. అలాగే ఉన్నాం. ఇక మొన్ననేమో మరి ప్రిలిమనరీలో కూడా మీకు రిజర్వేషన్ లేదు అని 570 జి.ఓ. తీసుకువచ్చి ఇది అన్యాయం కదా. ప్రిలిమనరీలో నుంచి కొంతమంది రిజర్వేషన్ ఉంటే కొంతమంది వస్తారు. కొంతమంది ప్రిలిమనరీ వేరే, written test వేరే దాంట్లో వచ్చిన తరువాత వాళ్లకి కూడా అవకాశం దొరుకుతుంది కదా. దానికి కూడా ఆ జి.ఓ. ఇచ్చి రాకుండా చేశారు. అదేవిధంగా ఇక మాకు హాస్టల్స్. స్కూల్స్ చాలావరకు మూసేస్తున్నారు. మరి విద్యను ఎలాగా? ఇప్పుడే తమకు చెప్పాను. మేమింకా 49శాతంలోనే ఉన్నామని. మహిళలైతే ఇంకా 30శాతంలోనే ఉన్నారు. మా వాళ్లందరూ కూడా వెళ్లేది. (బెల్)

అదేవిధంగా తమ ద్వారా మనవి చేసుకుంటున్నాను. మాకు ఆర్టికల్ 341,342 ఉన్నాయి. హరిజనులకు కానీ, గిరిజనులకు కానీ ఈ 341,342 ప్రకారం వారి కులానికి సంబంధిత నిర్ణయాలు వి.ఆర్.ఓ నుంచి జిల్లా కలెక్టరు గారు తీసుకోవాలి. కానీ జిల్లా కలెక్టరే రాజ్యాంగ ధిక్కారణకి పాల్పడుతున్నారు. ఆర్టికల్ 341ప్రకారం ఏ అధికారికీ కూడా వాళ్ల విచక్షణ ప్రకారం చర్య తీసుకునే అధికారం ఎవ్వరికీ లేదు. సుప్రీంకోర్టువారు తీర్పు ఇచ్చారు. ప్రభుత్వానికి గానీ, అధికారులకు గానీ చివరికి కోర్టులకు, మాకు కూడా లేదు, కేవలం పార్లమెంట్‌కు మాత్రమే ఉందని సుప్రీంకోర్టు అనేక సార్లు తీర్పులు చెప్పింది. అయినా సరే ముఖ్యంగా విజయనగరం జిల్లాలో తప్పుడు నిర్ణయాలు తీసుకున్నారు, జిల్లా కలెక్టర్లు. వాళ్ల మీద ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదు? అలాగే ఆర్టికల్ 330, ఆర్టికల్ 332, ఆర్టికల్ 335, ఆర్టికల్ 345, ఆర్టికల్ 366 వీటన్నింటివల్ల కూడా మాకు అన్యాయం జరుగుతుంది. మరి రాజ్యాంగ ధిక్కారణకు పాల్పడితే, మేము ఎక్కడ ముందుకు ఎదుగుతాం.

అధ్యక్షా, అన్నింటికంటే ముఖ్యమైనది ఒకటి మనవి చేసుకుంటున్నాను. గిరిజన సలహా మండలి, అధ్యక్షా. గిరిజన సలహా మండలి రాజ్యాంగంలోని 244 ఆర్టికల్ ప్రకారం 5వ షెడ్యూల్ ప్రకారం పార్ట్-బి ప్రకారం గిరిజన సలహా మండలి ఏర్పాటు చేయాలి. కానీ, ఇప్పటికి మూడు సంవత్సరాలు కావస్తున్నా, ఏర్పాటు చేయలేదు. పక్కన నున్న రాష్ట్రం తెలంగాణా రాష్ట్రం కొత్తగా ఏర్పడి కేవలం 1503 షెడ్యూల్డ్ గ్రామం ఉన్న తెలంగాణా గిరిజన సలహా మండలి ఏర్పాటు చేసింది. ఈ రాష్ట్రం 4444 షెడ్యూల్డ్ గ్రామాలున్నాయి. అంటే, 2490 గ్రామాలు వారి రాష్ట్రానికంటే

మనకు ఎక్కువ ఉన్నాయి. అయినా సరే, మనం గిరిజన సలహా మండలి ఏర్పాటు చేసుకోవడం లేదంటే గిరిజనుల కోసం ఏవిధంగా కృషి చేస్తుందో ఈ ప్రభుత్వం ఆలోచించాలి. అంటే అక్కడ పార్టీలో ఎక్కువ మంది గిరిజనులు లేకపోతే, గిరిజన సలహామండలి ఏర్పాటు చేయరా అధ్యక్షా.

(ఆ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు షేం, షేం అని అన్నారు)

తమరి ద్వారా మనవి చేసుకుంటున్నాను. ఈవిధంగా చేయడం అన్యాయం అధ్యక్ష. నేను గవర్నర్ గారికి డిసెంబర్ 15వ తేదీన వినతి పత్రం ఇచ్చాను. గవర్నర్ గారు కూడా ప్రభుత్వంతో మాట్లాడతానని చెప్పారు. కానీ, ఇంతవరకు రాలేదు. ఎంత అన్యాయం. 1958లో మొట్టమొదటి సారిగా గిరిజన సలహా మండలి ఏర్పాటు చేశారు. 58 సంవత్సరాల నుంచి గిరిజన సలహా మండలి నిరాటంకంగా జరుగుతుంది. కేవలం ఈప్రభుత్వం వచ్చిన తరువాతే ఈ మూడు సంవత్సరాలు లేదు. ఇది చాలా బాధాకరం..

(ఆ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు షేం, షేం అని అన్నారు)

ఇది ఆలోచించండి. చాలా బాధాకరం.. ఈవిధంగా చేస్తే ఎలా అభివృద్ధి చెందుతాం. తమరే చెప్పండి.

(అందుకే ఎవ్వరికీ గిరిజన శాఖ ఇవ్వలేదని వినిపించింది)

అలాగే, ఎవరికో ఒకరికి గిరిజన శాఖ మంత్రి పదవి ఇవ్వాలి కదా, కానీ ఎవ్వరికీ మంత్రి పదవి ఇవ్వలేదు. .

(ఆ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు షేం, షేం అని అన్నారు)

అంటే, గిరిజనులకు ఏవిధంగా న్యాయం జరుగుతుందని తమరి ద్వారా అడుగుతున్నాను. చూడండి. ఆలోచించండి. తమరి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళుతున్నాను. నేను డిమాండ్స్ ముగిస్తాను. తమరి ద్వారా ఈ ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. సంక్షేమ పథకాలకు ఖర్చు చేసే సబ్‌ప్లాన్ నిధులు ఖర్చుగా చూపించకూడదు. ఏవైతే సబ్‌ప్లాన్ నిధులు ఉన్నాయో గిరిజనుల కోసం ఖర్చు చేయాలి, హరిజనుల కోసం ఖర్చు పెట్టాలి. అంతేకానీ, వేరే దగ్గరకు ఈనిధులన్నింటినీ మళ్ళించకూడదని నా మొదటి డిమాండ్.

రెండవ డిమాండ్. ప్రాజెక్టుల కోసం ఇతర మౌలిక సదుపాయాల ఖర్చుచేసిన నిధుల్లో 7 శాతం హరిజనుల కోసం, 3 శాతం గిరిజనుల కోసం కోత విధిస్తున్నారు. హరిజనులు, గిరిజనుల కోసమని సుమారు వెయ్యి కోట్ల రూపాయల వరకు కోత విధిస్తున్నారు. ఆ కోత అనేది లేకుండా చేయమని తమరి ద్వారా ప్రభుత్వానికి నేను డిమాండ్ చేస్తున్నాను.

మూడవది, సబ్‌ప్లాన్ నిధులు కోత విధించడం, దారి మళ్లింపు, మురగపెట్టడం, అవినీతికి పాల్పడటం వంటి చర్యలకు పాల్పడిన సంబంధిత శాఖల మీద కఠినమైన చర్యలు తీసుకోవాలని గౌరవ ముఖ్యమంత్రిగారికి కూడా చెప్పడం జరిగింది. తమరి ద్వారా మరొక్కసారి గౌరవ ముఖ్యమంత్రివర్యులకు గుర్తు చేస్తున్నాను.

**మిస్టర్ స్పీకర్:** రైట్... గుడ్..

**శ్రీ పీడిక రాజన్నదొర :** అనివార్య పరిస్థితుల్లో ఖర్చులు కాకుండా మిగిలి పోయిన నిధులన్ని కూడా carry forward చేసి, ముందుకు తీసుకువచ్చి వచ్చే సబ్‌ప్లాన్‌లో కలపాలని తమరికి మనవి చేస్తున్నాను. అలాగే ఇప్పటికిప్పుడు గిరిజన సలహా మండలి కూడా వెంటనే ఏర్పాటు చేయాలి. ఇప్పటికి జరిగిందేదో జరిగింది. ఇప్పటికైన ఏర్పాటు చేయాలని తమరి ద్వారా మనవి చేస్తున్నాను. గిరిజన కమిషన్ ఏర్పాటు చేయాలి. వారి ఇచ్చిన హామీలో కూడా చెప్పారు. కానీ, దానిని ఏర్పాటు చేయలేదు. గిరిజన సలహామండలి గత ప్రభుత్వంలోనే బిల్లు నెం.13. బిల్లు నెం.13, 2013 జూన్ 19వ తేదీన సభలో ప్రవేశపెట్టారు. అది ఎందుకో lapse అయిపోయింది. కేవలం బిల్లు..., ఇప్పుడు బిల్లు కొత్తగా రాయక్కరలేదు. ఎందుకంటే, ఆ బిల్లు కాపీ నా దగ్గర ఉంది. ఈ బిల్లు తీసుకువచ్చి సేమ్ బిల్లు డేట్‌లు మార్చి పెట్టుకుంటే సరిపోతుంది. ఇంకేమి అక్కర్లేదు. అదేకాక చివరగా మీకు మనవిచేస్తున్నాను. వాళ్లకి ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగ పరిరక్షణ కనీసం చెయ్యమని ఆ విధంగా చేస్తే, కొంతవరకైనా ఈ ప్రభుత్వం పేదలైన, నిరుపేదలైన కూడుకి, గూడికి, గుడ్డకు దూరమైన నిరక్షరాస్యులైన కొండమీద గిరిజనులకి, ఊరి అవతల ఉన్న దళితులకి కూడా మంచి జరుగుతుంది. కాబట్టి, తమరు ఈ ప్రభుత్వానికి ఆదేశించండి అధ్యక్షా, మంచి జరగాలని. చివరికి రెండు కాగితాలు చూపించి ముగించేస్తాను. మా అభివృద్ధి ఎలా దిశగా ఉండేది తమరికి మనవి చేస్తాను. చూడండి. ఇది ఏ పేపరో మీ అందరికీ తెలుసు. (ఈనాడు న్యూస్‌పేపర్‌ని సభకు చూపిస్తూ) మెయిన్ పేపర్ ఇది. ఎందుకంటే నేను సాక్షి తీసుకువస్తే... సాక్షి అక్కర్లేదు. మెయిన్ పేపర్ ఇది. గిరిజనులను ఏమి కట్టి తీసుకెళ్తున్నారో చూడండయ్యా డోలి కట్టి విజయనగరంలో నా నియోజకవర్గం, సాలూరు నియోజకవర్గమిది. డోలి కట్టి తీసుకువెళ్తున్నారు. అందరు చూడండి. నేను చెప్పింది కాదు ఇది. డోలి కట్టి తీసుకెళ్తున్నారు, మా పరిస్థితి చూడండి, అధ్యక్షా.

(ప్రతిపక్షసభ్యులు షేమ్, షేమ్ అని అన్నారు)

అది అధ్యక్షా, మా పరిస్థితి.

(ప్రతిపక్షసభ్యులు బల్లలు చరుస్తూ, షేమ్ షేమ్ అని అన్నారు)

3.20PM

అధ్యక్షా, సబ్‌ప్లాన్ గురించి టైమ్స్ ఆఫ్ ఇండియాలో ఏమి రాశారో చూడండి. (టైమ్స్ ఆఫ్ ఇండియా పేపర్‌ని సభకు చూపిస్తూ) నేను హెడ్డింగ్‌ను మాత్రమే చదువుతున్నాను. “Naidu’s Welfare Agenda.....” సబ్‌ప్లాన్ నిధుల గురించి. వెనుక హిందూ పేపర్లో చూడండి. ఈ రెండూ ఇంగ్లీష్ పేపర్లు. నేను చెప్పింది కాదు. నేను విమర్శించడం లేదు. వాస్తవాలు మీకు చెప్పాను. మా రోడ్ల పరిస్థితి. ఇది ఎవరికీ రాకూడదు, గ్రాంట్‌లు ఇవ్వకపోవడం వల్ల.... వేయించాల్సిన రోడ్లు కూడా లేని పరిస్థితి ఉంది అధ్యక్షా.

( ప్రతిపక్ష సభ్యుల నుంచి మొత్తం ట్రైబల్ ఏరియాలో మాకు రోడ్లు కూడా లేవని అనడం వినిపించింది)

ఆర్‌డివో గారు నడిచి వచ్చిన పరిస్థితి, (ఒక క్లిపింగ్‌ను సభకు చూపిస్తూ) ఇది చూడండి అధ్యక్షా, ఆర్‌డివో గారు నడిచి వచ్చిన పరిస్థితి ఉంది. ఈ రోడ్లకు రూ.4.10 కోట్లు గత ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు మళ్లించిన మూలాన, ఈరోజు గిరిజనులు సొంతంగా చేసుకుంటున్నారు. సాలూరు మండలంలో ఈ రోడ్లను గిరిజనులు సొంతంగా వేసుకుంటున్నారు. వచ్చిన డబ్బులు కూడా క్యాన్సిల్ చేసేశారు. ఇదీ అధ్యక్షా మా పరిస్థితి. కాబట్టి, తమరు దయచేసి మా గిరిజనులకు ఇచ్చిన నిధులను సక్రమంగా, ధర్మ పద్ధతిలో ఖర్చుపెట్టి, మాకు కనీసం కూడు, గూడు, గుడ్డని ఇచ్చేటట్టు చేయమని మీకు నమస్కరిస్తూ సెలవు తీసుకుంటున్నాను అధ్యక్షా.

**MR SPEAKER:** Minister will give reply afterwards. The House stands adjourned to meet again on day after tomorrow at 9.00 a.m.

**(The House then adjourn at 3.21 p.m. to meet again at 9.00 a.m. on Monday the 27$^{th}$ March, 2017.)**

# అనుబంధం

**DEMANDS FOR GRANTS FOR THE YEAR 2017-2018**

**DEMAND NO. V – REVENUE, REGISTRATION AND RELIEF**

Mr Speaker Sir, I beg to move:

118 Sri P. Rama Chandra Reddy

To reduce the allotment of Rs.2948,90,47,000/- for Revenue, Registration and Relief by Rs.100/-

రాజధాని ప్రాంతంలో "గ్రామ కంఠాలు" గుర్తించడంలో విఫలమైనందుకు నిరసనగా

Mr. Speaker Sir, I beg to move:

119 Sri Y. Balanagi Reddy

To reduce the allotment of Rs.2948,90,47,000/- for Revenue, Registration and Relief by Rs.100/-

విధులు కేటాయింపు సరిగా లేనందుకు నిరసనగా

Mr Speaker Sir, I beg to move:

120 Sri M. Goutham Reddy

To reduce the allotment of Rs.2948,90,47,000/- for Revenue, Registration and Relief by Rs.100/-

"వెబ్ ల్యాండ్" ద్వారా జరిగే నష్టాలను గుర్తించడంలో విఫలమైనందుకు నిరసనగా

Mr Speaker Sir, I beg to move:

121 Sri Md. Mustafa

To reduce the allotment of Rs.2948,90,47,000/- for Revenue, Registration and Relief by Rs.100/-

ప్రభుత్వ భూములు "అన్యాక్రాంతం" కాకుండా చూడడంలో విఫలమైనందుకు నిరసనగా

Mr Speaker Sir, I beg to move:

122 Sri M. V. Pratap Appa Rao

To reduce the allotment of Rs.2948,90,47,000/- for Revenue, Registration and Relief by Rs.100/-

స్టాంప్స్ & రిజిస్ట్రేషన్స్ శాఖలో అవినీతికి అరికట్టడంలో విఫలమైనందుకు నిరసనగా

Mr Speaker Sir, I beg to move:

123 Sri D. Ramalingeswara Rao

To reduce the allotment of Rs.2948,90,47,000/- for Revenue, Registration and Relief by Rs.100/-

రెవిన్యూ శాఖలో "అవినీతి" ని అరికట్టడంలో విఫలమైనందుకు నిరసనగా

Mr Speaker Sir, I beg to move:

124 Sri A. Ramakrishna Reddy

To reduce the allotment of Rs.2948,90,47,000/- for Revenue, Registration and Relief by Rs.100/-

పరిశ్రమల పేరుతో "బలవంతపు భూసేకరణకు" నిరసనగా

...2...

## DEMAND NO.VI - EXCISE ADMINISTRATION

Mr. Speaker Sir, I beg to move.

125 Smt. R.K. Roja

To reduce the allotment of Rs.411,82,10,000/- for Excise Administration by Rs. 100/-

"బెల్ట్ షాపులను" అరికట్టడంలో విఫలమైనందుకు నిరసనగా

Mr. Speaker Sir, I beg to move.

126 Smt. R.K. Roja

To reduce the allotment of Rs.411,82,10,000/- for Excise Administration by Rs. 100

మద్యపాన నిషేధం అమలు చేయనందుకు నిరసనగా

Mr. Speaker Sir, I beg to move.

127 Smt. G. Charitha Reddy

To reduce the allotment of Rs.411,82,10,000/- for Excise Administration by Rs. 100

"కల్తీ మద్యాన్ని" నివారించడంలో విఫలమైనందుకు నిరసనగా

Mr. Speaker Sir, I beg to move.

128 Smt. V. Kalavathi

To reduce the allotment of Rs.411,82,10,000/- for Excise Administration by Rs. 100

"ప్రభుత్వమే" మద్య అమ్మకాలను నిర్వహిస్తున్నందుకు నిరసనగా

Mr. Speaker Sir, I beg to move.

129 Sri Y. Sai Prasad Reddy

To reduce the allotment of Rs.411,82,10,000/- for Excise Administration by Rs. 100

నిధులు కేటాయింపు సరిగా లేనందుకు నిరసనగా

## DEMAND NO.VII - COMMERCIAL TAXES ADMINISTRATION

Mr. Speaker Sir, I beg to move.

130 Sri G. Jayaramulu

To reduce the allotment of Rs.410,80,91,000/- for Commercial Taxes Administration by Rs. 100/-

నిధులు కేటాయింపు సరిగా లేనందుకు నిరసనగా

## DEMAND NO.VIII - TRANSPORT ADMINISTRATION

Mr. Speaker Sir, I beg to move.

131 Sri Kodali Srivenkateswara Rao

To reduce the allotment of Rs.191,38,82,000/- for Transport Administration by Rs. 100/-

"నందిగామ బస్సు ప్రమాద ఘటన" పై "బస్సు యాజమాన్యం" పై చర్యలు తీసుకోనందుకు నిరసనగా

...3...

::3::

Mr. Speaker Sir, I beg to move.

132 Sri Y. Visweswara Reddy

To reduce the allotment of Rs.191,38,82,000/- for Transport Administration by Rs. 100/-

" ప్రైవేటు వాహనాలను" అరికట్టడంలో విఫలమైనందుకు నిరసనగా

Mr. Speaker Sir, I beg to move.

133 Sri Y. Visweswara Reddy

To reduce the allotment of Rs.191,38,82,000/- for Transport Administration by Rs. 100/-

నిధులు కేటాయింపు సరిగా లేనందుకు నిరసనగా

Mr. Speaker Sir, I beg to move.

134 Sri Y. Isaiah

To reduce the allotment of Rs.191,38,82,000/- for Transport Administration by Rs. 100/-

"RTC" ను నిర్వీర్యం చేస్తున్నందుకు నిరసనగా

Mr. Speaker Sir, I beg to move.

135 Sri K.Rakshana Nidhi

To reduce the allotment of Rs.191,38,82,000/- for Transport Administration by Rs. 100/-

బస్సు "ప్రమాద ఘటనకు" కారణమైన బస్సు "యాజమాన్యాల" పై "కఠిన చర్యలు" తీసుకోనందుకు నిరసనగా

Mr. Speaker Sir, I beg to move.

136 Dr. D. Thippa Reddy

To reduce the allotment of Rs.191,38,82,000/- for Transport Administration by Rs. 100/-

"రోడ్డు ప్రమాదాలను" నివారించడంలో విఫలమైనందుకు నిరసనగా

**DEMAND NO.X – HOME ADMINISTRATION**

Mr. Speaker Sir, I beg to move.

137 Sri K. Narayana Swami

To reduce the allotment of Rs.5221,31,95,000/- for Home Administration by Rs. 100/-

రాష్ట్రంలో "నేరాల పెరుగుదలను" అరికట్టడంలో విఫలమైనందుకు నిరసనగా

Mr. Speaker Sir, I beg to move.

138 Smt. R.K. Roja

To reduce the allotment of Rs.5221,31,95,000/- for Home Administration by Rs. 100/-

నిధుల కేటాయింపు సరిగా లేనందుకు నిరసనగా

::4::

Mr. Speaker: Sir, I beg to move.

139 Sri B. Rajendranadh

To reduce the allotment of Rs.5221,31,95,000/- for Home Administration by Rs.100/-

"ప్రతిపక్ష నాయకులు, నేతలు, కార్యకర్తలపై" దాడులను అరికట్టడంలో విఫలమైనందుకు నిరసనగా

Mr. Speaker: Sir, I beg to move.

140 Sri A. Ramakrishna Reddy

To reduce the allotment of Rs.5221,31,95,000/- for Home Administration by Rs.100/-

విజయవాడ "కాల్‌మనీ" "సెక్స్‌రాకెట్" నిందితులను గుర్తించడంలో విఫలమైనందుకు నిరసనగా

Mr. Speaker: Sir, I beg to move.

141 Sri P. Ravindranadh Reddy

To reduce the allotment of Rs.5221,31,95,000/- for Home Administration by Rs.100/-

" అత్యాచారం" చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోనందుకు నిరసనగా

Mr. Speaker: Sir, I beg to move.

142 Sri M. Sunil Kumar

To reduce the allotment of Rs.5221,31,95,000/- for Home Administration by Rs.100/-

" మహిళల" పై "అత్యాచారాల" ఘటనలను నివారించడంలో విఫలమైనందుకు నిరసనగా

Mr. Speaker: Cut motions from 118 to 142 all moved.

* * *

“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati.”